
వాస్తవ్
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 346 పేజీలు: 12 వెల: 6.50

అటు కార్చిచ్చు.. ఇటు మంచు తుఫాను 9లో

ఢిల్లీ ఎన్నికల్లో అజిత్ ఎన్సీపి పోటీ

## స్పేడెక్స్ మిషన్లు డాకింగ్‌కు సిద్ధం
### రెండు ఉపగ్రహాల అనుసంధానానికి యత్నం



**శ్రీహరికోట (తడ), జనవరి 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ షార్ నుంచి పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా గత నెల 30న ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్ర హాలు మెల్లగా డాకింగ్‌కు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 7వ తేదీన డాకింగ్ ప్రక్రియకు షార్ శాస్త్రవేత్తలు నిర్ణయించినప్పటికీ, పలు కార ణాల వలన 9వ తేదీకి వాయిదా పడింది. అనంతరం 9వ తేదీ కూడా డాకింగ్ ప్రక్రియ జరగ లేదు. ఈ నేపథ్యంలో ఇస్రో ప్రయోగిం చిన స్పేడెక్స్ మిషన్‌లోని రెండు ఉపగ్రహాలు ఒకదానికి ఒకటి అనుసంధానం కావడానికి దగ్గరకు చేర్చే పనుల్లో ఇస్రో నిమగ్నమై ఉంది. ఇప్పటికే స్పేడెక్స్ మిషన్లు రెండింటి మధ్య దూరాన్ని 15 మీటర్లకు, అనంతరం 3 మీటర్ల దగ్గకు చేర్చే ప్రయత్నాలను ఇస్రో చేపడుతుంది.

## రిపబ్లిక్‌డే వేడుకలకు చీఫ్ గెస్ట్‌గా ఇండొనేసియా అధ్యక్షుడు సుబియాంటో



**న్యూఢిల్లీ, జనవరి 12:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈసారి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటోను ఆహ్వానించింది. 73 ఏళ్ల మాజీ ఆర్మీజనరల్ సుబియాంటో 2024 అక్టోబరులో ఇండోనేసియా అధ్య క్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈపర్యటనలో ఆయన ఇరుదేశాల సంబందాలపై ప్రధానిమోడీతో విస్తృత చర్చలుజరిపే అవకాశం ఉన్నట్లు సంబందిత వర్గాల అంచనా. దీనిపై అధికారిక ప్రకటన జారీచేయాల్సి ఉంది. గత ఏడాది ప్రబోవో ప్రధానిమోడీకి ఫోన్‌చేసి ఇరుదేశాలమధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతంచేసే మార్గాలపై చర్చించారు. నవంబరులో బ్రెజిల్‌లోని రియోడిజెనీరోలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రబోవో >>2

# రాజధాని పనులకు 55 టెండర్లు



### రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు
### ఉన్నతస్థానాల్లోనివారు అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తేవాలి
### గ్రీన్ ఎనర్జీ రూపంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాక
### సచివాలయాల సిబ్బందిలో మార్పులు: ముఖ్యమంత్రి

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయని సిఎం చంద్ర బాబు స్పష్టం చేసారు.ఆయన ఆదివారం తిరుపతి ప్రయాణానికి ముందు ఉండవల్లిలో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. తెలుగు ప్రజలందరికీ ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థి కంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్ట డుగున ఉన్న 10 శాతం మందిని పైకి తీసుకు వచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రపంచ బ్యాంకు. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నిధు లతో చేపడుతున్న రాజధాని పనులకు సంబంధించి మొత్తం 55 టెండర్లు పిలవాలని సిఆర్‌డిఎ నిర్ణయించింది. వీటిలో సివిల్ వర్కులకు సంబం ధించినవే ఎక్కువగా ఉన్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే 28 టెండర్లను పిలిచారు. ఇంటీరియర్‌కు పనులకు సంబంధించిన టెండర్ల విషయంలో కాంట్రాక్టర్లతో చర్చలు జరుపుతున్నామని, ప్రభుత్వంతో సంప్రదించిన తరువాత వాటిని ఖరారు చేస్తామని సిఆర్‌డిఎ అధికారులు తెలిపారు. ఈ టెండర్లపై ప్రపంచబ్యాంకు ప్రతినిధులుతో సీఆర్‌డిఏ సమీక్ష నిర్వహించారు.

ఇప్పటి వరకూ సుమారు రూ.5000 కోట్ల విలు వైన పనులకు టెండర్లను పిలిచామని చెప్పినట్లు సమాచారం. ప్రతి టెండర్‌కూ ఒక కన్సల్టెన్సీని నియ మించాల్సిన అంశంపైనా ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ప్రశ్నించగా, ఇప్పటికే కన్సల్టెంట్ల నియమాకాన్ని ఖరారు చేశామని అధికారులు వివరించినట్లు సమాచారం. నిధుల జమకు సంబం ధించిన అంశంపైనా అధికారులు, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు చర్చించారు. టెండర్ల వివరాలను పరిశీలించిన అధికారులు నిధులను సిఆర్‌డిఎకు బదిలీ చేసే అవకాశం ఉందని తెలిసింది. సంక్రాంతి పండుగలోపు ఈప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

**కరకట్ట విస్తరణ పనులపై సమీక్ష**

అమరావతికి కీలకమైన కరకట్ట విస్తరణ పనుల పైనా అధికారులు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న కరకట్టను నాలుగులైన్లుగా విస్తరించాల్సిన అంశంపై ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ చర్చించినట్లు తెలిసింది. ఉద్దండ్రాయునిపాలెం వైపు నుండి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే విస్తరణ అంశంలో ప్రస్తుతం జాతీయ రహదారి వద్ద కరకట్ట ఎత్తు సరిపోయినంతగా లేకపోవడంతో అదో సమస్యగా ముందుకు వచ్చి నట్లు తెలిసింది. వెంకటపాలెం పరిధిలో విస్తరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలపై స్పష్టత కోసం ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. ఇక్కడ జాతీయ రహదారి దిగువన కరకట్ట ఎత్తు తగ్గించడమా లేక దానికి సమాంతంగా మరొక కరకట్టను నిర్మించాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. గ్రీన్ ట్రిబ్యునల్‌తో ముడిపడిన అంశం కావడంతో అధికారులు కొంత తటపటాయిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుండి గ్రీన్ సిగల్ వస్తే జాతీయ రహదారికి దిగువన సమాంతరంగా మరొక కరకట్టను నిర్మించి ప్రస్తుతం ఉన్న దాన్ని రహదారిగా మార్చాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకో >>2



### 40 కోట్ల మంది భక్తులు హాజరయ్యే
## మహా కుంభమేళా నేటినుండి ఆరంభం
### 144 యేళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా సమ్మేళనానికి ప్రయాగ్‌రాజ్‌లో భారీ ఏర్పాట్లు
### గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో 45 రోజులు జరిగే మహోత్సవం
### దాదాపు నాలుగువేల హెక్టార్లలో భక్తులకు ఏర్పాట్లు చేసిన యుపి సర్కార్

**ప్రయాగరాజ్, జనవరి 12:** ప్రపంచ ఆధ్యాత్మిక పండుగకు సర్వంసిద్ధం అయింది. 45రోజులపాటు ప్రయాగరాజ్‌లోని ప్రముఖ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తరించేందుకు దేశవిదే శాలనుంచి భక్తులు, పర్యాటకులు, యాత్రీకులు మొత్తం హాజరవుతున్నారు. ఇప్పటికే ప్రయాగ రాజ్‌లో ఆధ్మాతిక శోభ నిండిపోయింది. 144 ఏళ్ల కొకసారి వచ్చే ఈ పవిత్ర సమ్మేళనం ఈసారి యుపి ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లుచేసింది. సుమారుగా రెండులక్షల >>2



## పండుగ వేళ.. జోరుగా ప్రై'వేటు'
### విజయవాడ-విశాఖ బస్ టిక్కెట్ రూ. 4 వేలు
### ఆర్టీసి అదనపు బస్సులు సైతం కిటకిట


**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో సొంత ఊళ్లకు తరలివెళ్లే ప్రయాణికులకు రవాణా చార్జీల భారం భరించలేనిదిగా ఉంది.కీలకంగా ప్రైవేటు ట్రావెలర్లు సర్వీసులు ఛార్జీలు పరంగా ప్రయాణీకుల దోచుకుంటున్నాయి. విజయవాడ నుంచి విశాఖపట్నానికి సాధారణ రోజుల్లో ఏసీ స్లీపర్‌లో ఒక్కో టికెట్ ధర రూ.1000-1200. కొన్ని బస్సుల్లో రూ.1500 తీసుకుంటారు. సంక్రాంతి రద్దీ దృష్టిలో పెట్టుకొని కొన్ని ప్రైవటే ట్రావెల్స్ ఏకంగా రూ.4 వేలు వసూలు చేస్తు న్నాయి. పైగా ఆన్‌లైన్‌లోనూ ఆ ధరలు ప్రదర్శిస్తు న్నాయి. తనిఖీలు చేయాల్సిన రవాణా శాఖ అధికారులకు ఆదేమీ పట్టడంలేదు. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీ బాహాటంగానే జరిగిపోతోంది. విజయవాడ నుంచి కాకినాడ, అమలాపురం, నెల్లూరు, తదితర ప్రాంతాలకూ ఇదేవిధంగా అధిక చార్జీలు బాదేస్తున్నారు. ఆర్టీసీ బస్సులన్నీ కిటకిట లాడుతున్నాయి. రెగ్యులర్ సర్వీసులకు తోడు పండుగ కోసం ఆర్టీసీ 3900 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటిలో హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వచ్చేవారి కోసం 2400 ప్రత్యేక బస్సులు వేసింది.

విజయవాడ నుంచి ఊళ్లకు వెళ్లే వారి కోసం అదనంగా 120 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. బెంగుళూరు నుంచి 375 చెన్నై నుంచి 42 ప్రత్యేక బస్సులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తిరుగు తున్నాయి. విజయవాడ బస్టాండ్‌లో 50 బస్సులు అదనంగా అందుబాటులో ఉంచారు. పండుగ ప్రత్యేకబస్సులపై ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు శుక్రవారం ఈడీలతో సమీక్షించారు. ప్రయాణికులంతా గమ్యస్థానాలకు చేరేలా అవస రమైన బస్సులు నడపాలని ఆదేశించారు. సంక్రాంతి ప్రయాణికులతో రైళ్లన్నీ కిటకిటలాడు తున్నాయి. హైదరాబాద్ వైపు నుంచి ఎపి వైపువచ్చే రైళ్లు రద్దీగాఉన్నాయి. సాధారణ >>2




## అందుబాటులోకి పశ్చిమ బైపాస్
### విజయవాడలో తగ్గిన ట్రాఫిక్

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పండుగ వేళ విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారి ప్రయాణీకులకు ఎంతో ఉప యుక్తంగా మారింది. హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలతో ఏటా విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండేది. కొత్త మార్గం అందుబాటులోకిరావడంతోగన్నవరం, ఏలూరు, రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను విజయవాడలోకి రానీయకుండా పోలీసులు గొల్లపూడి వెస్ట్ బైపాస్ వద్దే దారి మళ్లిస్తున్నారు. ఈ బైపాస్ చిన్న అవుటపల్లి వద్ద మళ్లీ కలుస్తుంది. దారి మళ్లింపుతో దాదాపు 30 కి.మీల వరకు దూరం తగ్గిందని, ఇంధనం ఆదా అవుతోందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి దాకా వాహనాలు విజయవాడ నగరం గుండా వెళ్తున్నందున ట్రాఫిక్ రద్దీ వేళల్లో ఒక్కోసారి 2-3 గంటల సమయం పట్టేదని, ఆ కష్టాలు తీరాయని ప్రయాణీకులు చెబుతున్నారు.






## హెచ్చరికలు బేఖాతర్! 'పుంజు'లే మహారాజులు
### బరుల్లో కాలుదువ్వుతున్న పందెం కోళ్లు
### ఉభయగోదావరి దాటి అన్ని జిల్లాలకు విస్తరించిన కోడి పందాలు
### పోలీసులు ధ్వంసం చేసినా మళ్లీ పుట్టుకొస్తున్న బరులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కోడి పందేలకు జోరు పెరిగింది. సంక్రాంతి పండుగ కోసం చాటు మాటుగా కోడి పందేలకు బరులు ఏర్పాటు చేస్తున్నారు. వీటిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారు. సంక్రాంతి పండగ సమీపించిన నేపథ్యంలో కోడి పందేల నిర్వాహ కులు బరులు సిద్ధం చేసుకుంటున్నారు. సంక్రాంతి వేళ బరుల్లో కాలు దువ్వేందుకు కోడి పుంజులు సిద్ధమయ్యాయి. ఏటా కోట్లలో చేతులు మారే ఈ పందేల కోసం శ్రద్ధ తీసుకుని మరీ పుంజులను పెంచుతారు. ప్రత్యేక ఆహారం, శిక్షణ సరేసరి. పోలీసుల హెచ్చరికలు ఉన్నా సంక్రాంతి అంటే కోడిపందాలే అనేలా ఈసారీ పుంజులను పెంపకందారులు సిద్ధం చేశారు.

సంక్రాంతి అంటే ముందుగా గుర్తొచ్చేవి గోదావరి జిల్లాలే. ముఖ్యంగా కోడి పందేల హడావుడే ఎక్కువ. అందుకే డిమాండ్ దృష్ట్యా పందెం కోళ్ల పెంపకం ఏటికేడు పెరుగుతూ వస్తోంది. స్థానికుల కన్నా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారే ఎక్కువగా పందేల్లో పాల్గొనడం, వేలు, లక్షల్లో పందేలు వేస్తుండటంతో పండుగ రోజుల్లో వందల కోట్ల రూపాయలు చేతులు మారతాయి. దీంతో పందేల్లో ప్రధానమైన కోడి పుంజులను ప్రత్యేక శ్రద్ధతీసుకుని మరీ పెంచుతు న్నారు. పందేలు నిర్వహించడానికి వీల్లేదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలుఉన్నాయి. పోలీసులుకూడా పందేలు ఏర్పాటుచేస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరికలు జారీ చేశారు. గతంలో నిందితులుగా ఉన్నవారిని బైండోవర్ చేశారు. కానీ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి చివరిలో చేతులెత్తేస్తు న్నారు.గతంలో కోడి పందేలుకు ఎక్కువ ఉభయగోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో అక్కడక్కడ కన్పించేవి.గత కొన్నేళ్లు ఇవి >>2

13-1pg2exHMNWJQE.qxd:13-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:47 AM Page 1





ఆదివారం అహ్మదాబాద్‌లో అపూర్వంగా సాగిన అంతర్జాతీయ పతంగుల పండుగ దృశ్యం

# పనులకు 55 టెండర్లు

>> వర్ చేస్తుందని సిఎం చంద్రబాబు మరో పర్యాయం స్పష్టం చేసారుజ అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందన్నారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని తెలిపారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని, గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేస్తుందని అన్నారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయ వ్యవస్థ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన నిర్ణయం తీసుకున్నామన్నారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు పనురుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామసచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో కనీసం 10 మంది సిబ్బంది ఉండేవిధంగా గత ప్రభుత్వం వీటిని రూపొందించింది. అయితే, కొన్ని చోట్ల పదిమంది కన్నా ఎక్కువగా, మరికొన్ని చోట్ల నలుగురి నుండి ఆరుగురు వరకు సిబ్బందితో సచివాలయాలు పని చేస్తున్నాయి. ఇలా ఎక్కువ, తక్కువ ఉన్న సిబ్బందిని క్రమబద్ధీకరించడంతో పాటు, ఒక్కో సచివాలయానికి ఉండాల్సిన కనీస సిబ్బంది అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. సిబ్బంది క్రమబద్ధీకరణ, సచివాలయాల సంఖ్య కుదింపు తరువాత అదనంగా తేలిన సిబ్బందిని ఇతర శాఖలకు బదిలీ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.

**క్రమబద్ధీకరణ ఇలా..**

క్రమబద్ధీకరణలో భాగంగా సిబ్బందిని బహుళ ప్రయోజనాలు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్) సాంకేతిక సిబ్బందిగా టెక్నికల్ ఫంక్షనరీస్‌గా విభజించను న్నారు. 2,500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది కలిపి ఆరుగురిని గరిష్టంగా ఉంచాలని నిర్ణయించారు. 2,500 నుండి 3,500 జనాభా ఉన్న సచివాలయాలకు ముగ్గురు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది, 3,501 నుండి ఆపైన జనాభా ఉన్న సచివాలయాలకు నలుగురు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది కలిపి ఎనిమిదిమందిని గరిష్టంగా ఉంచనున్నారు.

రాష్ట్రంలో 2.500 లోపు జనాభాతో ప్రస్తుతం 3.562 సచివాలయాలు, 2,500 నుండి 3,500 వరకు జనాభాతో 5,388 సచివాలయాలు, అంతకుపైన జనాభాతో 6,053 సచివాలయాలు ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. ఈ మేరకు సిబ్బందిని సర్దుబాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనకు సిఎం గ్రీన్ సిగల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈనెల 17న క్యాబినెట్ సమావేశంలో ఈమేరకు తుది నిర్ణయంతీసుకోనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆస్పిరేషనల్ సెక్రటరీగా ఒకరిని నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ టెక్నాలజిని గ్రామాల్లోకి తీసుకుపోవాలని చెప్పారు. సచివాలయాల సిబ్బందికి గూగుల్, మైక్రోసాఫ్ట్ సంస్థలతో సాంకేతిక శిక్షణ అందించాలని, అన్ని గ్రామ వార్డు సచివాలయాలకు బ్యాండ్ విడ్త్‌తో వైఫైని అందించాలని అన్నారు. జిల్లా మండలం/ యుఎల్‌బి, సెక్రటేరియట్లలో జిఎస్‌డబ్ల్యుఎస్‌కు ప్రత్యేకమైన అడ్మినిస్ట్రేటివ్ సెటప్3 టైర్ విధానాన్ని అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

# ఫెర్టిలైజర్స్, ఎలక్ట్రానిక్స్‌లో రూ. 4వేల కోట్ల ఎస్ఐపిసి పెట్టుబడులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఎరువులు, పురుగు మందులు, ఎలక్ట్రానిక్ రంగానికి సంబంధించి ఈ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ(ఎస్ఐపీసీ) ఆమోదం తెలిపింది. సీఎస్ కె.విజయానంద్ అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు పెట్టుబడులకు సమ్మతించింది. ఆమోదం పొందిన ప్రాజెక్టులు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(ఎస్ఐపీబీ) ఆమోదం తో పాటు మంత్రిమండలి సమ్మతి పొందుతాయి. కాకినాడలో రూ.1,539 కోట్ల పెట్టుబడులతో ఇంటిగ్రేటెడ్ పాస్ఫేటిక్ ఫెర్టిలైజర్ ప్లాంట్, మరో రూ.1,700 కోట్లతో అనుబంధ ప్లాంట్ల ఏర్పాటుకు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్) పంపిన ప్రతిపాదనలకు ఎస్ఐపీసీ ఆమోదంతెలిపింది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో 2017లో కేటాయించిన భూముల్లో న్యాయపరమైన సమస్యలు ఉన్నందున అనకాపల్లిలోని కోడూరులో ఏపీఐఐసీ భూములు కేటాయించాలని మెస్సర్స్ అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(గతంలో ఎలీప్) చేసిన ప్రతిపాదనను ఎస్ఐపీసీ ఆమోదించింది.

# పి-4తో ప్రజల జీవన ప్రమాణాలు పెంపు

## మనం బాగుండాలి, అందరూ బాగుండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి జన్మభూమి స్ఫూర్తితో పి4 విధానంలో భాగస్వాములు అవ్వాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మనం బాగుండాలన్నారు.,...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి. అప్పుడే నిజమైన పండుగ. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించామన్నారు. ఆ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా పీ4 విధానంపై ట్వీట్ చేసారు.ఈ విధానం గురించి వివరిస్తూ ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రథమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే పి4 విధానం (పబ్లిక్ ప్రైవేటు పీపుల్‌పార్ట్‌నర్షిప్). ఉమ్మడి రాష్టంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన పి3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయంసాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గనిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు అన్నారు.

# సుబియాంటో

>> ప్రధానిమోడీ విదేశాంగమంత్రి జైశంకర్ లతో వాణిజ్యం, ఆరోగ్యం,భద్రత రంగాల్లో సహకారంపై చర్చలుజరిపారు. 1950నుంచి భారత్‌మిత్రదేశాల నేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం సాంప్రదాయంగా వస్తోంది. 1952, 53, 66ల్లో మాత్రమే విదేశీ అతిథులు రాలేదు. 2007లో రష్యా నుంచి పుతిన్, 2008లో ఫ్రాన్స్ నుంచి నికోలస్ సర్కోజీ, 2015లో అమెరికా నుంచి బరాక్ ఒబామా, 2016లో ఫ్రాన్స్ నుంచి ఫ్రాంకోయిస్ హాలెండ్‌లు అతిథులుగా హాజరయ్యారు. 2021లో నాటిబ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌ను ఆహ్వానించినా కొవిడ్‌కేసులు పెరగడంతో ఆయన పర్యటన రద్దయింది. 2018లో ఆసియాన్‌దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానించారు. 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్‌ఫతా అల్‌సిసి ముఖ్య అతిథిగా వస్తే 2024 రిపబ్లిక్‌డే వేడుకలకు ఫ్రాన్స్ అద్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హాజరయ్యారు.

# కస్టమ్స్ దాడుల్లో భారీగా బంగారం స్వాధీనం

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో కస్టమ్స్‌అధికారులు పలు ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న బంగారంపై ముందస్తు సమాచారాన్ని అనుసరించి దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భారీగా బంగారం స్వాధీనం చేసుకున్నట్లు విజయవాడలో కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో విజయవాడ,తాడిపత్రి రైల్వే స్టేషన్, నెల్లూరు రైల్వే స్టేషన్, బొల్లపల్లి టోల్‌ప్లాజా ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 17.9 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. 16 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విశాఖలోని న్యాయస్థానం శనివారం 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన బంగారం విలువ రూ.14.37 కోట్లు ఉంటుందని చెప్పారు. కేరళ, తమిళనాడునుంచి ఈ బంగారాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు.

# జోరుగా పై'వేటు'

>> రిజర్వేషన్లు ఎప్పుడో అయిపోవడంతో తత్కాల్ ప్రీమియం తత్కాల్ టిక్కెట్లు కోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్ శివారు చర్లపల్లి నుంచి నరసాపురం, కాకినాడ, శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు 43 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. అన్నీ జనరల్ బోగీలతో కూడిన 16 జనసాధారణ్ రైళ్లను చర్లపల్లి స్టేషన్‌నుంచి రాష్ట్రానికి నడుపుతున్నారు. 15 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలు జతచేశారు. సంక్రాంతికి సొంతూళ్లకు బస్టాండ్లు, ప్రధాన బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విద్యాసంస్థలకు సెలవులు హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు సొంతూళ్లకు వెళ్తున్నారు. విజయవాడ నుంచి విశాఖపట్నానికి అనేక ట్రావెల్స్ సంస్థలు ఏసీ స్లీపర్ టికెట్‌కు రూ.2 వేల నుంచి రూ.3 వేలు వసూలు చేస్తున్నాయి. కొన్నైతే ఏకంగా రూ.4 వేల ధరల పెట్టాయి. విజయవాడ నుంచి విజయవాడ నుంచి శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సాధారణ రోజుల్లో టికెట్ రూ.500-600 నాన్ ఏసీ స్లీపర్‌కు రూ.700 ఉండేది. ఇప్పుడు నాన్ ఏసీ సీటర్‌లో రూ.1500 స్లీపర్‌లో రూ.2 వేలు వసూలు చేస్తున్నారు.



ఆదివారం నారావారిపల్లెకు చేరుకున్న సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

# నారావారిపల్లికి ముఖ్యమంత్రి రాక

## ఎంఎల్ఎ పులివర్తి నాని ఘన స్వాగతం

**చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. సంక్రాంత్రి పండుగలను సొంతూరులో జరుపుకోవాలనే చంద్రబాబు ప్రజలకు గతంలో చెప్పిన విధంగానే తాను సైతం ముఖ్యమంత్రి అయినప్పటికీ స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి సంక్రాంతి జరుపుకునేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పులివర్తి నాని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కొరకు ఇక్కడి చేరుకున్న ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, నివాసానికి చేరుకున్నారు. అదేవిధంగా సంక్రాంతికి ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి శనివారమే నారావారిపల్లి చేరుకున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మిణీ, నారా దేవాన్ష్ ఆదివారం మధ్యాహ్నం నారావారిపల్లి చేరుకున్నారు. ఇక్కడి చేరుకున్న ఆయన కందులవారిపల్లిలో తన మేనత్త గృహానికి చేరుకుని వారితో కొంత సమయం గడిపారు. సాయంత్రం నారా భువనేశ్వరీ, నారా లోకేష్, నారా బ్రాహ్మిణీ, శేషాపురంలోని శేషాచల లింగేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం వేదపండితుల ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పుస్తకం మెదడును పదును చేసే మహాసాధనం

## వచ్చే జనవరిలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు: డా. గజల్ శ్రీనివాస్



ఆదివారం పుస్తక మహోత్సవంలో ప్రసంగిస్తున్న గజల్ శ్రీనివాస్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** పుస్తకం మెదడును పదును చేసే మహాసాధనం అని ఆంధ్ర సారసత్వ పరిషత్.దేవాలయాల రక్షణ సమితి జాతీయ అధ్యక్షులు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అన్నారు.మానవ మనో వికాసానికి పుస్తకం మార్గదర్శనం అన్నారు. అంతరంగ ఆలోచనలకు పుస్తకం అక్షరవేదికయితే,మనిషిలోని భిన్న భావోద్వేగాల పలికించేదే సాహిత్య మన్నారు.భావానికి భాష రూపం సాహిత్యమైతే,మాతృభాషలోనే మనస్సులో మాట వెల్లడయితే ఆ ప్రయోజనం మరువలేనిదన్నారు. విజయవాడ 35వ పుస్తక మహోత్సవ ముగింపు సభ చెరుకూరి రామోజీరావు వేదికపై జరిగింది.ఈ సభలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాతృభాషలోని మాధుర్యం మరువలేనిదన్నారు.తెలుగు భాషా వికాసానికి,మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యతగా నిలవాలన్నారు.సభలో ఆయన ప్రత్యేక ఆకర్షణ నిలవడమే కాకుండా గజల్స్‌ను అర్థవంతంగా పాడి.చక్కటి అభినయంతో ప్రతి గుండెపై వాటి అంతర్ధాన్ని ముద్రించారు.గుంటూరులో వచ్చే ఏడాది జనవరి 3,4,5న జరిగే తెలుగుభాషా పండుగ,3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపును ఇచ్చారు.

**ముగిసిన విజయవాడ పుస్తకమహోత్సవం**

అక్షర జ్ఞానజ్యోతులు వెలిగిస్తూ,విజ్ఞాన వింజామరులతో పుఠన ప్రియులను ఆలరిస్తున్న విజయవాడ 35వ పుస్తక మహోత్సవం ఆదివారం ముగిసింది. రాష్ట్రానికి చెందిన ప్రచురణ కర్తలే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ప్రచురణ సంస్థలు, ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలు, విదేశీ ప్రచురణ సంస్థలు సైతం ఈ పుస్తక మహోత్సవంలో తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సాహిత్య అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ తదితర ప్రభుత్వ విభాగాలకు చెందిన స్టాళ్లు పాఠకులను ఆకట్టుకుంటున్నాయి. 35వ పుస్తక మహోత్సవంలో మొత్తం 270 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువులతో సైన్స్ ప్రయోగాలు ఎలా చేయాలో పిల్లలకు అవగాహన కల్పించామని, మ్యాజిక్‌లోని లాజిక్ లాంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనలు పెంచేలా గాజు పెంకులపై నడిపించటం, మేకుల కుర్చీ, మేజిక్ కాయిన్ బాక్స్ లాంటి వినూత్న ప్రయోగాలతో పాటు టెలిస్కోప్‌తో ఖగోళంలో జరిగే అద్భుతాలను వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సాహిత్య అకాడమీ బెంగళూరు రీజనల్ కార్యాలయం ప్రతినిధి శాశ్వత్ వాజ్‌పేయి మాట్లాడుతూ హైదరాబాద్‌తోపాటు విజయవాడలో కూడా పుస్తకాలకు మంచి ఆదరణ ఉందన్నారు. అజు పబ్లికేషన్స్‌కు చెందిన మల్లికార్జున్ మాట్లాడుతూ అమ్మడైరీలో కొన్ని పేజీలు నవల ఇప్పటివరకూ లక్షకు పైగా కాపీలు అమ్ముడుపోయాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.3.57
ఆరుద్ర ఉ.10.37
వర్జ్యం : రా.10.27-12.01
దు.ము.12.46-1.31, 2) మ.3.00-3.45
శుభసమయం: ఉ.7.00-7.40,
సా.3.45-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులు, మిత్రులతో విభేదాలు ఏర్పడతాయి. ఒప్పందాల విషయంలో ఆచితూచి వ్యవహరించండి.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో మరింత శ్రద్ధ అవసరం. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**మిథునం:** పేనుకు పెత్తనమిస్తే తలంతా కొరికిందన్న చందంగా ఇతరులకు బాధ్యతలను అప్పగించి నష్టపోతారు.

**కర్కాటకం :** మీ వ్యక్తిగత విషయములను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో జాగ్రత్త ఉండండి.

**సింహం:** బాధ్యతలు అధికమవడం వలన శ్రమఅధికంగా ఉంటుంది. మంచి మాట తీరును కనబరుస్తారు.

**కన్య :** చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా జాగ్రత్తలు వహించండి.

**తుల :** నలుగురిలో నారాయణ, పదుగురితో గోవింద అన్న విధంగా మీ ప్రవర్తన, నడవడిక ఉంటాయి.

**వృశ్చికం:**జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగిపోతాయి. విద్యార్థులు అధికంగా శ్రమించవలసి వస్తుంది.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగించినా అవసరాలకు ఏదో విధంగా డబ్బు అందుతుంది.

**మకరం:** కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. మీ శక్తి సామర్థ్యాలు వెలుగు లోనికి రాగలవు.

**కుంభం:** వృత్తి ఉద్యోగాలలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. క్రయవిక్రయాలలో లాభాలు.

**మీనం :** గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'పుంజు'లే మహారాజులు

>> ఉత్తరాంధ్రలో అక్కడక్కడ తప్పించి మొత్తం రాష్ట్ర మంతా విస్తరించారు. ఎన్ఆర్ఐలు,రియల్టర్లు వీటిపై ఆసక్తి చూపించే పరిస్థితి ఉంది.వీరి సదుపాయం కోసం ఆంధ్రా-తెలంగాణ సరిహద్దుల్లో కీలకంగా గోదావరి, కృష్ణా, మున్నేరు తీర తోటల్లో బరులు విస్తరించాయి. నూజివీడు నియోజకవర్గంలో ఏటా కోడి పందేలు జోరుగా సాగుతున్న విషయం బహిరంగ రహస్యమే. ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లోనిఅనేక గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. విశాఖ జిల్లా ఆనందపురం మండలం రామవరంలో కోడి పందేల శిబిరంపై టాస్క్‌ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నేత చింతలపూడి వెంకటరామయ్య, మరో 28 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డి పల్లిలో కోడిపందాల బరులను పోలీసు, రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారు. ఏలూరు జిల్లా లక్కవరంలోకోడి పందేల కోసం తయారు చేస్తున్న బరులను పోలీసులు ధ్వంసం చేశారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో దాదాపు 400కి పైగా కోడి పుంజుల పెంపకం కేంద్రాలు ఉన్నాయంటే పందేలు ఏ స్థాయిలో జరుగుతాయో ఊహించుకోవచ్చు. ఆయిల్ పామ్ తోటలు మొదలు, చెరువు గట్లు, పొలాల్లో కోళ్ల పెంపకాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. పందెం రాయుళ్ల పెంపకందారులతో ముందుగానే ఒప్పందం చేసుకుని మరీ ప్రత్యేకంగా కోళ్లను పెంచుతుండగా ఇప్పటికే ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పందెం రాయుళ్ల కోళ్ల కొనుగోళ్ల చేసే ప్రక్రియను ముమ్మరం చేశారు. పోరాటం చేసే విధానం, పుంజు రంగు, ఎత్తు, పుంజు బ్రీడ్‌ను బట్టి ఒక్కో పుంజు ధర రూ.25 వేల నుంచి 3 లక్షల వరకు పలుకుతోంది. పండుగ రోజుల్లో వీటి అమ్మకాల రూపంలోనే దాదాపు రూ.25 కోట్ల వ్యాపారం జరుగుతుందని సమాచారం.

కోడి పందేలు చూసే వారికి వినోదం కల్పించినా వీటి పెంపకం వెనుక మాత్రం చాలా కష్టం దాగుంది. కోడి పిల్లను పొదిగిన తర్వాత దాన్ని వేరు చేసి బరిలో దిగి అవతలి కోడిపై బలంగా పోరాడే వరకూ పెంచి, తర్ఫీదునివ్వడానికి ఒక యజ్ఞమే చేయాలి. నెమలి, అబ్బరాసు, పింగళ, పర్ల, మైల, డేగ, పచ్చకాకి, కొక్కిరాయి, తీతువ ఇలా పలు జాతులకు చెందిన కోళ్లను పందేలకు సిద్ధం చేస్తారు. నిత్యం ఉడకబెట్టిన గుడ్లు,బాదం,మటన్ ఖీమా, జీడిపప్పు, రాగులు, సజ్జలు, ఎండు ఫలాల లడ్డూ ఇలా బలవర్ధకమైన ఆహారం పెట్టి వీటిని పెంచుతారు. చురుగ్గా పోరాటం చేసేలా ఈ మేతను తినిపిస్తుంటారు. బరిలో దిగిన కోడి ప్రత్యర్థి పుంజుపై విజయం సాధించేలా కోళ్లను బలంగా తయారు చేస్తారు. ఇందుకోసం కోడితో వ్యాయామాలు చేయించడం, ఈత కొట్టించడం, నొప్పులు తగ్గి, కండరాలు బలపడేందుకు వేడి కాపడం పెట్టడం, వేగంగా తరుముతూ పరిగెత్తించడం చేస్తారు. అనారోగ్యం చేసినప్పుడు మందులు వేసి మరీ వాటిని జాగ్రత్తగా చూస్తారు. బాగా తెలిసినవారు మినహా మూడో మనిషిని కోళ్ల పెంపకం కేంద్రంలోకి అనుమతించరు. ప్రత్యేకమైన ఆహారం, మందులు, గాబులు, కూలీ ఖర్చులు కలిపి ఒక్కో పందెం కోడిని తయారు చేసేందుకు సగటున 20వేల నుంచి 30వేల వరకూ ఖర్చుచేస్తున్నారు. కోడి పందేలను జూదంలా కాకుండా సంప్రదాయంగా భావిస్తూ కొనసాగిస్తున్నామని అందుకోసమే ఏటా వ్యాపారంగా కాకుండా ఇదో వ్యాపకంలా భావించి కోళ్లను పెంచుతున్నామని పెంపకం దారులు చెబుతున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం అంపాపురంలో జాతీయ రహదారి పక్కనే భారీగా బరులు ఏర్పాటు చేస్తున్నారు. కోడిపందేలతో పాటు గుండాట, జూదం నిర్వహిస్తారని సమాచారం. ఎన్టీఆర్ జిల్లా కొత్తూరు తాడేపల్లి పరిసరాల్లో పందేలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. కోడిపందేలు నిర్వహిస్తే గ్రామంలో శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని కొత్తూరు తాడేపల్లి వాసి మెండెం జమలయ్య దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం పందేలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. సంక్రాంతి సంబరాల పేరిట జంతుహింస జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలో రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు, జూదాలు జరుగకుండా చూసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో 28 సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు గట్టినిఘాతో తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కమిటీల్లో మండల తహశీల్దారు, ఎస్ హెచ్ఓ, ఎన్ జివో ప్రతినిధి, ఇద్దరు కానిస్టేబుల్స్, ఇద్దరు వీడియో గ్రాఫర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు. కోడిపందేలు, బెట్టింగులు, జూదాలు లాంటి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ఈ కమిటీలు పనిచేస్తాయనీ అదే విధంగా ఈ సమన్వయ కమిటీలు ప్రజల్లో కోడిపందేలు నియంత్రణపై అవగాహన కల్పిస్తారనీ, కోడి పందేలతోపాటు పేకాట గుండాట లాంటి జూద క్రీడలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. కోడిపందేలు నిషేదంపై గ్రామాల్లో టాం టాం వేయడం, మైక్ ప్రచారం, తదితర విస్తృత ప్రచారం చేయాలని ఉత్తర్వుల్లో కలెక్టర్ పేర్కొన్నారు.

ఇదిలా ఉంటే జిల్లాలో కోడిపందాల నిర్వహణపై ఏలూరుకు చెందిన బలే నాగలక్ష్మి అనే మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దుగ్గిరాల్లో చింతమనేని కాకతీయ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న కోడిపందాలను అడ్డుకోవాలని పిల్‌లో కోర్టును కోరారు నాగలక్ష్మి.. గతంలో కోడిపందాల నిరోధానికి ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని, కోర్టు ఆదేశాలను అమలు చెయ్యాలేని పక్షంలో కోర్టు ధిక్కరణ కింద తాము మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని పిటిషనర్ తెలిపారు. సంక్రాంతికి సాంప్రదాయాల ముసుగులో ప్రజాప్రతినిధులు జూదాలను ప్రోత్సహిస్తున్నరంటూ పిటిషన్లో నాగమణి పొందుపరిచారు. అదేవిధంగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో కోడిపందాలు జరుగుతాయా జరగవా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే మరోవైపు పందెం రాయుళ్ల ప్రతియేటా సాంప్రదాయ కోడిపందాలు తప్పకుండా జరుగుతాయని చెబుతున్నారు. బరులు సిద్ధం చేసి కోడి పందాలకు సై అంటున్నారు.

# నేటినుండి ఆరంభం

>> కోట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్న ఈ 45 రోజుల పవిత్ర వేడుకలకు యుపి సర్కారు సర్వం సిద్ధంచేసింది. సోమవారం నుంచి ఫిబ్రవరి 26వ తేదీవరకూ 45 రోజులపాటు గంగా,యమున, సరస్వతి నదుల సంగమప్రాంతంలో ఈ మహాకుభమేళా జరగనుంది. 13న పుష్యపౌర్ణమి స్నానంతో ప్రారంభించే ఈ బృహత్తర కార్యాక్రమం ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రితో ముగుస్తుంది. మహాకుంభ్‌సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో అడుగు పెట్టిన ప్రాంతంనుంచే ఆధ్యాత్మికశోభ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది ప్రతి కూడలిలో గజ్జెలు, ఢమరుకం వంటి చిహ్నాలతోపాటు గోడలకు ఆధ్యాత్మిక పెయింటింగ్‌లు వేయించింది. విద్యుత్ ఇతర స్తంభాలకు త్రినేత్రం తదితర హంగులన్నింటినీ అద్దింది. నెలన్నరరోజులపాటు పుణ్యస్నానాలు ఆచరించేందుకు దాదాపు 40 కోట్లమంది భక్తులు వస్తారని యుపి సర్కారు అంచనావేసింది. త్రివేణి సంగమానికి ఇరువైపులా సుమారు నాలుగువేల హెక్టార్ల విస్తీర్ణంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసింది.

హిందూ పురాణ చరిత్ర ప్రకారం దేవతలు రాక్షసులుకలిపి పాలసముద్రం చిలికిన క్రమంలో అమృత భాండం బయటికి వస్తుంది. రాక్షసులకు అందకుండా ఉండేందుకుగాను మోహినీరూపం ధరించిన విష్ణువు ఆ కుంటను తీసుకుని వెళుతుండగా నాలుగు అమృతం చుక్కలు నేలపై పడతాయి. ఆ నాలుగు ప్రాంతాలనే ప్రయాగరాజ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లు. అందుకే వాటిని పవిత్ర పుణ్యక్షేత్రాలుగా కుంభమేళాలు నిర్వహిస్తారు. మాఘమేళాను మాఘమాసంలో ప్రయాగరాజ్‌లోను, అర్ధకుంభ్‌మేళాను ప్రతి ఆరేళ్లకు హరిద్వార్, ప్రయాగరాజ్‌లలో నిర్వహిస్తారు. పూర్ణకుంభ్‌మేళాను ప్రతి 12 ఏళ్లకు మొత్తం నాలుగుక్షేత్రాల్లోను అట్టహాసంగా నిర్వహిస్తారు. అయితే మహాకుంభ్‌మేళా మాత్రం 144 ఏళ్లకు ఒక్కసారే వస్తుంది. ఒక్కప్రయాగరాజ్‌లోమాత్రమేనిర్వహిస్తారు. త్రివేణి సంగమంలో పవిత్రస్నానంచేసి అక్కడే ఉన్న మాధవుడిని దర్శించి అక్షయ్‌వట్‌ను దర్శించుకోడాన్ని మహాకుంభమేళాలో ప్రధాన భాగంగా భావిస్తారు. తర్వాత బడే హనుమాన్ ఆలయాన్ని సందర్శిస్తారు. దీపంతోపాటు ఇతర దానాలుచేస్తారు. సంకీర్తనలు, భజనలు, యోగా మెడిటేషన్‌కు ప్రాధాన్యం ఉంటుంది. నాగసాధువులు వచ్చి పుణ్యస్నానాలుచేయడాన్ని కుంభమేళా ఆరంభంగా భావిస్తారు. తర్వాత అఖాడాలకు నిర్దిష్టమైన సమయం ఉంటుంది. ఆ తర్వాతనే సామాన్య భక్తులు స్నానాలకు అనుమతులిస్తారు. అన్ని స్నానాల్లోను షహీస్నాన్‌గా పిలిచే పుణ్యస్నానం ఆచరించడంద్వారా ఆత్మశుద్ధి అవుతుందని, పాపాలనుంచి విముక్తిపొందుతారని నమ్ముతారు. కీలకమైన స్నానాల్లో 13న పుష్యపౌర్ణమి స్నానం, 15న మకరసంక్రాంతిస్నానం, 29న మౌని అమావాస్యస్నానం, ఫిబ్రవరి 3న వసంతపంచమి స్నానం, ఫిబ్రవరి 12న మాఘపౌర్ణమిస్నానం, 26వ తేదీ మహాశిరాత్రి స్నానం చివరి స్నానంగాచెపుతారు.

భద్రతాపరమైన ఏర్పాట్లలో లోపాలు రాకుండా మొత్తం 2750 సిసిటివికెమేరాలు ఏర్పాటుచేసింది. సమస్యాత్మక ప్రాంతంలో ఎఐ ఆధారిత కెమేరాలున్నాయి. 80కిపైగా విఎండి టివిస్క్రీన్లు ఏర్పాటుచేసింది. 1920 నంబరుతో హెల్ప్‌లైన్‌తోపాటు 50 మందితో ప్రత్యేక కాల్‌సెంటర్ ఏర్పాటుచేసింది. సుమారు 12వేలమందికిపైగా బందోబస్తుకు నియమితులవుతున్నారు. వీరుకాకుండా కొన్ని కేంద్ర బలగాలు కూడా వస్తున్నాయి. నిఘాకోసం డ్రోన్లు,ఎఐ సాయంతో కెమెరాలను వినియోగిస్తోంది. స్నానాల్లో ఎలాంటి అపశృతి చోటుచేసుకున్నా వెంటనే పసిగట్టి రక్షించేందుకువీలుగా నీటిలో నిఘా డ్రోన్లు కూడా అందుబాటులో ఉంచింది. సైబర్‌మోసాలకు తావులేకుండా 56మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులు రంగంలో ఉన్నారు. మొత్తం 12 కిలోమీటర్లు తాత్కాలిక ఘాట్లు ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళాకు 40 కోట్లమంది వస్తారని అంచనా. ఒక్కప్రయాగరాజ్‌లోనే వసతులకోసం రెండులక్షలకుపైగా టెంట్లు నిర్మించారు. పారిశధ్యసిబ్బంది 15వేలమందివరకూ ఉన్నారు. 50వేల మంచినీటి కనెక్షన్లకు పైపులైన్లువేసారు. కాగాయుద్ధక్షేత్రాలయిన రష్యా, ఉక్రెయిన్‌లనుంచి కూడా ప్రయాగరాజ్‌కు యాత్రీకులు వచ్చారు. యునెస్కో వారసత్వ ఆధ్యాత్మిక పండుగగా పేరొంటున్న మహాకుంభ్‌లోప్రతిరోజూ ఒక పవిత్ర ఘట్టమేనని చెప్పతకప్పదు.

13-1Pg3exHMNWJQE.qxd:13-1Pg3exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1



# పరకామణి సేవ చాటున బంగారు బిస్కెట్ చోరీ

## సిసి కెమెరాకు దొరికిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్య

### లోతుగా విచారణ చేపట్టిన పోలీసులు

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిచెంత చిన్నపాటి స్వీపర్ ఉద్యోగమైనా సంతోషంగా చేస్తామని విశ్వాసం, భక్తిభావం చాటుకుంటున్న సిబ్బంది ఉన్న టిటిడిలో అందుకు భిన్నంగా స్వామివారి కానుకలు లెక్కించే పరకామణిలో సేవచేసుకునే ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి 100గ్రాముల బంగారు బిస్కెట్‌ను చోరీ చేశాడు. అంతేగాక ఏమాత్రం భయం లేకుండా ఆ బిస్కెట్‌ను పరకామణికి నగదు తరలించే ట్రాలీలోనే పెట్టుకుని రావడం దొంగబుద్ధినేర్చిన ఆ ఉద్యోగి తెలివిని పసిగట్టిన సిసికెమెరాలు విజిలెన్స్ వ్యూహంతో పట్టుబడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి టిటిడి ఆలయ విజిలెన్స్‌వర్గాలు తిరుమల క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది.





కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వస్తున్న వేలాది మంది భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలను హుండీలో సమర్పిస్తారు. ఈ కానుకలను ఆలయంలోపల నుండి వెలుపల ఉన్న పరకామణి భవనంకు పెద్దపెద్ద గంగాళాల్లో, గోనెసంచుల్లో తరలిస్తారు. పరకామణి భవనంలో నోట్లను, చిల్లరనాణేలను, విదేశీ కరెన్సీని, బంగారు, వెండి ఆభరణాలను వేరుచేసేందుకు గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని టిటిడి అధికారులు 2021లో ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఆయన 70మందిని ఔట్‌సోర్సింగ్ క్రింద నియమించుకుని వారికి టిటిడి శాశ్వత ఉద్యోగులతో, పరకామణి డిప్యూటీ ఇఒతో శిక్షణ ఇప్పించారు. ఇలా పాత అగ్రిబోస్(యూనియన్ బ్యాంకు)కాంట్రాక్టులోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌కు చెందిన వీలిశెట్టి పెంచలయ్య(40)పనిచేస్తున్నాడు. ప్రతిరోజూలాగే ఇటీవల ఒకరోజు క్రిందట అతను పరకామణిలో విధుల్లో ఉన్నపుడు కానుకలను తీసుకురావడానికి ఖాళీట్రాలీలో బంగారుబిస్కెట్ ఉండటాన్ని ఆలయ విజిలెన్స్ వర్గాలు గుర్తించాయి. అక్కడ విజిలెన్స్ సిబ్బంది పట్టుకున్నారు. ప్రాథమిక విచారణ తరువాత పూర్తిస్థాయిలో అతని వెనుక ఎవరైనా ఉన్నారా?సహకరించెందెవరు,గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడ్డాడా అనే కోణంలో తిరుమల క్రైమ్ పోలీసులు పెంచలయ్యను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా నిజాయితీతో, సేవాభావంతో పనిచేయాల్సిన అతను ఈ మహాతప్పిదానికి పాల్పడటం భక్తులనుండి పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తిరుమల ఆలయంలోని హుండీలో చోరీలు జరగడం, పరకామణిలో సిబ్బంది చేతివాటంతో విలువైన, అమూల్యమైన కానుకలను కొట్టేయడం తొలిసారి కాదు. ఇలా పలువురు సిబ్బంది విజిలెన్స్‌కు దొరికిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. తిరుమలలోని పరకామణి భవనం పూర్తిగా సిసికెమెరాల నిఘాలోనే నడుస్తుంది. అలాంటిది ఈ దొంగతనాలను ఎలా చేసుకెళుతున్నారనేది ఆ వడ్డీకాసుల వెంకన్నే పట్టించాలి.

## స్వామివివేకానంద జయంతి సందర్భంగా యువతకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన ఉత్సవం సందర్భంగా యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ పునర్నిర్మాణం, పేదరిక నిర్మూలనలో యువశక్తి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దేశంలో తొలిసారిగా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏకాదశ రుద్రప్రభల తీర్థ మహోత్సవానికి మరో అరుదైన గుర్తింపు

## కేంద్ర పర్యాటక శాఖ వెబ్ సైట్‌లో చోటు

### పండుగల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి నార్జించిన ఏకాదశ రుద్ర ప్రభల తీర్థ మహోత్సవానికి మరో అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ్ విభాగంలోని ఈవెంట్స్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో చోటుచేసుకొంది. ఈ మేరకు గంగలకుర్రు అగ్రహారంకు చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభలు, జగ్గన్నతోట తీర్థ విశిష్టత పై దేశ ప్రధాని



నరేంద్రమోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖామంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు మరోసారి లేఖలు రాశారు. ఇదిలావుండగా గతంలో శివకేశవ యూత్ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయగా మోడీ స్పందించి, 2020 జనవరి 13న ప్రత్యుత్తరంగా 'ఏకాదశ రుద్రుల' ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షిస్తూ లేఖ రాసారు. అతి ముఖ్యంగా 2023 జనవరి 26 జరిగిన 74 వ గణతంత్ర వేడుకలలో ఏకాదశ రుద్ర ప్రభల నమూనాను ఆంధ్రప్రదేశ్ శకటంగా ప్రదర్శించడంతో ఏకాదశ రుద్రులకు విశ్వవ్యాప్త ఖ్యాతి లభించింది. కాగా తాజాగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే విభిన్న సంప్రదాయ పండుగలకు లభించే జాబితాలో ఏకాదశ రుద్రప్రభలకు, తీర్థానికి చోటు లభించడం ఎంతో గర్వ కారణం. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిర్మాణాలకు అనుమతుల అధికారం స్థానిక సంస్థలకే

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నగరాభివృద్ధి సంస్థలకు గతంలో అప్పగించిన భవన నిర్మాణాలు , లేఅవుట్లు ఇతర అనుమతుల మంజూరు అధికారాలను మున్సిపాలిటీలు కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలకు తిరిగి బదలాయిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. అన్ని రకాల కేటగిరీల భవన నిర్మాణాలకు మున్సిపాలిటీలు కార్పొరేషన్లు అనుమతులు మంజూరుచేస్తాయి. నగర పంచాయతీలు గ్రూప్ డెవలప్‌మెంట్ స్కీమ్ అండ్ హై రైజ్ భవన నిర్మాణాలకు మినహా మిగిలిన నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయి. నగర పంచాయతీల్లో మూడు ఎకరాలు దాటితే డీటీసీపీ అనుమతి అవసరం, గ్రామ పంచాయతీలు తమ పరిధిలోని 300 చదరపు మీటర్ల ప్లాట్ ఏరియా 10 మీటర్ల ఎత్తులోపు జరిగే నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అన్ని రకాల లేఅవుట్‌లకు అనుమతులు ఇస్తాయి. నగరపంచాయతీల్లో 3 ఎకరాలు దాటితే డీటీసీపీ అనుమతి పొందాలి.

అనధికారిక కట్టడాలపై మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీలకు చర్యలు తీసుకునే అధికారం ఉంది. గ్రామ పంచాయతీల్లో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సహకారంతో చర్యలు తీసుకోవాలి. పాలనాపరమైన సౌలభ్యం కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు సవరిస్తున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ యాక్ట్-2016 లో పేర్కొన్న క్లాజులను అనుసరించి అధికారాల మార్పును గురించి ఉత్తర్వులో వివరించారు.

# ఎన్నికలంటే భయమేస్తోంది

## లూటీ చేసేవారే పోటీ చేస్తున్నారు: మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి



**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల అవుతున్నా ఇరు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కరించుకోవాల్సిన అనేక సమస్యలు ఉన్నాయి. అవినీతి విపరీతంగా పెరిగిపోతుంది. ఎన్నికలంటేనే భయం వేస్తుంది. డబ్బులను లూటీ చేసే వారే ఎలక్షన్ లో పోటీ చేస్తున్నారు. అలాంటి వారికే మీరు ఓటు వేస్తున్నారు. పార్టీ వేరైనా నా సిద్ధాంతాలు మారవని మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల అవుతున్నా ఇరు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కరించుకోవాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉందని, అందువలన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా విజయవాడలో సమతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి వెళ్లే విమానంలో తాను కూడా వెళ్లాల్సిందని, కానీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కూర్పు కోసం ఆగడం జరిగిందన్నారు. తనకు ముఖ్యమంత్రి సీటు కావాలని ఎవరినీ అడగలేదన్నారు. రాత్రి 11 గంటల సమయంలో సోనియా గాంధీ ఫోన్ చేసి ఏపీకి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవాలని చెప్పారని పేర్కొన్నారు.

# ఏపిలో క్రీడారంగ అభివృద్ధికి నిధులు కేటాయించండి



## నేషనల్ యూత్ డే ఫెస్టివల్‌లో ప్రధాని మోడీని కలిసిన ఎంపి హరీష్ బాలయోగి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**సచివాలయం, జనవరి 12. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లోని యువతను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని అమలాపురం ఎంపీ, సెంట్రల్ స్పోర్ట్ పార్లమెంటరీ సభ్యులు జీఎమ్ హరీష్ బాలయోగి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ప్రధాని నరేంద్రమోడికి విన్నవించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన నేషనల్ యూత్ డే ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధాని నరేంద్రమోడిని కేంద్ర క్రీడాశాఖా మంత్రి మన్సుక్ మాండవీయ, అమలాపురం ఎంపీ, సెంట్రల్ స్పోర్ట్ పార్లమెంటరీ సభ్యులు జీఎమ్ హరీష్ బాలయోగి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఏపీలో క్రీడా రంగం అభివృద్ధికి కేంద్రం సహకరించాలని వినతిపత్రం అందజేశారు. గతంలో ఏపీలోని క్రీడాకారులకు యూత్ హాస్టల్స్ ప్రయోజనకరంగా ఉండేవని, ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకోని మరుగునపడటంతో క్రీడాకారులకు వసతి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నారని ప్రధానికి వివరించారు. క్రీడాకారుల ప్రయోజనార్ధం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లోనూ యూత్ హాస్టళ్లను నిర్మించాలని కోరారు. ఏపీలోని యువతను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు కేంద్రం సహకరించి, క్రీడలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని ప్రధానిని కోరారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి ఆహ్వానం మేరకు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 కార్యక్రమానికి ఏపీ నుండి 68 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్‌ను కలిసి ఏపిలో విద్యాశాఖ మరియు క్రీడాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను కేంద్ర విద్యాశాఖ మంత్రికి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించినట్లు అధికారులు తెలిపారు.

## మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత

# 'భావన రెడ్డి చిన్నతంబు'

### మలేసియాలో 40 దేశాలతో పోటీ..ఇండియా ఘన విజయం

### చంద్రగిరిలో భావన రెడ్డికి పట్టణ ప్రజల ఘన స్వాగతం



**చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త:** మిస్ గ్లోబల్ ఏసియా 2025 అందాల పోటీలలో చంద్రగిరికి చెందిన భావన రెడ్డి చిన్నతంబు (ఇండియా) విజేతగా నిలిచారు. నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్ వారి ప్రపంచ అందాల పోటీలు 40 దేశాలకు చెందిన యువతులతో జనవరి 9న మలేషియాలో నిర్వహించారు. ఈ పోటీలకు ఇండియా తరపున తిరుపతి జిల్లా, చంద్రగిరి, పాతపేట, బాలాజీ నగర్‌కు చెందిన ప్రముఖ రియల్టర్ సి.గోపికృష్ణ, లక్ష్మి దంపతుల కుమార్తె, 2023 మిస్ ఇండియా ఐకానిక్ దివా విజేత భావనరెడ్డి చిన్నతంబు దక్షిణ భారత దేశం నుండి ఎంపికయ్యారు. నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్ నిర్వహించిన ప్రశ్నల పరంపరలో అన్ని రౌండ్లు తనదే పైచేయిగా నిలిచిన భావన రెడ్డి సభికుల హర్షాతిరేకాల నడుమ యావత్ ప్రపంచం వీక్షిస్తుండగా ఇండియాను విజేతగా ప్రకటించారు. ఆ మేరకు మిస్ గ్లోబల్ ఏసియా 2025 కిరీటాన్ని ధరించిన భావన రెడ్డి ఆనందతో ద్రవించిన హృదయం, చెమ్మగిల్లిన కంటతడిని పంటిబిగువున దాచుకుని యావత్ జాతికి, ప్రపంచానికి తన కీర్తిని తెలియజేస్తూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. యావత్ దేశం గర్వించదగ్గ రీతిన భావనరెడ్డి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి పొదిగిన కిరీటాన్ని ధరించి ఆదివారం చంద్రగిరి చేరుకున్నారు. ఈ నేపధ్యంలో పట్టణంలోని ప్రజలు, స్నేహితులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ బ్యాండు భాజాలు, భాణా సంచా పేళుళ్ళ నడుమ జరిగిన భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి కొత్తపేట నుండి పాతపేట వరకు అట్టహాసంగా సాగిన ఈ ర్యాలీలో "మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత" మావూరి అమ్మాయి కావడం గర్వకారణం అంటూ ఆమెతో ఇంటికి చేరుకుని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# తిరుమల సమాచారం

## సంక్రాంతి అందరి జీవితాల్లో సంతోషం నింపాలి

### వైకుంఠద్వార దర్శనంలో మంత్రి అనగాని

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలందరికీ సంక్రాంతి పండుగ ఆనందం కలిగించాలని, అందరి జీవితాల్లో సంతోషం నింపాలని రాష్ట్ర రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరువేలకోట్ల రూపాయలకు పైగా బకాయిలను విడుదల చేశారన్నారు. తిరుమల



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారంలో ఆదివారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మలివిడత కోలుకున్న భక్తులకు వైకుంఠద్వార దర్శనం

### పరిహారం అందజేసిన టిటిడి

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టోకెన్లకోసం జరిగిన తొక్కిసలాటలో గాయపడి మెరుగైన వైద్యచికిత్స అనంతరం తాజాగా కోలుకున్న 28మంది భక్తులకు టిటిడి వైకుంఠద్వార దర్శనం చేయించింది. ఆదివారం ఉదయం వీరందరికీ ఆలయంలోపల మూలవిరాట్టుతోబాటు వైకుంఠద్వారదర్శనం సంతోషంగా, సాఫీగా చేయిండంతో గాయల నుండి కోలుకున్న భక్తులందరూ ఆనందం వ్యక్తం చేశారు. మాకందరికీ పరిహారం కూడా అందించారని, దేవుని దర్శనం చేయించడం జన్మలో మరచిపోలేమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,ఆలయ వర్గాలు దగ్గరుండీ ప్రత్యేక దర్శనం కల్పించారు.

## మూడవరోజు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం



### టిక్కెట్, టోకెన్ ఉన్నవారికే దర్శనం

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు ఆదివారం భక్తుల సంఖ్య కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు,శ్రీవాణి ,ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగురాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఇలా కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. టిక్కెట్లు, టోకెన్లు, విఐపి బ్రేక్ దర్శనాలు సదుపాయం కల్పించినా సరాసరి 60వేలమంది వరకు భక్తులు శ్రీవారిని వైకుంఠద్వారంలో దర్శించు కోగలుగుతున్నారు. తొలిరోజు 60,094 మంది భక్తులు, రెండవ రోజు 53,013మంది. మూడవ రోజు ఆదివారం 37వేలమంది భక్తులకు సాయంత్రం వరకు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా ఆలయ వర్గాలు చూశారు. వరుసగా నాలుగు రోజులు సెలవులొచ్చినా పండుగల నేపథ్యంలో తిరుమలలోనామమాత్రంగానే భక్తులు ఉన్నారు.

## చిత్తూరు ఎస్పీ మణికంఠకు అరుదైన అవకాశం


### టిటిడి సివిఎస్‌ఒగా అదనపు బాధ్యతలు

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లా ఎస్పీ,తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ విఎన్. మణికంఠచందోలుకు అరుదైన అవకాశం లభించింది. టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒగా కూడా ఆయనకు భాగ్యం కలిగింది. 2017లో అప్పటి చిత్తూరుజిల్లా ఎస్పీ ఎస్‌వి రాజశేఖరబాబుకు టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒగా అదనపు బాధ్యతల్ని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కల్పించిన విషయం విదితమే. ఇప్పుడు ఇటీవల టిటిడిలో జరిగిన పరిణామాలతో టిటిడి సివిఎస్‌ఒగా పనిచేసిన ఎస్. శ్రీధర్‌పై బదిలీ వేటుపడింది. ఆ స్థానంలో చిత్తూరుజిల్లా ఎస్పీ మణికంఠచందోలుకు డిజిపి ద్వారకా తిరుమలరావు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆదివారం ఉదయం ఆయన తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒగా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు.



ఆయనను మర్యాదపూర్వకంగా టిటిడి విజిలెన్స్ విఎస్‌ఒలు, ఏవిఎస్‌ఒలు, విఐలు కలిసి అభినందనలు తెలిపారు. కాగా 2018 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన చందోలు గత ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికల సమయంలో చిత్తూరుజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆయన పనితీరు, అన్నివర్గాలను, అన్నిశాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణపై పట్టుసాధించడంతో ఒకేసారి రెండు కీలక అదనపు బాధ్యతలను నమ్మకంతో డిజిపి అప్పగించడం విశేషం.

## తిరుమల వినాయకగుడిలో హుండీ చోరీ



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణ, భక్తులరద్దీతో కిటకిటలాడే తిరుమలలోని బాలాజీనగర్‌లో ఉన్న సిద్ధివినాయక ఆలయంలో చోరీ జరిగింది. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం ప్రధాన గేట్‌తాళాలను పగలగొట్టి లోపల సన్నిధి తాళాలను తొలగించారు. లోపల ఉన్న హుండీని ఎత్తుకెళ్ళి అందులోని సుమారు 50వేల రూపాయల వరకు కానుకల నగదును చోరీచేసుకెళ్ళారని ధర్మకర్త ధన తిరుమల క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిరుమలలోని స్థానిక ఆలయంలో చోరీ జరగడం ఇదీ మరింత సంచలనంగా మారింది. తిరుమలలో కూలీ పనులు చేసుకునే బయటిప్రాంతాలవాళ్ళు గానీ, తమిళనాడుకు చెందిన దొంగలు గానీ ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# పోలీసుల వైఫల్యం: పట్టపగలే తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలింపు

**పాలసముద్రం, జనవరి 12 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలం నుండి అక్రమంగా ఇసుక తమిళనాడు రాష్ట్రానికి తరలివెళ్తున్నప్పటికీ పోలీసులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుక అక్రమార్కులు ఇసుకను లారీలు, ట్రిప్పర్లతో పోలీసుల కళ్ళ ఎదుటే దర్జాగా ఇసుకను అక్రమంగా తమిళనాడు రాష్ట్రానికి తరలించుకు వెళ్తుండటంతో ప్రజలు ఔరా! అని ముక్కున వేలు వేసుకొనే పరిస్థితి ఏర్పడింది. పాలసముద్రం మండలం నుండి అధికార పార్టీకి చెందిన నాయకులు ఇసుకను ఎలా కొల్లగొడుతున్నారో దీనికి అధికారులు, పోలీసులు ఎలా వత్తాసు పలుకుతున్నారో చెప్పడానికి ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోంది. మండల పరిధిలోని సింహరాజుపురం పంచాయతీలో శనివారం సాయంత్రం 3, 4 గంటల ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది ఇసుక అక్రమార్కులు ఒక ట్రిప్పర్ ద్వారా ఇసుకను తమిళనాడు రాష్ట్రానికి తరలించారు. వీరు ప్రతిరోజు జిడినెల్లూరు మండలం నీవానది నుండి పాలసముద్రం మండలం సింహరాజపురం గ్రామంలోని ఒక ప్రదేశంలో ఇసు డంప్‌ను నిల్వ చేస్తారు. ఇక్కడి నుండి పట్టపగలు ఇసుకను తరలిస్తే ఎవరికి అనుమానం రాదని భావించి ట్రిప్పర్‌ను ఇసుకతో నింపి తమిళనాడు రాష్ట్రానికి తరలించే పనిని అనునిత్యం పెట్టుకున్నారు. సింహరాజపురం నుండి ఇసుక అక్రమంగా తరలిస్తుండటంతో స్థానికులు కొంత మంది తమిళనాడు రాష్ట్ర సిఐడి పోలీసులకు సమాచారం అందించారు. ఇసుక తరలిస్తున్న ట్రిప్పర్ డ్రైవర్ తనను ఎవరో అనుసరిస్తున్నట్లు గుర్తించి డ్రైవర్ ట్రిప్పర్‌లోని ఇసుకను తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దుగా వున్న కోసరపల్లి గ్రామంలో ఇసుకను డంప్ చేసి అక్కడి నుండి ట్రిప్పర్‌తో పరారీ అయ్యాడు. అనంతరం తమిళనాడు పోలీసులు చిత్తూరు జిల్లా పోలీసులతో ట్రిప్పర్ విషయంపై మాట్లాడినట్లు తమిళనాడు పోలీసులు తెలిపారు. తమిళనాడు పోలీసుల నుండి తప్పించుకుని వెళ్ళిన ట్రిప్పర్ కోసం తమిళనాడు పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. పాలసముద్రం మండల ప్రజలు మాత్రం మండలం నుండి పట్టపగలు తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలివెళ్తున్నప్పటికీ ఇక్కడి పోలీసులు



పట్టించుకోకపోవడంతో తమిళనాడు రాష్ట్ర పోలీ సులు రంగంలోకి దిగి పట్టుకోవడం ఏమిటని! పాలసముద్రం మండల పరిధిలో పోలీసులు నిజంగానే అక్రమ ఇసుక రవాణా దారులకు వత్తాసు పలుకుతున్నారా! లేక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా! అనేది అర్థం కావడం లేదని గుసగుసలాడుతున్నారు.

వార్త

ఆరోగ్యం, మంచి శరీరం బంగారం కంటే మంచిది. మంచి మనసు అంతులేని సంపద కంటే విలువైనది.

-రాబర్ట్ ఫ్రాస్ట్

# ముప్పుతెచ్చిన అంతర్గత అసమ్మతి!

ఏ దేశంలో అస్థిరత పెరిగినా ఆదేశ పాలకులకు ప్రజల్లో విశ్వాసం పొందడం అనేది అగ్ని పరీక్షగానే మారుతుంది. పదవీచ్యుతి పొందిన నేతలు ఇతర దేశాల్లో ఆశ్రయం పొందుతున్నవారు కొందరైతే మరికొందరు జైళ్లలోనే మగ్గుతున్న వైనం ఇప్పటికీ మనం చూస్తూనే ఉన్నాం. పదవీకాంక్ష మిలిటరీ తిరుగుబాట్లతో కొన్ని దేశాలు రాజకీయ అస్థిరతతో అతలాకుతలం అవుతుంటే మరికొన్ని దేశాల్లో ప్రజల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకత అధినేతలకు పదవీగండం తెచ్చిపెడుతోంది. విధిలేని పరిస్థితుల్లో రాజీనామా చేసిన నేతల గురించి చెప్పుకోవాలంటే ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌తోపాటు కెనడా కూడా నిలిచాయి. బంగ్లాదేశ్‌లో అయితే రిజర్వేషన్ల ఉద్యమం చివరకు ప్రధాని దేశంవీడివెళ్లేంత వరకూ దారితీసింది. ఇప్పుడున్న తాత్కాలిక ప్రభుత్వం మరోసారి ఆ పార్టీకానీ ఆమె కాని పాలనాపగ్గాలు చేపట్టేందుకు వీలులేని విధంగా వ్యూహాలు అమలు చేస్తున్నదన్నది మనం ప్రత్యక్షంగానే గమనిస్తున్నాం. ఇదేకోవలోకి వస్తున్నది. మరో అభివృద్ధి చెందిన దేశం కెనడా. ఉత్తర అమెరికా దేశంగా భాసిల్లుతున్న ఈదేశంలో ఇప్పుడు ప్రజల్లో తీవ్రవ్యతిరేకత నెలకొంది. దేశప్రధానిపాలనా తీరును ఎండగడుతున్నారు. కారణాల వరకూ వెళ్లితే ఇళ్ల సమస్య పెరిగిపోయింది. వలసదారులు పెరిగిపోతుండటంతో అనివార్యంగా భారీకోతలు వేసిన ప్రస్తుత లిబరల్ పార్టీ అధినేత ట్రూడో మరింతగా కోతలువిధించే పరిస్థితి కల్పించారన్నది ప్రతిపక్షాల వాదన. అంతటితో ఆగకుండా అమెరికాకు కొత్త అధ్యక్షుడుగా వస్తున్నడొనాల్డ్ ట్రంప్ ముందు నుంచే తమలో విలీనం కావాలన్న ఒత్తిడిని పెంచారు. వలస విధానాలు మార్చుకోకపోతేదిగుమతి సుంకాలు పెంచేస్తామని 25శాతం సుంకాలువేస్తామంటూ చేసిన హెచ్చరికలు కెనడా ప్రజలను కుదిపేస్తున్నాయి. మరోపక్క ట్రూడోపై సొంత పార్టీలోను వ్యతిరేకత పెరిగిపోతోంది. ముఖ్యంగా భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్నారన్న భావన కూడా పెరిగింది. తన ఖలిస్థానీ మద్దతు అజెండా వల్ల ఇప్పుడు దేశం అస్థిరతను ఎదుర్కొంటున్నదని, ధరలుపెరిగిపోయి, ఉపాధి తగ్గి, పక్కా గృహాలకు కొరత ఏర్పడటం వంటివి సొంతపార్టీలోట్రంప్ వైఫల్యాలుగానే చెపుతున్నారు. అంతేకాకుండాఆర్థికమంత్రి క్రిస్టినా ఫ్రీలాండ్ రాజీనామా చేయడం సొంతపార్టీలో మరింత వ్యతిరేకతను పెంచింది. ఇప్పటికే 27మంది ఎంపిలు రాజీనామా చేయాలని లేనిపక్షంలో అవిశ్వాసం ప్రవేశపెడతామన్న హెచ్చరికలు కూడా వెంటాడుతున్నాయి. ఈక్రమంలో ట్రూడో తను రాజీనామా చేయడమే సహేతుకమని భావించారోఏమోకానీ ప్రధాని పదవితో పాటు లిబరల్‌పార్టీ అధ్యక్ష పదవికి సైతం రాజీనామా చేసేస్తామని ప్రకటించడం అధికారపార్టీలో ఉన్న వ్యతిరేకతను కొంతమేర సర్దుబాటు చేసుకోగలిగినట్లు కనిపిస్తున్నా మళ్లీ ఎన్నికలంటూ వస్తే ట్రూడోకు పగ్గాలు దక్కడం అన్నది మాత్రం అసాధ్యమేనన్న భావన లిబరల్ పార్టీలో కనిపిస్తోంది. అగ్రరాజ్యం అమెరికాతో వివాదాలు, భారత్‌తో దౌత్యపరంగా విభేదాలు,మెక్సికోతో వాణిజ్యంవంటివి ట్రూడోకు చిక్కులే తెచ్చిపెట్టాయి.మరీ ముఖ్యంగా ట్రంప్ వచ్చీరావడంతోనే కెనడాపై ఎలాంటి వైఖరితో ఉంటారు? ఆయన విధించే సుంకాలు కెనడాకు ఏస్థాయిలో భారం అవుతాయి.ఎగుమతులపై పడేభారం వంటివాటితో కెనడా ఆర్థికవ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందన్న భావన ఆదేశ ప్రజల్లో పెరిపోతోంది. ప్రజల్లో పెరుగుతున్న అవిశ్వాసం చివరకు పార్టీకిసైతం ఎసరుతెస్తుందన్న ధ్యాసతో సొంతపార్టీ ఎంపిలే ఆయనపై అభిశంసనకు కూడా సిద్ధపడ్డారంటే దేశంలో ట్రూడోకు ఎంతమేర వ్యతిరేకత ఉన్నదోఅవగతం అవుతోంది. అతిపిన్న వయసులో ప్రధాని పదవిని చేపట్టి కెనడా చరిత్రలో రికార్డులు తిరగరాసిన ట్రూడో ఇప్పుడు రాజకీయంగా తీవ్ర ఆటు పోట్లను ఎదుర్కొంటున్నారు. 2015 నుంచి తన తండ్రి పియరీ ట్రూడో వారసత్వం పుణికిపుచ్చుకుని యథేచ్ఛగా కొనసాగిన ట్రూడో ఇప్పుడు వ్యతిరేక పవనాలకు తలొగ్గక తప్పడంలేదు. మరోపక్క ఇళ్ల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, కెనడాలో ఇళ్ల సమస్య మరింత తీవ్రతరం కావడం వంటివి 70శాతం కెనడా ప్రజల్లో ట్రూడో నాయకత్వంపై తీవ్ర వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి. ఐదులక్షలవలస దారులకు ఇచ్చే అనుమతులు 3.95లక్షలకు కుదించారు. బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాల్సిన తరుణంలో ఆర్థిక మంత్రిని మార్చడం పార్టీలో ఆయనపట్ల వ్యతిరేకతను మరింత పెంచింది. రాజకీయంగా ఎదుర్కొంటున్నముప్పేట దాడితోపాటువ్యక్తిగత చికాకులు కూడా వెంటాడాయి. భార్య సోఫీ గ్రెగోరీతో వేరుపడటం కొంత అప్రతిష్టను తెచ్చిపెట్టింది. కెనడా పరిణామాలను అన్నింటిని నిశితంగా గమనిస్తే అంతర్గతంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించకపోతే ఏ పార్టీ అయినా ఎంతటి నాయకుడు అయినాసరే ప్రజాగ్రహానికి తలొగ్గాల్సిందే.ఇప్పుడు కెనడా ప్రధాని ఈ వాస్తవాన్ని ఆలస్యంగా తెలుసుకోవడంతో పరిస్థితులు చేయి దాటిపోయాయి. దీనితో ఇప్పుడు కెనడాకు కొత్తనాయకుడి ఎన్నిక అనివార్యమైంది. కెనడా ప్రజల అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే నాయకునికే అవకాశాలెక్కువ.భారత్‌తో సత్సంబంధాలున్న దేశంగా అటు అమెరికాకు,ఇటు మెక్సికోకు కూడా వాణిజ్యపరంగా అతిముఖ్య దేశంగా కొనసాగిన కెనడాకువచ్చే ప్రధాని ఉభయకుశలోపరితారక మంత్రం పఠించాల్సిందే. లేనిపక్షంలో ఇప్పుడున్నప్రధాని ఎదుర్కొంటున్న పరిణామాలే మళ్లీపునరావృతమవుతాయి. ఏదేశం అయినాసరే ప్రజాగ్రహం ముందు ఎంతటి పలుకుబడి నేతలైనా దిగిరావాల్సిందే లేనిపక్షంలో ఆదేశంలో నిరంతర అనిశ్చితి,తిరుగుబాట్లు, ఆందోళనలు తప్పవని పాలకులు ఎంత సత్వరమే గుర్తిస్తే అంత మంచిది.

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

తమ కాళ్ల మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటూంటారు.



ట్రోయ్ మార్టిన్

# ప్రజావాక్కు



## మానవ తప్పిదమే

మానవ తప్పిదం కారణంగానే తిరుపతి నగరంలో తొక్కిసలాట సంఘటన జరిగిందన్నది విస్పష్టం. తిరుమలకు వైకుంఠ ఏకాదశి నాడుభక్తులు పోటెత్తడం ఆనవాయితీగా వస్తున్నది. అంతేకాక క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు అపారమైన అనుభవంవున్నది. అయితే ఈ పరిస్థితిఎందుకు తలెత్తింది అన్నఅంశంపై ప్రభుత్వంలోతైన దర్యాప్తుజరిపించాలి. వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికైచేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తున్నది. ప్రతి గంటకు భక్తుల సంఖ్య పెరగడం ఉదయం నుంచి జరుగుతూనే వున్నా, పెరుగుతున్న సంఖ్యను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వ యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే బాగుండేది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## ప్రాక్టీస్ ముఖ్యం

గత ఆరు నెలల నుంచి టీం ఇండియా క్రికెట్ వరుస పరాజయాలతో కుదేలవుతుంది. ముఖ్యంగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో3-0ఓటమిజీర్ణించుకోలేకున్నాం. మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంది. గంటల తరబడి నెట్ ప్రాక్టీస్‌లో చెమటోర్చి అపారమైన అనుభవం ఉంది కూడా. ఈ పేలవప్రదర్శనకు ముగింపు పలకలేకున్నారు. విదేశీగడ్డపై టెస్టువిజయం సాధించాలంటే పాస్టు, బౌన్సీ పిచ్‌ల్లో క్రమం తప్పకుండా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## సహకార ఉద్యమం విస్తరించాలి

భారతదేశం ఎంత వైవిధ్యం ఉన్న ఏకత అనే భావన మాత్రమే ఇవ్వాళ భారత దేశంను ఒక విభిన్న పరిపూర్ణ దేశంగా ఉంచుతుంది. అయితేదానికి ప్రధానమైన మౌలిక భూమిక గాంధీజీ ప్రతిపాదించిన గ్రామ స్వరాజ్యం. అది గ్రామోదయంఉద్యమంలోను లేదాఅమూల్ ఉద్యమంలోను లేదా ముల్కనూర్ ఉద్యమ కోణం నుండి చూడాలిన అవసరం ఉన్నది.అయితే ఇందులో 60శాతం మహిళలు ఈ సహకార ఉద్యమంలో భాగంకావడం భారత్ సాధించిన గొప్ప ప్రగతికి నిదర్శనం. ఇలా చేసి వారు ప్రపంచానికి ప్రతీకలుగా నిలుస్తున్నారు. అయితే ఈ సహకార ఉద్యమం మరింత విస్తరించాలి.

- భారత అవినాష్, జనగామ

## ఎక్కడి విద్యా సంస్థలు అక్కడే ఉండాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలు ఎక్కడ ఏ ప్రాంతంలో మంజూరు అయితే అక్కడనే విద్యాసంస్థలు నడవాలి. క్లాసులు కూడా మంజూరు అయినప్రాంతంలోనడవాలి.ప్రభుత్వ రికార్డులప్రకారం ప్రభుత్వ గురుకుల కళాశాలలు మంజూరు అయినది ఒక చోట క్లాసులు జరిగేది మరొకచోటకావడం వలనవిద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.లెక్చరర్స్ కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వపరంగా రికార్డులపరంగా టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయి.సర్టిఫికెట్స్ రాయడంలో పరీక్షలు నిర్వహించడంలో వసతి కల్పించడంలో అధికారులకు మరీ ముఖ్యంగా ప్రిన్సిపాల్‌లకునిర్వహణ చాలాకష్టం అవుతుంది. 2025-2026 విద్యా సంవత్సరం ప్రారంభంలో జూన్ నెల నుండి ఎక్కడి విద్యాసంస్థలు అక్కడనే నిర్వహించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రమాదకరం

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూవారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటే ఎక్కువమంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని ఎంతగానో ప్రచారం కల్పించి, జరిమానాలు విధిస్తున్నా కొందరు అస్సలు లెక్కచేయడంలేదు.ఇప్పటికైనావారు మేల్కొని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## నిర్లక్ష్యం ఎవరిదీ?

పవిత్రమైన తిరుమలలో వైకుంఠద్వారదర్శనం కోసం తిరుపతిలో టోకెన్లు జారీ కౌంటర్ల వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో ఆరుగురు చనిపోవడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. వైకుంఠఏకాదశి పర్వదినం సందర్భంగా లక్షలాది మంది భక్తులువస్తారని తెలిసి కూడా టోకెన్ల కోసం వచ్చే భక్తులను అంచనా వేయడంలో టి.టీ.డీ పూర్తిగా విఫలం అయింది అని చెప్పవచ్చు. ఎంత మంది భక్తులు వస్తారు? జాగ్రత్తలు తీసుకుంటే ఇటువంటి దుర్ఘటన జరగకపోవచ్చు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# జీవోలు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుకూలమా!ప్రతికూలమా?

*ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సామాజిక రిజర్వేషన్లు 50శాతం దాటకూడదనేది నిబంధన. 6శాతం నుండి 10శాతంకు ఎస్టీ రిజర్వేషన్‌ను పెంచడం ద్వారా 50శాతం కోటా దాటుతున్నది. రిజర్వేషన్ పెంపు ప్రక్రియ అనేది జీవోద్వారా సాధ్యంకాదనేది అటు రాజ్యాంగ నిపుణులు ఇటు న్యాయకోవిదులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవో 130మీద దాఖలైన పిటిషన్‌ను శీఘ్రగతిన తేల్చాల్సిన ఆవశ్యకత ఉన్నదని పలువురు అభిప్రాయపడు తున్నారు.హైకోర్టులో దాఖలైన ఈ పిటిషన్ దాదాపు సంవత్సరం కాలంపాటు వాయిదాలతోనే సాగిపోతూనే ఉన్నది. ఇలాంటి సున్నితమైన కేసుల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలించడంతోపాటు, రాజ్యాంగ నిపుణుల సలహాలను తీసుకొని సత్వరమేపరిష్కారం చూపాలి.*

భాస్కర్ యలకంటి

ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అమలు చేయడానికి వీలుగా ప్రభుత్వాలు జీవోలను విడుదల చేయడం పరిపాటి. అవే జీవోలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే న్యాయస్థానాలు జోక్యం చేసుకొని వాటిని రద్దుచేసి రాజ్యాంగ పరిరక్షకులుగా నిలుస్తున్నాయి. గ్రూప్ 1 నియామక ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 29 తో పాటు వికలాంగుల రిజర్వేషన్లను అమలుకుగాను తెచ్చిన జీవో 96లు వివాదాస్పదంగా మారాయి. అట్లే గత ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్ల పెంపు విషయంలో తీసుకు వచ్చిన జీవో 130 పై కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబడింది. జీవో 29, జీవో 96 విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు పూర్తిస్థాయిలో సమగ్ర పరిశీలన చేయకుండానే ఆలస్యం అనే కారణంతో ఆ పిటిషన్లను కొట్టివేయడం విస్మయాన్ని కలిగిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా ఇప్పటికే జీవో 130 మీద వెలువర్చాల్సిన ఏదో ఒక తీర్పు వాయిదాల పర్వంగా మారిందని రాజ్యాంగ నిపుణులు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ జీవోల రాజ్యాంగ నిబద్ధతను పరిశీలిద్దాం! 2022 లో వేసిన గ్రూప్1 నోటిఫికేషన్‌లో రిజర్వేషన్ల వారీగా కేటాయింపు చేయబడ్డ పోస్టులను భర్తీ చేయుటకు జీవో 55 తెచ్చారు. వివిధ అనివార్య కారణాలవల్ల ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి 2024 ఫిబ్రవరిలో కొత్త నోటిఫికేషన్ ఇచ్చారు. దానిలో పేర్కొన్న జీవో 29 ద్వారా ప్రిలిమ్స్ స్థాయిలో రిజర్వేషన్లను పాటించకుండా కేటాయింపు చేయబడ్డ పోస్టులకు తగిన అభ్యర్థులు లేనప్పుడు ఆయా రిజర్వేషన్ అభ్యర్థులను అదనంగా మెయిన్స్‌కు ఎంపిక చేశారు. అంటే ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వేషన్ అభ్యర్థులు ఓపెన్ కేటగిరి అభ్యర్థులుగా కాకుండా రిజర్వేషన్ అభ్యర్థులుగానే పరిగణించబడ్డారు. కానీ సౌరవ్ యాదవ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇది చెల్లుబాటు కాదు. కానీ ప్రభుత్వ వర్గాలు మాత్రం చివరి ఎంపిక ప్రక్రియలోనే రిజర్వేషన్లను పాటిస్తామని కోర్టుకు విన్నవిస్తూ రావడం జరిగింది. అన్ని స్థాయిలలో రిజర్వేషన్లను అమలు చేయాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం





ప్రభుత్వ వాదనను నిర్ద్వందంగా తోసి పుచ్చవచ్చు. కానీ ఇవేవీ పరిశీలించని హైకోర్టు డివిజన్ బెంచ్ జీవో 29 మీద దాఖలైన వివిధ పిటిషన్లను కొట్టివేసింది. దీంతో ఆ జీవో 29 వివాదం ఇప్పుడు మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. అత్యున్నత న్యాయస్థానం అందులోనూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి వెళుతుండడం వల్ల ఈ కేసు ప్రాధాన్యతను సంతరించుకున్నది. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు దేశవ్యాప్తంగా వర్తించడమే కాకుండా రిజర్వేషన్ ప్రక్రియమైన పెను ప్రభావాన్ని చూపనున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా రిజర్వేషన్లతో పాటు స్పోర్ట్స్ కోటాను, వికలాంగుల కోటాను కూడా హారిజాంటల్ గానే భర్తీ చేయాలని 2007 లో రాజేష్ కుమార్ దారియ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువర్చింది. తెలంగాణ ప్రభుత్వం వివిధ ఉద్యోగాల భర్తీలో భాగంగా వికలాంగుల కోటాను అమలుపరిచే ఉద్దేశంతో జీవో 96 తెచ్చింది. దీని ప్రకారం, వికలాంగుల కోటా భర్తీ విధానం హారిజాంటల్‌గా కాకుండా వర్టికల్‌గా ఉన్నది. ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉన్నది. ఇట్టి విషయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సైతం హైకోర్టు డివిజన్ బెంచ్‌లో డిస్మిస్ కావడంలో ఆంతర్యం ఏమిటని న్యాయ నిపుణులు ఇతరులు ప్రశ్నిస్తున్నారు. 2022లో వెలువడ్డ అన్ని నోటిఫికేషన్లలో మహిళా రిజర్వేషన్లను కూడా వర్టికల్‌గానే ఇచ్చినప్పటికీ రాజేష్ కుమార్ దారియా కేసులో ఇచ్చిన తీర్పు మేరకు ఆ రిజర్వేషన్లను వర్టికల్‌గా కాకుండా హారిజంటల్ గా మార్చారు. అదే సమయంలో వికలాంగుల కోటాను కూడా హారిజంటల్ గానే భర్తీ చేయవలసి ఉన్ననూ జీవో 96 ద్వారా వర్టికల్ విధానంలోనే అమలు పరుస్తున్నారు. ఇక ఎస్టీ రిజర్వేషన్ పెంపు కొరకు తెచ్చిన జీవో 130కూడా వివాదాస్పదంగా మారింది. ఎస్టీ రిజర్వేషన్ పెంపు ప్రక్రియ పార్లమెంటు సవరణ అనంతరం రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డ తరువాత మాత్రమే అమలకు నోచుకుంటుంది. అంతేకాకుండా ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సామాజిక రిజర్వేషన్లు 50శాతం దాటకూడదనేది నిబంధన. 6శాతం నుండి 10శాతంకు ఎస్టీ రిజర్వేషన్‌ను పెంచడం ద్వారా 50శాతం కోటా దాటుతున్నది.రిజర్వేషన్‌పెంపు ప్రక్రియ అనేది జీవోద్వారా సాధ్యంకాదనేది అటు రాజ్యాంగ నిపుణులు ఇటు న్యాయ కోవిదులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవో 130మీద దాఖలైన పిటిషన్‌ను శీఘ్రగతిన తేల్చాల్సిన ఆవశ్యకత ఉన్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.హైకోర్టులో దాఖలైన ఈ పిటిషన్ దాదాపు సంవత్సరం కాలంపాటు వాయిదాలతోనే సాగిపోతూనే ఉన్నది. ఇలాంటి సున్నితమైన కేసుల విషయంలో సుప్రీంకోర్టు వెలువర్చినతీర్పులను పరిశీలించడంతోపాటు,రాజ్యాంగ నిపుణుల సలహాలను తీసుకొని సత్వరమేపరిష్కారం చూపాలి.

# వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా!

డాక్టర్ సంగని మల్లేశ్వర్

ప్రతి మనిషికి పట్టెడు అన్నం పెట్టె రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ పునర్నిర్మాణంలో రైతే అజెండాగా రేవంత్ ప్రభుత్వం విధి, విధానాలు రుపొందిస్తున్నది. ఇప్పటికే రైతు సంక్షేమాన్ని సాధిస్తున్న రాజ్యంగా దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. నేడు రైతును రాజు చేయాలనీ ముఖ్యమంత్రి కంకణం కట్టుకొని రైతు రుణమాఫీ, రైతు భరోసా తన భుజస్కందాలపై వేసుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేసి తీరుతున్నారు. మొన్నటికి మొన్న ఏకకాలంలో 25లక్షల మందికి రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగింది. నాడు తెలంగాణ రైతాంగం పంట సాయం కోసం పడరాని తంటాలు పడి ఆఖరికి పుస్తెలతాడు అమ్ముకొన్న పరిస్థితి నుండి గట్టెక్కించేందుకు భూమి ఉన్న ప్రతి రైతుకు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించింది. దశాబ్ద కాలంగా ప్రభుత్వంపై వ్యతిరేకతను గమనించి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ ఎన్నికల ప్రచారంలో ఎకరాకు 15వేలు ఇస్తానని, 2లక్షల రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు.రైతన్నలు నమ్మి అధికారం ఇచ్చారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుండి రైతును రాజునూ చేయాలనే తండ్లాటతో వ్యవసాయ రంగానికి రూ.57,280కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం రైతు పండుగ చేసింది. డంబాచారం కాళేశ్వరం ప్రాజెక్టు సాగునీరు లేకుండానే ఖరీఫ్‌లో 66లక్షల ఎకరాల్లో వరివేసి,కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికార్డు స్థాయిలో నమోదైంది. ఖరీఫ్ సీజన్లో దేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. నాడు ఎన్నికల ప్రచారంలో ఇప్పుడైతే 10వేలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు, కౌలు రైతులకు 15వేలు ఇస్తామని కాలుకు బల పం కట్టుకొని తిరిగి భరోసా ఇచ్చినందుకే అధికారాన్ని కట్ట బెట్టారు. అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలో వ్యవసాయ,ఇతర అనుబంధ రంగానికి బడ్జెట్‌లో 72వేల కోట్లు సింహ భాగం కేటాయించింది. దళారుల ప్రమేయం లేకుండా రైతు నేరుగా తన ఉత్పత్తులను అమ్ముకునే సదుపాయం కల్పించింది. విపత్తుల వల్ల పంట నష్టపోకూడదని పంట భీమా పునరుద్ధరించింది. రైతు భరోసా కోసం విధి,విధానాలు ఖరారు వల్ల ఆలస్యం అయ్యిందని,సంక్రాంతికి భరోసా ఇస్తామని ఖరాఖండిగా చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన భూమికే రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించి,దరఖాస్తులు లేకుండానే రైతు భరోసా అందించేందుకు మంత్రివర్గం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదనే ప్రకటన చేసింది. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే హామీ 15వేలు కాకుండా ఎకరాకు 12 వేలు ప్రకటించడం విపక్షాలకు కోతికి కొబ్బరికాయ ఇచ్చినట్టు అయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగు ఓట్లు సంపాదించుకునే అవకాశం కల్పించింది. ఇదే అదనుగా బీఆర్ఎస్, బీజేపీ దూకుడు పెంచింది. అయితే సాగు భూమికి రైతు భరోసా ఇచ్చినట్టే 10ఎకరాలకు పరిమితి విధించితే ప్రభుత్వానికి ఆర్థికభారం లేకుండా కాంగ్రెస్ మాట దక్కేదని, ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం ఉంటుందనే అభిప్రాయం నెలకొంది. కౌలు రైతుల సమస్యకు పరిష్కారం చూపలేదనే భావంతో గుర్రుగా ఉన్నారు. వెంకీ పెళ్లి సుబ్బు చావుకొచ్చినట్టు ఎన్నికల వేళ ఏమి జరుగుతుందోనని క్యేడర్ తలపట్టుకుంది. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేలు ప్రకటించడం వల్ల నిరుపేదలు సంతోషంగా ఉన్నారంటే అతిశయోక్తికాదు. దేశంలో వ్యవసాయరంగం అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. రైతన్నల సాగు గిట్టుబాటుకాక,పెట్టుబడి లేక అగమ్యగోచరంగా ఉన్నది. కౌలు రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. ఓ వైపు ప్రభుత్వ పథకాలు అందక, మరో వైపు పెట్టుబడికి ఆర్థికవనరులు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతున్నారు. దేశంలోని కౌలురైతుల్లో 36 శాతం భూమిలేనివారే. 56శాతం హెక్టారు కంటే తక్కువ భూమి కలిగిన వారు ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ భూమిలో 50శాతంపైగా కౌలు రైతులే సాగుచేస్తున్నారు. తెలంగాణలోని ప్రతి ముగ్గురు సాగుదారుల్లో ఒకరు కౌలు రైతేనని వెల్లడైంది. సమత్వం, సమర్థత లక్ష్యంగా కౌలు చట్టాలు రూపొందించాలని నీతిఆయోగ్ నియమించిన కమిటీ గతంలోనే సూచించింది. దేశ వ్యవసాయ రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న కౌలురైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. దేశంలో కౌలు రైతులు ఎంత మంది ఉన్నారనే తాజా సమాచారం కేంద్రం దగ్గర లేదు. భూ యజమానులు కౌలు అంగీకార పత్రాలు ఇవ్వకపోవడం అడ్డంకిగా మారిందని కుంటిసాకులు చెప్పుతున్నారు.దానితో ప్రకృతి విపత్తుల దాడిలో పంట నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు అందజేసే పరిహారం అందడంలేదు. దేశంలో కౌలు రైతుల పరిస్థితి నానాటికి దిగజారుతోంది.వీరికి సంబంధించి పలు చట్టాలు తెచ్చినా,ప్రభుత్వాలు మారిన వారి జీవితాల్లో వెలుగులు నిండడం లేదనే విమర్శ ఉంది.

# డాలర్ ఆధిపత్యం, రూపాయి విలువ పతనం

బొల్లిముంతసాంబశివరావు

పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదంతో రాజీపడి దేశసహజ వనరులను కట్టబెట్టటమే కాక, దేశ కరెన్సీ అయిన రూపాయి విలువను కూడా అమెరికా సామ్రాజ్యవాదుల దయకు వదిలివేశారు. దానిఫలితమే రూపాయి విలువ పతనమై నేడు డాలర్కి 85.7 రూపాయలగాఉంది. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి నిదర్శనం. అధికార మార్పిడి జరిగిన తర్వాత 1947లో ఒకడాలర్తో రూపాయి మారకం విలువ 3.50 రూపాయల ఉంది. 1948 నుండి 1980వరకు కొంచెం అటుఇటుగా ఉంది. ఆర్థికసంస్కరణలు ప్రారంభమైన తర్వాత రూపాయి విలువ పతనం ఎక్కువగా జరిగింది. అధికార మార్పిడి దగ్గర నుంచి 2022 వరకు రూపాయి విలువ 79సార్లు పడిపోయింది. నేడు రూపాయి విలువ పతనం తారాస్థాయికి చేరింది. సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదంపై ఎక్కువగా ఆధారపడటం, నూతన ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి, దిగుమతుల్లో ఉన్నవ్యత్యాసం, పెద్దనోట్లరద్దు, కరోనా సంక్షోభం, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, తాజాగా ముడి చమురు ఉత్పత్తిని తగ్గించాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం రూపాయి విలువ పతనానికి కారణంగా ఉంది. ప్రపంచ చమురు వినియోగించే దేశాల్లో 3వస్థానంలో ఉన్న భారత్ 85శాతం చమురు దిగుమతిగా ఉంది. చమురే కాకుండా ఫార్మా, టెక్నాలజీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు అవసరమైన ముడిసరుకులు, వంటనూనెలు, ఆహార ధాన్యాలు, పప్పులు, లోపాలను భారతదేశం దిగుమతి చేసుకుంటున్నది. ఈ దిగుమతులకు చెల్లింపులు డాలర్లలోనే జరపాలి. రూపాయి విలువ తగ్గిన ప్రతిసారి దిగుమతుల కోసం చెల్లించాల్సిన మొత్తం పెరుగుతూ ఉంటుంది. రూపాయి విలువ పడిపోవటం వల్ల దిగుమతి అయ్యే అన్ని వస్తువుల ధరలుపెరుగుతాయి. ధరల పెరుగుదల భారం ప్రజలపైనే పడుతుంది. డీజిల్ ధరలుపెరిగితే, రవాణా చార్జీలు పెరిగి ఉప్పు, పప్పు, ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయి. అంతేకాకుండా ప్రయాణఖర్చులు, ఆటోచార్జీలు, బట్టలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫోన్లు, టీవీలు, ల్యాప్టాపుల, వాహనాల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారుతుంది. రూపాయి పతనం ఫలితంగా బడ్జెట్ లెక్కలు, అంచనాలు మారిపోతాయి. విదేశాలకు ఎగుమతిచేసే వారికి మాత్రం ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ దేశాలపై ఏదేశ పెత్తనం ఉంటుందో, ఆదేశ కరెన్సీ ఆధిపత్యం చలాయిస్తుంది. 1947 దాకా ప్రపంచ ఆధిపత్యం బ్రిటన్ చేతుల్లో ఉంది. దాని ఫౌండ్ కరెన్సీ, ఇతర దేశాల కరెన్సీపై ఆధిపత్యం చలాయించింది. బ్రిటన్ బలహీనపడిన తర్వాత అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తూ, తన డాలర్ కరెన్సీ ఆధిపత్యాన్ని ఇతర దేశాలపై నెలకొల్పింది.చమురును డాలర్లలో చెల్లించాలనే ఒప్పందం కుదరటానికి ముందు అమెరికా కరెన్సీ విలువ ఆదేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడిపడి ఉంది. 1974లో సౌదీఅరేబియా తదితర దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయటంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రంగంలోకి దిగింది. సౌదీఅరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వబాండ్లలో మదుపు చేయాలని, దానికిబదులుగాసైనిక, ఆర్థికసహాయం అందిస్తామని ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంద్వారా సౌదీ అరేబియాను తనవ్యూహంలో అమెరికా ఇరికించింది.అప్పటి



నుండి చమురు ఉత్పత్తిదేశాల్లో డాలర్లలోనే చమురువిక్రయం కొనసాగింది. ముడిచమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలరు ప్రాధాన్యత బాగాపెరిగింది. ముడి చమురుకు అన్నిదేశాలు డాలర్లలో చెల్లించాల్సి వచ్చింది. ఫలితంగా ప్రపంచవాణిజ్యంలో డాలర్ ప్రాచుర్యం పొందింది. అంతర్జాతీయ మార్కెట్లో వస్తువులఅమ్మకాలు, కొనుగోళ్లు డాలర్లలోనే కొనసాగటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికాకు ఆధిపత్యం ఏర్పడింది.డాలర్ గిరాకీవల్ల ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దానివిలువ బాగా పెరిగింది. అందరికీ డాలర్లు అవసరంకాబట్టి, దానినే తన ఆయుధంగా వాడుకునేందుకు అమెరికాకు అవకాశం ఏర్పడింది. ఉక్రెయిన్‌తో యుద్ధంవలన రష్యా మీద ఆర్థిక ఆంక్షలు విధించటం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురుతిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తేవాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతంఏర్పడుతుంది. పెట్టుబడులు ఆగిపోతాయి. డాలర్ కారకంలో ఆయాదేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీరుణాలపై అసలు,వడ్డీల చెల్లింపులు మోయలేని భారంగామారుతుంది. ఆయాదేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమదేశాల బ్యాంకుల్లో భద్రపర్చటం జరుగుతుంది. అందువల్ల అమెరికా తనకు నచ్చినదేశానికి కావాల్సినంత మేర డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు, నచ్చనప్పుడు ఆదేశపు బ్యాంకు ఎకౌంట్లను స్తంభింప చేసి డాలర్ల కొరత సృష్టించవచ్చు. ప్రస్తుతం మూడవ వంతు ప్రపంచదేశాలు అమెరికా నుండి ఇటువంటి సమస్యలనే ఎదుర్కొంటున్నాయి. ఇతరదేశాల మెడలువంచి అవి తన పెత్తనానికి లోబడి ఉండేలా చేయటానికి కూడా డాలర్ పెత్తనంఅమెరికాకు తోడ్పడుతుంది. అమెరికాకుఆయా దేశాలుచేసే ఎగుమతులు కుదించుకుపోతే, ఆదేశాల దగ్గర ఉన్న డాలర్‌నిల్వలు తరిగిపోతాయి.ఫలితంగా ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవిడాలర్ ప్రమేయంలేని వ్యాపారం ద్వారా పొందవచ్చుకాని ఇప్పటికే ఆదేశాలు ఐఎమ్ఎఫ్ లేదాప్రపంచ బ్యాంకు దగ్గర పొందిన రుణాలు డాలర్లలోనే చెల్లించాల్సి ఉంది. అప్పుడు డాలర్ల అవసరం ఆదేశాలకు తప్పదు. ఆ విధంగా ఐ.ఎం.ఎఫ్ అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని మద్దతుగా ఉంది. అంతర్జాతీయ వాణిజ్యం డాలర్లలోనే సాగాలనే నిబంధన లేకపోతే చాలాదేశాలు తమ,తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్‌పై ఆధార పడటం అనేదితగ్గితే, అదిఅంతర్జాతీయ వాణిజ్యాన్నిసులభం చేస్తుంది. అది అమెరికాకు ఇష్టంఉండదు. వాణిజ్యంలో అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు బ్రెజిల్, రష్యా, చైనా,భారత్, దక్షిణాఫ్రికాదేశాలు బ్రిక్స్ దేశాల శాలకూటమిగా ఏర్పడ్డాయి. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ ఎమిరేట్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా 30 దేశాలు బ్రిక్స్‌లో చేరాలనే ఆలోచనచేస్తున్నాయి. ఐఎంఎఫ్‌కు ప్రత్యామ్నాయంగా ప్రత్యేకఆర్థికవ్యవస్థ దీని ఏర్పాటులక్ష్యం. అంతర్జాతీయ వాణిజ్యం ఆయాదేశాల కరెన్సీలలోనే జరగాలనే డిమాండును బ్రిక్ ఎందుకు తెచ్చింది. బ్రిక్స్ దేశాల జనాభా 310 కోట్లకుపైగా ఉంది. ఇదిప్రపంచ జనాభాలో 41శాతం, ప్రపంచ వ్యవసాయంలో 45 శాతం కలిగిఉన్నాయి. బ్రిక్స్ దేశాలు,తమ ద్వైయపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోని, సమానత్వంతో కూడిన, పరస్పర ప్రయోజనాల ఆధారంగా నిర్వహించుకుంటాయి. అంతర్జాతీయ బ్యాంకులకు దీటుగా ప్రత్యేక అభివృద్ధిబ్యాంకును నెలకొల్పేందుకు బ్రిక్స్ దేశాలు సన్నద్ధమోతున్నాయి. వీటి ప్రయోజనాలు వీటికి ఉన్నా, అమెరికా డాలర్‌ఆధిపత్యాన్ని అడ్డుకోగలిగితే ప్రపంచ వాణిజ్యంలో మార్పులు సంభవిస్తాయి.డాలర్‌ఆధిపత్యాన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఆదేశాల కరెన్సీలోనే చెల్లింపులు జరపాలని నిర్ణయించాయి.బ్రిక్స్‌వేదికగా సమరశంఖం పూరించాయి.పెట్రోలిం విక్రయంలో డాలరుకు సౌదీ అరేబియా స్వస్తిచెప్పటం బ్రిక్స్‌కు బలంచేకూరుతుంది. ఇక నుంచి డాలర్లతోపాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఈయు) యూరో, జపానీస్యెన్లలోను చెల్లింపులు స్వీకరిస్తామని చెప్పింది. వివిధదేశాల కేంద్రబ్యాంకులు కలసి ఉమ్మడికరెన్సీ వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి.ఆకరెన్సీ స్వభావం గురించి ఉమ్మడి అభిప్రాయం రావాల్సిఉంది.

## తెప్పోత్సవాన్ని జయప్రదం చేయండి: శిద్దా

చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త



కృష్ణ సాయి గ్రానైట్స్ ఆధ్వర్యంలో అగ్రహారంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో సోమవారం శ్రీవారి పుష్కరిణిలో జరిగే తెప్పోత్సవాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు కోరారు. ఆదివారం అగ్రహారంలోని దేవస్థానంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కృష్ణ సాయి గ్రానైట్స్ అధినేతలు శిద్దా హనుమంతరావు, శిద్దా భరత్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తమ సోదరులు దివంగత శిద్దా వెంకట్రావు ఆయన కుమారులు శిద్దా వెంకటేశ్వరరావు, హనుమంతరావు, సూర్య ప్రకాశ్ రావు లు ఆలయ జీర్ణోద్ధరణకు విశేష కృషి చేశారని తెలిపారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా ధనుర్మాస లో నెలరోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు ఉదయం ఆలయ పరిధిలో గోదా తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారని, సాయంత్రం 5 గంటలకు శ్రీవారి పుష్కరణిలో వైభవంగా తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎనిమిది గంటలకు స్వామివారి ఊంజల సేవ కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. తెప్పోత్సవం తోపాటు విద్యుత్ ప్రభ, కోలాటం, బృందావన భజన కార్యక్రమాలు, విద్యుత్ దీపాల అలంకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం కట్టుదిట్టమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చీమకుర్తి నుండి దేవస్థానం వరకు బస్సు సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ప్రజలు విరివిడిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణ సాయి గ్రానైట్స్ అధినేతలు శిద్దా హనుమంతరావు, శిద్దా భరత్, ఉదయ్, వాసవి గ్రానైట్ అధినేత శిద్దా పాండురంగారావు, హరిప్రియ గ్రానైట్స్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం, శిద్దా హనుమంతరావులు పాల్గొన్నారు.

## పశుఅభివృద్ధి రైతు అభివృద్ధికి గోకులం షెడ్లు దోహదపడతాయి

**- మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త





మండల కేంద్రమైన మార్కాపురంలోని దరిమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ గోకులం షెడ్లను ఆదివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మినీ గోకులం షెడ్లు మొత్తం రూ.2.30లక్షలతో నిర్మించడం జరిగిందని ఇవి పశు సంపద అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తద్వారా పాల ఉత్పత్తి పెరిగి రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. అనంతరం దరిమడుగు గ్రామంలో దరిమడుగు ప్రీమియర్ లీగ్ (డిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి గెలుపొందిన విజేతలకు ట్రోఫీని బహుకరించారు. శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఈ సందర్భంగా కొంతసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మనోవికాసానికి ఎంతో తోడ్పడతాయని తద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుం దని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్ ..

**- అభినందించిన జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ - కేసు మిస్టరీని వెల్లడించిన డిఎస్పి నాగరాజు**

మార్కాపురం రూరల్, జనవరి 12 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో స్థానిక సబ్‌డివిజన్ పోలీస్ కార్యాలయం నందు ఆదివారం డిఎస్పి యు నాగరాజు పర్యవేక్షణలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి యు నాగరాజు మాట్లాడుతూ 2025 జనవరి 9 సాయంత్రం సుమారు 6 నుంచి 6.30గంటల సమయంలో కోమటికుంట జంక్షన్ నుంచి జమ్మనపల్లి వెళ్ళే రోడ్డులో కోమటికుంటకు సుమారు 2కిలోమీటర్ల దూరంలో ఫిర్యాది అయిన ఈర్నపాటి సుబ్బలక్ష్మమ్మ మనువరాలు అయిన ఏడుమల్ల రాధ ఇద్దరూ తన యొక్క ఏపి39ఎంబి1848 నంబరుగల స్కూటీ మీద కె కొత్తపల్లి గ్రామం నుంచి మార్కాపురం వస్తుండగా ఈర్నపాటి పెద్ద వెంకటేశ్వర్లు, చిన్న రమణయ్యల పోద్బలంతో ఈర్నపాటి చిన్న వెంకటేశ్వర్లు వెంకట రమణయ్య యొక్క టిప్పర్ లారీ నెంబరు ఏపి39డిజే9549తో వారిని చంపాలనే ఉద్దేశ్యంతో స్కూటీ వెనుకవైపు నుంచి ఢీకొట్టగా ఫిర్యాదీ మనుమరాలు రాధ రోడ్డుపై పడి చనిపోగా, సుబ్బలక్ష్మమ్మ చనిపోకుండా కదలికలు చేస్తుండటంతో చిన్న వెంకటేశ్వర్లు టిప్పర్



దిగి కర్ర తీసుకుని ఆమెపై హత్యప్రయత్నం చేయబోగా అప్పటికే జనాలు అక్కడికి చేరుకోవడంతో అక్కడినుంచి పారిపోయాడని వారిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో హత్యానేరం కాబడింది. జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదేశాలమేరకు మార్కాపురం డిఎస్పి యు నాగరాజు పర్యవేక్షణలో సిఐ పి సుబ్బారావు, రూరల్ ఎస్ఐ అంకమరావు తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి గాలిస్తుండగా 2025 జనవరి 12 ఆదివారం మధ్యాహ్నం ముద్దాయిలైన ఈర్నపాటి చిన్న వెంకటేశ్వర్లు, ఈర్నపాటి వెంకట రమణలను సిఐ సుబ్బారావు అదుపులోకి తీసుకొని విచారించగా పెద్ద వెంకటేశ్వర్లు తన ఇద్దరి తమ్ముళ్ళతో కలిసి ఎలాగైనా ఫిర్యాది సుబ్బలక్ష్మమ్మను చంపాలని కుట్రపన్ని టిప్పర్‌తో గుద్దినట్లు మనువరాలు రాధాను హత్యచేసినట్లు ఒప్పుకోగా వారిలో చిన్న వెంకటేశ్వర్లు, వెంకటరమణలను మధ్యాహ్నం 2.15 గంటలకు అరెష్టు చేసినట్లు తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉందన్నారు. కేసు పూర్వపరాలు ఇలా ఉన్నాయి. ఈ కేసులో ఫిర్యాది అయిన ఈర్నపాటి సుబ్బలక్ష్మమ్మ సుమారు 30సంవత్సరాల క్రితం మార్కాపురం మండలం కె కొత్తపల్లె గ్రామానికి చెందిన ఈ కేసులో పరారీ లో ఉన్న మూడవ ముద్దాయి అయిన ఈర్నపాటి పెద్ద వెంకటేశ్వర్లుతో వివాహం అయినట్లు సుమారు 20సంవత్సరాల క్రితం అదేగ్రామానికి చెందిన వ్యక్తితో తనభార్య ఫిర్యాదిదారు చనువుగా ఉంటున్నదని అనుమానంతో మరో ఇద్దరితో కలిసి గొడ్డళ్ళతో నరికి చంపిన కేసులో జైలుకు వెళ్ళ డం జరిగింది. జైలు శిక్ష అనుభవించి ఇటీవల 2019లో జైలు నుండి బయటకు వచ్చినట్లు ఆ తర్వాత కూడా ఫిర్యాది పద్ధతి మార్చుకోకుండా ఉన్నట్లు అనుమానంతో తమ పరువు పోతుందనే కారణం, ఆస్థి విషయంలో కూడా గొడబ పడుతూ కేసులు పెట్టి వారిని ఇబ్బందులు పెడుతున్నదని భావించి చంపాలనే నేర పూరితమైన కుట్రపన్ని, ఆ కుట్రలో భాగంగా టిప్పర్‌తో స్కూటీని గుద్ది చంపారని తెలిపారు. హత్యకేసులో త్వరితగతిన పురోగతి చూపించి, హత్య జరిగిన రెండోరోజే ముద్దాయిలను అరెష్టు చేయటంలో ప్రతిభ కనబరచిన మార్కాపురం సబ్ డివిజనల్ పోలీషనల్ పోలీస్ అధికారి యు నాగరాజు, సిఐ పి సుబ్బారావు, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై అంక మరావు, సిబ్బందిలను జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ అభినందనలు తెలిపారని పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

ఒంగోలు, ప్రభాతవార్త











జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రులు బాలినేని శ్రీని వాసరెడ్డి, శిద్దా రాఘవరావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వ్యవసాయాధారితమైన మన దేశంలో దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖసంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్యభగవా నుడు మకర రాశిలోకి ప్రవేశించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలకు శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నింటిలో పెద్ద పండుగ సం క్రాంతి పండుగ అన్నారు. జిల్లా ప్రజలు భోగిమంటలతో, మగ్గులతో, ఆటపాటలతో సంక్రాంతి పండుగను ఎంతో ఆనందంగా జరుపుకోవాలని మీకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## గోపూజ గోడపత్రిక ఆవిష్కరణ

ఒంగోలు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త



మామిడిపాలెం వేణుగోపాల స్వామి దేవస్థానంలో కనుమ రోజున గోపూజకు సంబంధించి గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కనుమ రోజున ఉదయం 10 గంటలకు ఆలయంలో గోపూజ జరుగుతుందని, ప్రజలంతా పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# పల్లెకు పండుగ కళ వచ్చేసింది

**- ఎటు చూసిన సంక్రాంతి సందడి**

ఒంగోలు, ప్రభాతవార్త



పల్లెకు పడుగ కళ వచ్చేసింది. ఈసారి బోగికి ముందు శని, ఆదివారాలు సెలవు కలిసిరావడంతో రెండు రోజుల ముందే సందడి ఆరంభమైంది. ప్రజల రాకపోకలు ప్రారంభం కావడంతో సంక్రాంతి పండుగ ఒక కళల వేడుకగా పల్లె నిలుస్తోంది. అందులో ప్రధానంగా సంక్రాంతి పండుగ సెలవులు ఇవ్వడం, ఉద్యోగులకు రెండు రోజుల ముందు సెలవులు కలిసి రావడంతో మరింత సందడిగా మారింది. పట్టణాల్లో వస్త్ర దుకాణాలు, మార్కెట్ కళకళలాడుతున్నాయి. ఆన్‌లైన్ వ్యాపారాలు జోరందుకున్నా వస్త్ర దుకాణాలు కొనుగోలు దారులతో కళకళలాడుతున్నాయి. ఈ పండుగ సీజన్‌లో కోట్లాది రూపాయలు వ్యాపారం సాగుతుంది. వేర్వే రు ప్రాంతాల నుంచి వలసలు వచ్చిన వారంతా పట్టణాల్లో ప్రధాన కూడలి వద్ద ఆఫర్లు అంటూ బురిడి కొడుతున్నారు. సంక్రాంతి పండుగకు తప్పనిసరిగా కొత్త దుస్తులు ధరించడం ఆనవాయితీ. దీంతో చిన్నారుల నుంచి పెద్దలు వరకు దుస్తులు కొనుగోలు చేయడం వ్యాపారాలు ముమ్మరంగా సాగుతు న్నాయి. అందులో ఈ ఏడాది రైతులు విక్రయించడంతో డబ్బులు సకాలంలో జమ అవడంతో అన్నదాతలు కొనుగోలుకు మరింత ఉత్సాహం చూపుతున్నారు. పెద్దలను స్మరించుకుంటూ కొత్త దుస్తులు చూపించడం ఆనవాయితీ. మొత్తం పైన మార్కెటంతా బిజీబిజీగా సాగుతుంది. పలు గ్రామాలకు ప్రజలు వస్తుండటంతో బస్సులు, రైళ్లు ఇలా అన్ని ప్రాంతాలు జనసంద్రంగా సందడిగా కనిపిస్తుంది. వలసలు వెళ్ళిన వారు తిరిగి సొంతూర్లకు చేరుతు న్నారు. బస్సులు, రైళ్లు అన్ని రద్దీగా మారాయి. అందరూ ఒకే సారి చేరుతుండటంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ఏలాగైనా పల్లెకు పోవాల్సిందే, పండుగ చేయాల్సిందే అంటూ నగరానికి వెళ్ళిన వారంతా పల్లెబాట పడుతున్నారు. గమ్యాన్ని చేరుకోవడానికి ప్రైవేటు బస్సు ఛార్జీలు భారం మోస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సుల ఛార్జీల బారం మోస్తున్నారు. ఆర్టీసీ బస్సులు రేట్లు పెంచనప్పటికి సరిపడినన్ని బస్సులు లేకపోవడంతో ప్రైవేటు బస్సులదే పెత్తనంగా మారింది. హైదరాబాద్, బెంగు ళూరు, చెన్నై, వైజాగ్, సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండుగను నిర్వహించుకునేందుకు సొంతూరు చేరుకుంటున్నారు. దీంతో బస్టాండ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ప్రైవేటు బస్సుల దోపిడికి పాల్పడుతున్న తప్పనిసరి పరిస్థితుల్లో కొనసాగిస్తామంటున్నారు. సంక్రాంతి పండుగకు చేరుకుని కుటుంబాలతో, తోటి బంధువులతో కలిసిమెలిసి సందడి చేసుకుని తిరిగి బ్రతుకుజీవుడా అంటూ వలస వెళ్ళిపోతున్న వారే జిల్లాల్లో అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సు ఛార్జీలు భారం మోస్తున్నారు. ఆర్టీసీ బస్సులు రేట్లు పెంచనప్పటికి సరిపడినన్ని లేకపోవడంతో ప్రైవేటు బస్సులదే పెత్తనంగా మారింది. ప్రైవేటు బస్సులు దోపిడికి పాల్పడుతున్న తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. ఏడాది పాటు నగరాల్లో శ్రమించి అక్కడ మకాం వేసుకున్న వారంతా ఒక్కసారిగా రావడంతో అన్ని వాహనాలు రద్దీగా ఉంటున్నాయి. ఎప్పుడు బయలుదేరుతామో కాంట్రాక్టర్లు ఎప్పుడు కూలి చెల్లిస్తారో తెలియక ముందుగా రైళ్లల్లో రిజర్వేషన్ చేసుకోలేమని, అందుచేత ఏడాది పనులు చేసుకుని సంపాదించిన సొమ్ముతోనే అదనపు ఛార్జీల భారమైన తప్పదని వలస వెళ్ళిన వారు అంటున్నారు. రైళ్లలో అయితే కిక్కిరిసి ప్రయాణం చేస్తూ కొందరు గమ్యానికి చేరుతున్నారు. పల్లెలు కళకళలాడుతున్నాయి. మొత్తంగా భోగి పండుగైన అప్పుడే పల్లెలు, పట్టణాలు పండుగ శోభను సంతరించు కుంటున్నాయి. స్కూళ్లు, కళాశాలలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవులు కావడంతో పండుగ హడావుడి అన్ని చోట్ల కనిపిస్తుంది. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఎవరికి వారుగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పిల్లలంతా ఆటలలో నిమగ్నం కాగా పెద్దలంతా పనులు చక్కబాట్లతో బిజీబిజీగా మారిపోయారు. మార్కెట్లన్నీ కళకళలాడుతున్నాయి. పండుగ వేళ అన్ని రకాల షాపుల్లో కూడా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. షాపింగ్ మాల్‌తో పాటు వస్త్ర దుకాణాలు, రెడీమేడి షాపులు, ఫ్యాషన్ వస్త్ర విక్రయాలు అన్ని రద్దీగా కనిపిస్తున్నాయి. వ్యాపార సముదాయాలతో పాటు మార్కెట్లకు సంక్రాంతి శోభ వచ్చింది. రోడ్లన్నీ రద్దీగా మారిపోయాయి. ఒక్క సారిగా ట్రాఫిక్ విపరీతంగా పెరిగి పోయింది. ఈ ఏడాది సంక్రాంతి పండుగనుఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. గ్రామాల్లో, పట్టణాల్లో సంక్రాంతికి శోభను హరిదాసులు గండిరెద్దుల వారు, చెంచులు, బుడగజంగాలు, డప్పు వాయిద్య కళాకారులు తీసుకువచ్చి హడావుడి చేస్తున్నారు. ఎవరికి ఎవరు తోచిన విధంగా వారు ధానధర్మాలను చేస్తున్నారు. ఇలా రకరకాల జానపథ కళాకారులు గ్రామాలకు, పట్టణాలకు వచ్చి ఆడుతూ పాడుతూ సంక్రాంతికి మరింత వన్నె తెస్తున్నారు. ఇదే సమయంలో వరుసగా కొత్త సినిమాలు విడుదల కావడంతో పండుగకు వినోదం తోడవుతుంది. టిక్కెట్ల కోసం థియేటర్ల చుట్టు జనం ప్రదక్షిణలు చేస్తున్నారు. పండుగ రోజు ఇంటిల్లి పాది సినిమాలను తిలకించేందుకు టిక్కెట్లను అడ్వాన్స్ బుకింగ్ చేసుకుంటున్నారు. స్వస్థలాలకు వచ్చిన వారు గ్రామాల్లోని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలసి సందడి చేస్తున్నారు. కొందరు ఆర్టీసీ, రైళ్లల్లో, ప్రైవేటు బస్సుల్లో రాగా సొంత వాహనాలు ఉన్న వారు తమ ప్రయాణాల కోసం వాటిని వినియోగిస్తున్నారు. మొత్తం మీద చూస్తే జిల్లాలో ఎక్కడ చూసిన సంక్రాంతి సందడే కనిపిస్తుంది.

## తాగునీటి కోసం రోడ్డు ఎక్కిన బయన్నగూడెం గిరిజనులు

**- చిన్నదోర్నాల వద్ద మార్కాపురం - దోర్నాల రోడ్డుపై ఖాళీ బిందెలతో బైఠాయింపు**

పెద్దదోర్నాల, జనవరి 12, ప్రభాతవార్త

పెద్దదోర్నాల మండలం చిన్నదోర్నాల పంచాయతీ బయన్నగూడెం గిరిజనులు ఆదివారం ఉదయం చిన్న దోర్నాల వద్ద మార్కాపురం- దోర్నాల రహదారిలో తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి బైటాయింపు చేసి ధర్నా చేశారు. గత పది రోజులుగా తాగడానికి గుక్కెడు నీళ్ల లేవని అధికారులకు విన్నవించిన ఫలితం లేదని, దీంతో ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. దీంతో అధిక



సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్సై వి.మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడారు. రోజులు తరబడి నీళ్ల లేక అవస్థలు పడుతున్నామని, చేసేది లేక తమసమస్య ధర్నా రూపంలో అధికారులకు తెలియ పరచుకోవడానికి ధర్నా చేస్తున్నామన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకూడదని ఎస్సై చొరువ తీసుకొని అధికారులతో మాట్లాడి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటా మని ఉన్నతాధికారులు తెలపడంతో ఆందోళనకారులు ధర్నా విరమిం చారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం తొలగి పోయింది.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త



వ్యవసాయంతో పాటు పడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కనిగిరి మండలం చిన్న ఇర్లపాడులో అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గోకులం షెడ్ ప్రారంభించారు. గోవుల సంరక్షణ నిమిత్తం గోకులాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం హర్షించే విషయం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిధులు దుర్వినియోగానికి పాల్పడి, పాడి పరిశ్రమను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతులకు గోకులాలు నిర్మించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పీడీ జోసెఫ్, ఎంపీడీఓ హనుమంతరావు, ఏపీవో జహంగీర్ భాష, ఇతర అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుమంజన

చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త





చీమకుర్తి కాండూరి వారి అగ్రహారంలో వేంచేసి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవ తిరుమంజనం సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఆలయంలో డిసెంబర్ 16 నుండి ఈ నెల 14 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహోత్సహం సందర్భంగా ఆదివారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు,శ్రీమతి శిద్దా లక్ష్మీపద్మావతి దంపతులు ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్థపన తిరుమంజన సేవ, ప్రత్యేక పూల అలంకారాలు,శ్రీ గోదాదేవి వ్రత మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు,వంశపారంపర్య ధర్మ కర్తలు కాండురి రవి మరియు ప్రవచన చార్యులు శ్రీమాన్ రామానుజాచార్యులు,అర్చక స్వాములు శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు ఆలయంలో వెంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరా చార్యులు,ప్రవచన కర్త పంచాంగం రామానుజా చార్యులు,శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు,విష్వక్షేణ ఆరాధన,తోమాల సేవ,సహస్ర నామార్చన, తిరుప్పావై సేవా కాలం,పాశురం సమర్పణ శిద్దా రాఘవరావు దంపతులు అత్యం త అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు,తీర్థప్రసాదాలు, స్వామివారి శేష వస్త్రాలు అందజేసారు. ఆలయ జీర్ణోద్ధరణ ప్రధాన కైంకర్య పోషకులు శ్రీమతి శిద్దా హైమావతి గారు, శిద్దా వెంకటేశ్వరావు దంపతులు శిద్దా హనుమంతరావు, దంపతులు,శిద్దా సూర్య ప్రకాశ రావు దంపతులు,శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా భరత్ దంపతులు,కొప్పరావురి ఉదయ్,శిద్దా సురేష్, శిద్దా బాలాజీ, శిద్దా వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.మారం వెంకా రెడ్డి,బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, కోట బాలకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు భక్తులకు తీర్థసాదాలు అందించారు.

## ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త


పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి సోమవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుంటారు. 6 గంటలకు మినీస్టేడియంలో సంక్రాంతి సందర్భంగా శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగే కొండవీటి జ్యోతిర్మయి అన్నమాచార్య సంకీర్తన కార్యక్రమంలో పాల్గొంటారు.

# స్వామి వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకం

**- మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా**

ఒంగోలు, ప్రభాతవార్త





స్వామి వివేకానంద బోధనల నుంచి స్ఫూర్తి పొందాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాలతో కలిసి ఆయన పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించిన విజన్ డాక్యుమెంట్లో కూడా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారయ్యేలాగా ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఎంచుకున్న రంగాలలో యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి పిలుపునిచ్చారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ భారతీయ విలువలను ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి వివేకానంద అని కొనియాడారు. మేయర్ మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనలో వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జనాభాలో 40శాతం యువత ఉన్నట్లు చెప్పారు. యువశక్తిని వినియోగించుకుని జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. ఇటీవల తాను రూపొందించిన విజన్ డాక్యుమెంటులో కూడా ఈ కోణంలో ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. యువజన దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలు అయిన వారికి అతిథులు ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కమీషనర్ వెంకటేశ్వరరావు, నెహ్రూ యువకేంద్రం అధికారి కమల్ సా, జిల్లా యువజన సంక్షేమ శాఖ- స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోడిపందాలు వేస్తే కఠిన చర్యలు



**తాళ్లూరు, జనవరి 12, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా, సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ఎస్.మల్లికార్జునరావు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకోవాలని, పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ రోజులలో కోడి పందేలు జరిగే వీలున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జునరావు మాట్లాడుతూ సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణం పెంపొందిస్తాయన్నారు. ఎవరైనా కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయంలో పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## మద్దిపాడు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**– ఎస్సై బి.శివరామయ్య**



**మద్దిపాడు, జనవరి 12, ప్రభాతవార్త**
మండల ప్రజలందరూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని పోలీసు శాఖ తరుపున ఎస్సై బి.శివరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు పలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఎస్సై శివరామయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్తూ ఉంటారు, అలాగే వెళ్లే గ్రామంలో విలువైన వస్తువులను ఇంట్లో ఉంచి వెళ్లరాదని, విలువైన బంగారు ఆభరణాలు డబ్బులు ఏమైనా ఉంటే వెంట తీసుకొని వెళ్లాలని ఆయన సూచించారు. ఇంటి పక్కన ఉన్న వాళ్లకి తెలియజేయాలని, బైక్స్ మీద వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం, కార్లు వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, తాగి వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, మండలంలో ఎక్కడైనా పేకాట ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు.

# దొడ్డవరంలో అక్రమ మద్యం పట్టివేత

**మద్దిపాడు, జనవరి 12, ప్రభాతవార్త**




మండలంలోని ఆయా గ్రామాలలో బెల్టు ద్వారా అక్రమ మద్యం అమ్మకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒక్కొక్క గ్రామంలో సుమారుగా నాలుగు ఐదు బెల్టు షాపులు నడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం రాత్రి దొడ్డవరం గ్రామంలో బొద్దాయి సెంటర్ వద్ద ఒక ఇంట్లో అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసు శాఖ అధికారులు ఇంటిని తనిఖీ చేయగా 48 మద్యం బాటిళ్లు పట్టుపడ్డాయి. దీనిపై ఎస్సై శివరామయ్య కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

# గోకులంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వెలిగండ్ల, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని గోకులం గ్రామంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, జార్జ్ మెమోరియల్ ట్రస్టు చైర్మన్, ఉపాధ్యాయులు తాతపూడి దేవసహాయం, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ పాతపూడి సురేష్‌బాబులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి నాని, గంజి రవీంద్రారెడ్డి పలువురు పాల్గొన్నారు.

## గ్రామంలో పారిశుధ్యం పనులను పర్యవేక్షించిన సర్పంచ్ రిబ్కా వెంకటరత్నం

**వెలిగండ్ల, జనవరి 12, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను పురస్కరించు కుని వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం గ్రామంలో పారిశుధ్యం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను శుభ్రం చేయించారు. గ్రామ ప్రజలందరూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని గ్రామం పరిశుభ్రంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం కోరారు. ఈ కార్యక్రమంలో గుడిపాడుపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కటికల అశోక్, గోన రమేష్, గోన షద్రక్, పల్లెపోగు నాని, శ్రీరామ్ నాగరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి సందర్భంగా దుప్పట్లు పంపిణీ

**పొన్నలూరు, జనవరి 12, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పొన్నలూరు వినాయక నగర్‌లో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏఎస్సై బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమైందని, ముఖ్యంగా యువత వివేకానందుని బాటలో ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పయనించాలని అన్నారు. అనంతరం వినాయక నగర్ యువత ఆధ్వర్యంలో 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదివర్తి చలపతిరావు, గుంటూరు శ్రీనివాసరావు, గడ్డం సురేష్‌బాబు, కోసూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియం భవనాలను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి





**బల్లికురవ, జనవరి 12, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ పరిధిలో రావినూతల క్రికెట్ స్టేడియం భవనాలను విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. రూ.98లక్షల నిధులతో పట్టణ ప్రాంతాలకు ధీటుగా ఈ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయటంలో గొట్టిపాటి తనదైన శైలిలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేశామని గొట్టిపాటి గుర్తు చేశారు. స్పోర్ట్స్ పాలసీని తీసుకుని వచ్చిన ఘనత కేవలం సీఎం చంద్రబాబుకు మాత్రమే దక్కిందని, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగిన క్రీడ నైపుణ్యాన్ని దేశానికి చాటి చెప్పేందుకు మహాకూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సినీ నటుడు రవిబాబు, పలువురు క్రీడాకారులు, పార్టీ నేతలు ఉన్నారు.

# చంద్రన్న పాలనలో చిరునవ్వుల సంక్రాంతి

**– కూటమిపాలనలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు**

**– సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు, జనవరి 12, ప్రభాతవార్త**
చంద్రన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిరునవ్వుల సంక్రాంతిని జరుపుకుంటున్నారని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరాజిమ్మాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకాంక్షించారు. ప్రజలందరూ తెలుగు దనాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో అద్భుతమైన ప్రారంభాలకు నాంది పలకాలని, ప్రతి కుటుంసబంలో ఆనందం, ప్రేమ వెల్లివిరియాలన్నారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. కష్టాలను దహించే భోగి మంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అంధమైన రంగువల్లులు, చిన్నారుల చిరునవ్వులు, పిండి వంటల గుమగుమలు, బంధుమిత్రుల సందళ్ళు, బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మకర సంక్రాంతిని ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతి ఇంటిని ఆనందంతో నింపాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని, ప్రజలు సిరి సంపదలతో తులతూగాలన్నారు. తెలుగు దనాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## గోకుల క్యాటిల్ షెడ్డును ప్రారంభించిన టీడీపి నేత శరత్‌బాబు

**సంతనూతలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామంలో ఆదివారం గోకుల క్యాటిల్ షెడ్డును టీడీపీ నాయకులు కూకట్ల శరత్‌బాబు ప్రారంభించారు. 90శాతం సబ్సిడీతోఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ పథకం కింద లబ్దిదారుడు దీనిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు కాకర్ల చలపతిరావు, ఉపాధ్యక్షులు వెంకటేవర్రావు, టీడీపీ నాయకులు ఎస్.హరినాథ బాబు, కొంగల రాజా, ఫీల్డ్ అసిస్టెంట్ మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీ కొట్టిన ప్రవేట్ ట్రావెల్స్ బస్సు

**– ఐదుగురికి స్వల్ప గాయాలు – తృటిలో తప్పిన ప్రమాదం**






**సింగరాయకొండ, జనవరి 12, ప్రభాతవార్త**
16వ నెంబర్ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని వెనుక వస్తున్న ప్రవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టిన సంఘటన ఐదుగురికి స్వల్ప గాయాలైన సంఘటన మండలం పరిధిలోని పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని జి.వి.ఆర్ ఫ్యాక్టరీ వద్ద గల ఫ్లై ఓవర్‌పై ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు తిరుపతి ముందు వెళుతున్న లారీని ఢీ కొట్టింది. ఈ బస్సులో ప్రయాణిస్తున్న 20 మందిలో ఐదుగురుకు మాత్రమే స్వల్ప గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. వీరిని 108 సహాయంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై బి.మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పాడి రైతులు అభివృద్ధే లక్ష్యం

**– రాష్ట్ర మారిటైమ్ బోర్డు కార్పోరేషన్ ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ**

**సింగరాయకొండ, జనవరి 12, ప్రభాతవార్త**



గ్రామీణప్రాంతాలలో పాడిపరిశ్రమ అభివృద్ధికూటమి ప్రభుత్వం లక్ష్యమని ,గోకులాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మారిటైమ్‌కార్పోరేషన్ ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య)పిలుపు ఇచ్చారు. శనివారంకొండపి నియోజకవర్గం సింగరాయ కొండ మండలంలో ఆయన జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గో కులాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళా సాధికారితతో పాటు స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఆయన హితవు చెప్పారు. పాత సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో అయ్యప్పనగర్ ,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల సమీపంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను దామచర్ల సత్యనారాయణ ప్రారంభించారు.ఆయన వెంట మండల అభివృద్ధి అధికారిజయమణి,వెలుగు, ఉపాధి హామీ పథకం అమలుసిబ్బంది ఎస్‌డిఎభాగస్వామి తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి వారి మకర తోరణానికి ఘనంగా గ్రామోత్సవం వేడుకలు





**సంతనూతలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మకర తోరణానికి ఘనంగా గ్రామోత్సవ వేడుకలు జరిగాయి. చీరాల వాస్తవ్యులు చీమకుర్తి శ్రీనివాసరావు, వసంత దంపతులు కళ్యాణ శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి రూ.1,70,000 రూపాయలు విలువ చేసే మకర తోరణాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మొదట సంతనూతలపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి మకర తోరణానికి గ్రామోత్సవం వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పి.అజయ్ బాబు, వేద పండితులు పి.శేషవరప్రసాద్ చార్యులు, పి.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో దాత సీహెచ్ శ్రీనివాసరావు అందించిన మకర తోరణానికి సంప్రోక్షణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో దాత శ్రీనివాసరావు కుటుంబీకులు కారంశెట్టి లక్ష్మణరావు, అనంతపద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**గిద్దలూరు రూరల్, జనవరి 12 ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలో స్వామి వివేకానంద 163వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు పట్టణంలోని రామకృష్ణ ధ్యాన మందిరం అధ్యక్షులు పోలయ్య పూనూరు హనుమంతారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటంతో గ్రంధాలయం దగ్గర నుండి శోభాయాత్ర చేసి స్వామి వివేకానంద 163వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు తాలూకా వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ చిన్న పిల్లలు స్వామి వివేకానంద మాటలు విని పుస్తకాలు చదివి ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. అప్పుడే విద్యార్థుల జీవితంలో మార్పు జరుగుతుంది అన్నారు. అలాగే గుణ సంపద, జ్ఞాన సంపద, శీల సంపద స్వామి వివేకానందుని సుస్థిరమైన ఆస్తులన్నారు. ఆయన గుణాలను అలవరచుకొని ఎవరికి వారే లీడర్‌గా తయారు కావాలని కోరారు. స్వామి వివేకానంద చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అందులో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపాడు హైస్కూల్ విద్యార్థులు హరిణి, అనూజ భరతనాట్యం చేసి అలరించారు. పాల్గొన్న భక్తులకు విశ్రాంత సంచారనిగం లిమిటెడ్ అధికారి వెంగల్ రెడ్డి దంపతులు పాల్గొన్న భక్తులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎన్జీవో సంఘం అధ్యక్షులు గౌటిక రవీంద్రారెడ్డి, ఆర్ట్‌ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణ రెడ్డి, సంఘ సేవకులు అనసూయమ్మ, భవనం లక్ష్మీదేవీ, యువ ప్రగతి పథం అధ్యక్షులు ఫరూక్, వేరువేరు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గాయత్రి మాత, స్వామి వివేకానంద భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్పృహను గ్రామస్థాయికి తీసుకెళ్ళాలి

**– శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు రూరల్, జనవరి 12 ,ప్రభాతవార్త**
పర్యావరణ స్పృహను గ్రామస్థాయికి తీసుకెళ్ళాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచించారు. జనవిజ్ఞాన వేదిక ముద్రించిన 2025 సైన్స్ క్యాలెండర్‌నుఆయన ఆదివారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈరోజుల్లో సైన్స్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్న జనవిజ్ఞాన వేధిక కృషి అభినందనీయమన్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోయి భూగోళం భవిష్యత్తు పెద్ద ప్రమాదంలో పడుతున్న నేటి తరుణంలో పర్యావరణ స్పృహను సామాన్య ప్రజానీకంలో కల్పించే కర్తవ్యాలను జనవిజ్ఞాన వేధిక నిర్వహించడం అభినందనీయమన్నారు. నిబద్ధతో కార్యకర్తలు కలిగిన జనవిజ్ఞాన వేదిక గ్రామ గ్రామాన పర్యావరణ చైతన్యాన్ని నింపే కార్యక్రమాలను విరివిగా చేయాలని ఆయన కోరారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపారెడ్డి మాట్లాడుతూ భయం వలన మూఢ నమ్మకాలు ఏర్పడతాయని, మూఢ నమ్మకాల వలన మూఢభక్తి కలుగుతుందని, మూఢ భక్తి వలన మనిషి వివేక శూన్యుడు అవుతాడని, వివేక శూన్యమైన మనిషి మానసిక మానిసగా మారుతాడన్నారు. అనారోగ్యం ఉన్నచోట వైద్యంతో కూడిన శస్త్ర చికిత్స ఎంత అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేధిక నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా గోపూజ, మహానివేదన

**సీఎస్‌పురం, జనవరి 12, ప్రభాతవార్త**



మండలంలోని పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహానివేదన, గోపూజ కార్యక్రమం ఆదివారం అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం శ్రీ నారయాణస్వామి వారి మూలవిగ్రహమూర్తికి శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి వారి ఉత్సవ మూర్తులకు అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహజంచారు. అదేవిధంగా గోపూజా మందిరంలో గోపూజ నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగిలిని స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో ఎన్‌జీఆర్ నరసింహబాబు, కొమ్మినేని వెంకటరావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు


**– ఎస్సై వి.వేమన హెచ్చరిక**



**కొనకనమిట్ల(పొదిలి), జనవరి 12, ప్రభాతవార్త**
పొదిలిమండలంలోని సంక్రాంతి పండుగనుపురష్కరించుకుని గ్రామాల్లో కోడి పందాలు, పేకాట,జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వి.వేమన హెచ్చరించారు. కోడి పందాలు, జూదాలు నిర్వహించిన ఎవరైనా ప్రోత్సహించిన, సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు అయినా కబడ్డీ, కోకో,క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వేమన కోరారు.

## కోడిపందాలు, పేకాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**– మద్రిపూడి ఎస్సై రమేష్‌బాబు హెచ్చరిక**



**మద్రిపూడి, జనవరి 12, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా, సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై రమేష్‌బాబు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకోవాలని, పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ రోజులలో కోడి పందేలు జరిగే వీలున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణం పెంపొందిస్తాయన్నారు. ఎవరైనా కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చిన, జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయంలో పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగామారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## ప్రాణభిక్ష పెట్టే ఆరోగ్యశ్రీని ఈ ప్రభుత్వం చంపేసింది

**– యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**

# పేదవాళ్లకు కూటమి ప్రభుత్వం మరణాలను బహుమతిగా అందిస్తూంది

**యర్రగొండపాలెం,జనవరి12,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గకేంద్రంలోని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేదవాళ్లను కూటమి ప్రభుత్వం మరణాలను బహుమతిగా అందిస్తుందని,ప్రాణభిక్ష పెట్టే ఆరోగ్యశ్రీని ఈ ప్రభుత్వం చంపేసిందని ఆయన అన్నారు.పెద్దారవీడు మండంలోని పుచ్చకాయలపల్లెకు చెందిన మంగమూరి వెంకటచెన్నయ్య పల్నాడు జిల్లా నరసరావుపేటలో బేల్దారి పనులు చేసుకుంటుంన్నాడని,సంక్రాంతి పండుగకు స్వగ్రామానికి చేరేందుకు తన భార్య లక్ష్మిదేవి,కుమారుడు అభిచంద్‌లతో మోటారు బైక్ పై వస్తున్న సమయంలో వెలగలచెరువు వద్ద కారు ఢీ కొందని ఆయన వివరించారు.ఈ సంఘటనలో భార్య లక్ష్మిదేవి అక్కడికి అక్కడేమృతి చెందిందని,వెంకటచెన్నయ్య, అభిచంద్‌లకు త్రీవంగా గాయాలయ్యాని వివిధ వైద్యశాలల్లో ప్రాణప్రాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు.సకాలంలో అంబులెన్స్ స్పందిచకపోవడం వలన లక్ష్మిదేవి ప్రాణాలు కోల్పోతే, ఆరోగ్యశ్రీ కార్డుపై వైద్యశాలల్లో చికిత్స అందక కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక స్తోమతలేక గుంటూరు, మంగళగిరి,వినుకొండ వైద్యశాలల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిలో ఉన్నారన్నారు.మృతి చెందిన లక్ష్మిదేవి వినుకొండ వైద్యశాలలో పోస్టుమార్టం కోసం దయనీయంగా పడిఉందని ఆయన అన్నారు.పుల్లలచెరువు మండంలోని ముటుకుల గ్రామానికి చెందిన ఎసుబాబు బోన్‌మార్వో అనే అరుదైన వ్యాధితో బాదపడుతున్నాడని, ఆపరేషన్ చేయించుకునేందుకు ఆర్థిక స్తోమతలేక,ఆరోగ్యశ్రీ కార్డు చెల్లుబాటులోకి రాక చావుబ్రతుకులతో హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాలలో ఉన్నాడని సహాయం కోసం ఆయన కుటుంబ సభ్యులు కూటమినాయకుల వద్దకు వెళ్తే పచ్చకండువ కప్పుకుంటే అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి అనేక మంది ప్రాణాలు కాపాడారని,వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కుల,మత,వర్గ, పార్టీలకు అతీతంగా ఆరోగ్యశ్రీ సేవలు అందే విధంగా చేసి లక్షల మంది ప్రాణాలకు భోసా ఇచ్చారని ఆయన అన్నారు.తిరుపతిలో జరిగిన సంఘటనలో 6మంది మృతి చెందారని,ఆ సంఘటన మరువక ముందే రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు మృతి చెందితే ఇవి ప్రభుత్వ హత్యలు కాదని ఎలా సమర్ధించుకుంటారని ఆయన ప్రశ్నించారు.ఈ మరణాలకు సీఎం చంద్రబాబు,డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్, సకల శాఖలు నిర్వహిస్తున్న లోకేష్ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఒంగోలు మూర్తిరెడ్డి,యంపిపి దొంత కిరణ్‌గౌడ్,కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ అరుణబాబు తదితరులు పాల్గొన్నారు.



# నేడు తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**యర్రగొండపాలెం,జనవరి12,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం12వ తేదిన తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల పార్టి నాయకులు చేకూరి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానిక ముఖ్యఅతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పోటీలు నిర్వహించడం జరగుతుందని ఆయన తెలిపారు.పట్టణంలోని స్టేట్‌బ్యాకు సెంటర్‌లో ముగ్గులపోటీలు నిర్వాహించడం జరుగుతుందని,మొదటి బహుమతి 10,వేల రూపాయలు,ద్వితియ బహుమతి5,వేల రూపాయలు,తృతీయ బహుమతి3వేల రూపాయలు,మరియు 10మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా సీమంతపు వేడుకలు



**అద్దంకి , జనవరి 12 , ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో ఆదివారం రోటరీ డిస్ట్రిక్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి అధికారిక పర్యటనలో భాగంగా కోట శ్రీనివాసకుమార్ ఆర్థిక సౌజన్యంతో, ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక గల రామ సుశీల నిలయంలో 20మంది పేద గర్భిణీ స్త్రీలకు సాముహిత సీమంతపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ 3150 జిల్లా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ సింగరకొండ క్లబ్ వారు మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, చిరస్థాయిగా పేరుండే కార్యక్రమం కూడ చేపట్టాలని సూచించారు. కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఇప్పటి వరకు 9లక్షల రూపాయలు విలువ చేసే సేవా కార్యక్రమాలు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శరత్ చౌదరి దంపతులు, అధ్యక్షులు చప్పిడి వీరయ్య దంపతులు, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు దంపతులు, ఎ.జి. షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, వీరవల్లి సుబ్బారావు, చిన్ని మురళీ కృష్ణ, జ్యోతి చంద్రమౌళి, డాక్టర్ దేవపాలన, దివాకర్‌దత్తు, పి. ఉదయభాస్కర్, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, అళహరి హరి ప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, పువ్వాడ రామకోటేశ్వరరావు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, కొల్లా భవనేశ్వరి, ఎజిపి రమేష్‌బాబు, బాచిన పూర్ణచంద్రరరావు, నర్రా శ్రీలక్ష్మి, అద్దంకి లేవి ప్రసాద్, గురుశేఖర్ పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి పరామర్శ

**జె.పంగులూరు , జనవరి 12 ,ప్రభాతవార్త**
జె.పంగులూరు మండలం, రేణింగవరం గ్రామంలో అన్నెపరెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు అన్నెపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## మణికేశ్వరంలో రవికి ఘనసన్మానం



**అద్దంకి , జనవరి 12 , ప్రభాతవార్త**
మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన ఎస్.సి.కాలనీకి చెందిన కొత్త రవి యోగి వేమన విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్ర, ప్రభుత్వ పాలనా శాస్త్రంలో ఎడ్యుకేషన్ పాలసీస్ ఇన్ ఇండియా ఎ కేస్ స్టడీ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్ స్టూడెంట్స్ ఇన్ స్కూల్స్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశం పైన పరిశోధన పిహెచ్‌డి చేసి రెండు రోజుల క్రితం డాక్టరేట్ అందుకున్న రవికి గ్రామస్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా, దాసరి మోషే, మాద్యూస్, రామారావు, అబ్దుల్లా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ స్టేడియం భవనాలను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్





**కొరిశపాడు , జనవరి 12 , ప్రభాతవార్త**
మండలంలోని రావినూతల గ్రామంలో క్రికెట్ స్టేడియం భవనాలను అదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ 98లక్షలతో రావినూతల స్టేడియాన్ని అభివృద్ధి చేసి, పట్టణ ప్రాంత స్టేడియాలకు ధీటుగా చేస్తామని, రావినూతల క్రికెట్ స్టేడియం అభివృద్ధి - గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత క్రీడల అభివృద్ధికి పెద్ద పీట వేశామన్నారు. స్పోర్ట్స్ పాలసీని తీసుకుని వచ్చిన ఘనత కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రమే దక్కుతుం దని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంట ఆర్.ఎస్.సి.ఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు, టిడిపి నాయకులు సాధినేని మస్తాన్‌రావు, వీరాంజనేయులు, ఆర్.ఎస్.సి.ఏ కమిటీ సభ్యులు, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు పాల్గొన్నారు.

## రిటైర్డు లస్కర్ మృతి



**అద్దంకి , జనవరి 12 , ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని 16వ వార్డులో నివాసం వుంటున్న రిటైర్డు లస్కర్ అదివారం మృతిచెందారు. ఈయన స్వగ్రామం చినగంజాం మండలం, సంతరావూరులో సోమవారం ఉదయం 10గంటలకు భూస్థాపితకం కార్యక్రమం జరుగుతుందని, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే ఈయన మృతి పట్ల పలువురు రిటైర్డు, ఎన్ఎస్‌పి ఉద్యోగులు సంతాపం తెలియజేశారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఎస్సై అనూక్



**పొన్నలూరు, జనవరి 12, ప్రభాతవార్త**
సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పొన్నలూరు ఎస్సై కే.అనూక్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ వంటి క్రీడలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడికి అభినందనలు



**సంతమాగులూరు, జనవరి 12, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం వైఎస్సార్‌సీపీ పార్టీ నూతన అధ్యక్షుడిగా కుందుర్రు గ్రామానికి చెందిన ఊట్ల నాగేశ్వరరావు శనివారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన సందర్భంగా ఆదివారం మండలంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అభినందనలు తెలిపారు. మండల జడ్పీటీసీ సభ్యుడు అడవి శ్రీనివాసరావు, కైపు మహేష్‌రెడ్డి, యర్రం బ్రహ్మారెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి, దివికోట సుబ్బారావు, హోటల్ బుజ్జి, గుండపనేని అవినాష్, సన్నెబోయిన సురేంద్ర, సజ్జపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభాని, పావులూరి శివయ్య, గుర్రం కొండలు, గుర్రం వీరయ్య, మక్కెనవారిపాలెం యేసు, గుంజి రవి, బండి వెంకటరెడ్డి, కొల్లి వెంకటరావు, గురిజేపల్లి మల్లేష్, గంగుల ఏడుకొండలు, అడవిపాలెం సుబ్బారెడ్డి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మల్లెల వారి పుష్పాలంకరణ వేడుకలో దద్దాల మంజు భార్గవి



**హనుమంతునిపాడు, జనవరి 12, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం వేములపాడు పంచాయతీకి చెందిన మల్లెల గాంధీ, హెప్సీబా దంపతుల కుమార్తె మల్లెల అర్పిత పుష్పాలంకరణ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి ముఖ్య అతిధులుగా పాల్గొని చిన్నారి అర్పితకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ నారాయణ స్వామి సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ రాజు, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గుంటక రమణారెడ్డి, వైస్ సర్పంచ్ అండ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ చక్కా రామకృష్ణ, సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసరెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, మండల ఎస్సీ నాయకులు వేసుపోగు గురుప్రసాద్, కస్తాల బాలాజీ, బీసీ నాయకులు గుంటకల పెద్దన్న, కలికాయ నారాయణ, బూతపాటి దేవయ్య, మల్లెల వెలుగొండయ్య, మాలపాటి రామిరెడ్డి, రాయ వెంకటరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, గుంటగాని రామయ్య, నాగమణి, తిరుపతమ్మ, మౌలాలి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంతనాలమ్మ గుడిలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు





**పెద్దదోర్నాల, జనవరి 12, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం పెద్ద మంతనాల గిరిజన గూడెంలో వెలసిన మంతనాలమ్మ గుడిలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి గిరిజనులు, స్థానిక టీడీపీ నాయకులు మాగుంట రాఘవరెడ్డికి ఘన స్వాగతం పలికారు. మాగుంట రాఘవరెడ్డితో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ త్రిసభ్య కమిటీ మాజీ సభ్యుడు టీడీపీ పెద్దదోర్నాల మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి, టీడీపీ పెద్దదోర్నాల మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, బట్టు సుధాకర్‌రెడ్డి, బట్టు విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు మంత్రి భరోసా



**బల్లికురవ, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని అంబడిపూడి గ్రామంలో పల్లపు ఆంజనేయులు ఇల్లు ఇటీవలే అగ్ని ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి బాధితులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మల్లినీడి గోవిందరావు, సర్పంచ్ కుసుమకుమారి దద్దాల అంజయ్య ఈఈ మస్తాన్‌రావు, ఏఈ శ్రీనివాసరావు, మండలపు సుధాకరరావు, వీఆర్వో రవికుమార్, దద్దాల విజయ్ తదితరులు ఉన్నారు.

## అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శలు





**అద్దంకి, బల్లికురవ, జనవరి 12, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలో ఆదివారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సుడిగాలి పర్యటన చేశారు. కలవకూరు గ్రామంలో తన్నీరు ఏడుకొండలు క్యాన్సర్ వ్యాధితో ఇటీవలే మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగరకొండ గ్రామంలో కోట శ్రీరామచంద్రమూర్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీరామచంద్రమూర్తి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పట్టణ పరిధిలోని 1వ వార్డు, దామావారిపాలెంలో వేముల ప్రసన్నబాబు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ పరిధిలోని 7వ వార్డు నర్రావారిపాలెంలో నర్రా శివయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి శివయ్యను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 8వ వార్డు నర్రావారిపాలెంలో మాదాల రామాంజనేయులు గారి మాతృమూర్తి మాదాల శేషమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 8వ వార్డు నర్రావారిపాలెంలో పరిటాల ఆదినారాయణ తండ్రి హనుమంతరావు అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను, పరామర్శించారు. 16వవార్డు భాగ్యనగర్‌లో ఉపాధ్యాయులు తోట వెంకట నరసింహారావు అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## 13న 37వ జాతీయ స్థాయి బండలాగు ఎడ్లబల ప్రదర్శన

**మార్టూరు, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో ఈనెల 13న 37వ జాతీయ స్థాయి బండలాగు ఎడ్లబలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు యడ్ల యజమానులకు దాతలు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త గొట్టిపాటి భరత్, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీలు భోజన వసతి కల్పించనున్నారు. 13న పెద్దసైజు ఎడ్లబలప్రదర్శన విభాగంలో మొదటి బహుమతి రూ.1,50,116, రెండో బహుమతి రూ.1,00,116, మూడో బహుమతి రూ.60,116, నాల్గో బహుమతి రూ.36,116, ఐదు రూ.20,116, ఆరో బహుమతి రూ.15,116, 14న జూనియర్స్ ఎడ్లబలప్రదర్శన మొదటి బహుమతి రూ.70,116లు, రెండో బహుమతి రూ.45,116, మూడో బహుమతి రూ.31,116, నాల్గో బహుమతి రూ.21,116, ఐదో బహుమతి రూ.15,116, రూ.11,116, 15న సబ్ జూనియర్స్ ఎడ్లబలప్రదర్శన విభాగంలో మొదటి బహుమతి రూ.60,116, రెండో బహుమతి రూ.40,116, మూడో బహుమతి రూ.31,116, నాల్గో బహుమతి రూ.21,116, ఐదో బహుమతి రూ.15,116, ఆరో బహుమతి రూ.11,116, 16న సేద్యము విభాగంలో మొదటి బహుమతి రూ.50,116, రెండో బహుమతి రూ.31,116, మూడో బహుమతి రూ.25,116, నాల్గో బహుమతి రూ.21,116లు చొప్పున, ఐదో బహుమతి రూ.15,116, ఆరో బహుమతి రూ.10,116 ఇవ్వనున్నారు. 17న పాలపొళ్ళు విభాగంలో మొదటి బహుమతి రూ.15,116, రెండో బహుమతి రూ.12,116, మూడో బహుమతి రూ.10,116, నాల్గో బహుమతి రూ.8,116, ఐదో బహుమతి రూ.7,116,ఆరోబహుమతి రూ.5,116. వివరాలకు9642056695, 9963190190 సంప్రదించాలన్నారు.


## సిఈసిహెచ్ఈసి గ్రూపులను సిహెచ్ఇసి గ్రూపులుగా మార్చాలి

### - హెచ్‌జెఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు గోపీచంద్ ప్రకాష్



**రాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త**
ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో నూతన సబ్జెక్టు కాంబినేషన్ ద్వారా చరిత్ర సబ్జెక్టుకు ప్రాధాన్యత కల్పించే విధంగా సిఇసి, హెచ్ఇసి గ్రూపులను సిహెచ్ఈసి సబ్జెక్టు గ్రూపుగా మార్చాలని హిస్టరీ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (హెచ్‌జెఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు జి గోపిచంద్ ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతనలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌లకు శనివారం తమ అసోసియేషన్ నాయకులతో కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఇసి, హెచ్ఇసి గ్రూపులను కలిపి సిహెచ్ఈసి గ్రూప్ చేసి ఒక నూతన గ్రూపుగా ప్రవేశపెటాట్లని కోరారు. నానాటికి చరిత్ర కలిగిన సబ్జెక్టుకు తరిగిపోతున్న ప్రాధాన్యతను పెంచాలన్న ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధ్యాపకులందరూ ఒక అసోసియేషన్‌గా ఏర్పడినట్లు ఆయన తెలిపారు. కాబట్టి మా విన్నపాన్ని పరిశీలించి కార్యరూపం దాల్చేలా చూడాలని వారు కోరారు. సిహెచ్ఈసి అను ఒక నూతన గ్రూపును ప్రారంభించడం వలన ఆర్ట్స్ గ్రూపు చదివే విద్యార్థులకు బహుళ ప్రయోజనం చేకూరి త్వరగా ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఒక సబ్జెక్టు పెరిగినందు వలన మార్కులు అల్లోకేషన్ కూడా పెద్దగా మార్పులు చేయవలసిన అవసరం ఉండదన్నారు. ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ గ్రూపుకు మొత్తం మార్కుఉలు 500 సరిచేసుకోవచ్చన్నారు. ఇంటర్మీడియట్ బోర్డుకుగాని ప్రభుత్వానికి గాని ఎలాంటి అదనపు భారం పడిందని వారు తెలిపారు. ఉన్న సిబ్బంది ద్వారానే ఈ విధానాన్ని నడపవచ్చని అన్నారు. సిహెచ్ఇసి ప్రవేశపెట్టడం ఒక ప్రక్క యుపిఎస్సి, ఏపిపిఎస్సి మరియు ఇతర పోటీ పరీక్షలకు చిరిత్ర సబ్జెక్టు మరో ప్రక్క సిఎ బ్యాంకింగ్ జాబ్స్ మేనేజ్‌మెంట్ జాబ్స్ పరంగా కామర్స్ సబ్జెక్టు చదవడం వలన విద్యార్థులకు బహుల ప్రయోజనం చేకూరుతుందన్నారు. హెచ్ఇసి గ్రూపును కామినేషన్ సబ్జెక్టుగా కంప్యూటర్ లేదా టూరిజం లేదా జర్నలిజం వంటి సబ్జెక్టులను ప్రవేశపెట్టిన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడమే కాకుండా చరిత్ర సబ్జెక్టుకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కాబట్టి ఈ విషయంపై ప్రభుత్వం పరిశీలించి సిఇసిగ్రూపులను సిహెచ్ఇసి గ్రూపుగా మార్చాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఎంపి, ఎమ్మెల్యేలు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం హెచ్‌జేఎల్‌ఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఎంపి, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి రామ్మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు పి లాబాను తదితరులు పాల్గొన్నారు.

## గుంటిగంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమరప్పాడులో ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటిగంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పి.విజయలక్ష్మీ అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వరశర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ పక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జి.వాసుబాబు, చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఆర్ఏ కాటూరి ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.

### రామాపురం దళిత కాలనీలో నీటి సమస్య పరిష్కరించిన అధికారులు

**రాచర్ల, జనవరి 12, ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**



మండలంలోని దళిత కాలనీలో ఏర్పడ్డ మంచినీటి సమస్యను సంబంధిత అధికారులు ఆదివారం పరిష్కరించారు. దళిత కాలనీలో నీటి సమస్య పరిష్కరించండి అనే కథనం వార్తా పత్రికలో ప్రచురితం కాగా స్పందించిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి (ఆదివారం సెలవు దినం అయినప్పటికీ) ఆగమేఘాల మీద నీటి సమస్యను పరిష్కరించారు. పైప్‌లైన్ లోపాలను సవరించి నీటి సరఫరా చేయించారు. గ్రామంలో మరమ్మతులకు గురైన మోటారును కూడా త్వరలో బాగు చేయించి నీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. సమస్య వారి దృష్టికి వెళ్ళిన వెంటనే స్పందించి తమ నీటి సమస్యను పరిష్కరించిన ఎంపిడిఓ వెంకటరామిరెడ్డికి సంబంధిత అధికారులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### వై వీ భద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన అద్దంకి వైసీపీ నాయకులు



**అద్దంకి రూరల్ జనవరి 12, ప్రబాతవార్త**
వైసీపీ రాష్ట్ర నాయకులు , అద్దంకి వ్యవసాయమార్కెట్ కమిటి అద్యక్షులు వై వీ భద్రారెడ్డిని ఆదివారం అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి తో పాటు నియోజక వర్గంలోని వివిద హోదాలలో ఉన్న పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలశారు. భద్రారెడ్డి ని కలసిన వారిలో బాపట్ల జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి, వాణిజ్య విభాగ అద్యక్షులు గునుపూడి రగురామగుప్త,అద్దంకి పట్టణ పార్టీ కన్వినర్ కాకాని రాధాకృష్ణమూర్తి, అద్దంకి మండల పార్టీ కన్వినర్ గుజ్జుల జగన్మోహనరెడ్డి,సంతమాగులూరు మండల కన్వినర్ ఊట్ల నాగేశ్వరరావు, బల్లికురవ మండల కన్వినర్ దేవినేని కృష్ణబాబు, జె.పంగులూరు మండల కన్విసర్ రాపూరి శ్రీనివాసరావు, కొరిశపాడు మండల కన్వినర్ పాలపర్తి శ్రీధర (చిట్టి) లు ఉన్నారు,.

## పలువురికి ఆర్థిక సాయం అందజేసిన చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి



**హనుమంతునిపాడు, జనవరి 12, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్, మండల వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల వెలుగొండరెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాలలో పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. దాసరపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వైస్ సర్పంచ్ ఉస్తేల దేవసహాయంకు రూ.10వేలు కొండారెడ్డిపల్లెలో ఇటీవల మరణించిన ఉస్తేల వెలుగొండయ్య కుటుంబ సభ్యులకు రూ.10వేలు, మారెళ్ళ వారిపల్లెలో షుగర్‌తో డయాలసిస్‌తో బాధపడుతున్న దారా నాగరాజుని పరామర్శించి రూ.15వేలు, గాయమారిపల్లెలో ఇటీవల మరణించిన పాస్టర్ డేవిడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పెద్దగొల్లపల్లి గ్రామంలో జగనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు సేవ చేయాలనే తపనతో తన తాతగారైన చిట్యాల వెలుగొండరెడ్డి పేరు మీద ట్రస్టు నెలకొల్పడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఈ ట్రస్టు ద్వారా చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బలరాంరెడ్డి, గాయం ఈశ్వరమ్మ, మండల అధ్యక్షుడు ఎక్కంటి శ్రీనివాసరెడ్డి, భవనం కృష్ణారెడ్డి, గురు ప్రసాద్, ఆదినారాయణరెడ్డి, నారాయణస్వామి, చిట్యాల నాగార్జునరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిన్న, రాజు, పల్లప్రోలు శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఆళ్ళ శివ, రాఘవరెడ్డి, నరేందర్‌రెడ్డి, కోలా గురవయ్య, నారాయణ, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, బాలాజీ, దేవిరెడ్డి శంకర్, ఇతర నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన టీడీపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్



**హనుమంతునిపాడు, జనవరి 12,ప్రభాతవార్త**
తెలుగు ప్రజల అత్యంత సంప్రదాయ బద్ధమైన భోగి, సంక్రాంతి పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సహాలతో జరుపుకోవాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాల భోగి పండుగ సంబరాలు పంచె సంక్రాంతి పండుగ.. రైతులకు ఇష్టమైన కనుమ పండుగలను ప్రజలు సంస్కృతి, సంప్రదాయాల నడుమ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ప్రముఖపాత్ర




**చిన్నగంజాం, జనవరి 12, ప్రభాతవార్త**
రేపటి పౌరుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖపాత్ర పోషించే ఎన్‌సీసీ నందు హైస్కూల్ స్థాయి విద్యార్థులకు అందించే ఏ సర్టిఫికేట్లకై మండలంలోని చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 29 బాలురు, 19 బాలికలు ఎన్‌సీసీ క్యాడెట్లు సమగ్ర పరిక్షకై చీరాలలోని ఎన్‌ఆర్‌అండ్‌పీఎం హైస్కూల్ నందు జనవరి 11శనివారం ప్రాక్టికల్ ఎగ్జామ్, జనవరి 12 ఆదివారం థియరీ ఎగ్జామ్‌కి హాజరైన హైస్కూల్ విద్యార్థులను ఎన్‌సీసీ అధికారి సీహెచ్ సుబ్బారావు అభినందించి అందరికి మెరుగైన ఫలితాలు వస్తాయని ఆకాంక్షించారు. పూర్వ ఎన్‌సీసీ అధికారి ఎస్.నరసింహారావు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీడీపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, జనవరి 12, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కూటగుండ్ల ఎస్సీ కాలనీలో కనిగిరి నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం గ్రామ టీడీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి హాజరై క్రికెట్ టోర్నమెంట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజమని అన్నారు. ఎవరు ఓడిన గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటగుంట్ల టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్యామల పుల్లారెడ్డి,తెలుగుదేశం నాయకులు, గాయంరామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి, రగద్దుల్ రెడ్డి, బులిరెడ్డి, గంగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వేసపోగు ప్రతాప్ ప్రభాకర్, జనసేన నాయకులు చంద్ర, ఎస్సీపాలెం తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**



దర్శి ప్రజలకు, దర్శి నియోజకవర్గ ప్రజలకు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదనాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో అద్భుతమైన ప్రారంభాలకు నాది పలకాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రేమ వెల్లివిరియాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికి, దర్శి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని డాక్టర్ లక్ష్మీ ఆకాంక్షించారు.

## నేడు దర్శిలో కళాంజలి ఈవెంట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**



దర్శిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కళాంజలి ఈవెంట్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 13వ తేదీ సోమవారం రాత్రి 6గంటలకు మన దర్శిలో సంక్రాంతి సంబరాలు నిర్వహించుచున్నారు. కావున దర్శి పట్టణంలో ఉన్నటువంటి ప్రజలందరూ పాల్గొని ప్రయోజనం చేయాల్సిందిగా కార్యనిర్వాహకులు కళాంజలి ఈవెంట్ అధినేత దిడ్ల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కరెంటు షాక్ తగిలి పాపకు గాయాలు

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ పరిధిలోని దర్శి మున్సిపాలిటీలోని సందువారిపాలెంలో నివాసముంటున్న ఆవుల మేష్ కుమార్తె ఆవుల హర్షిత వాళ్ల అమ్మమ్మ ఇంటి దగ్గర ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. కాటూరి హాస్పిటల్ జాయిన్ చేయడం జరిగింది. భాగా కాలి ఇన్ఫెక్షన్ వల్ల ఒక చేయి పూర్తిగా తొలగించడం జరిగింది. పూర్ ఫ్యామిలీ సహాయం చేయమని అడుగగా తక్షణం స్పందించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తాడేపల్లి రాష్ట్ర కార్యాలయంలో పని చేస్తున్న గ్రామీణాభివృద్ధి ఇంజనీర్స్ అసోసియేషన్ వారు, జీఎంస్ టీమ్ సునీల్, ధ్యామా సిబ్బంది పాప కోలుకోవాలని రూ.50వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఎవరైనా హెల్ప్ చేయాలి అనుకుంటే ఆవుల రమేష్, ఆవుల అంజయ్య ఫోన్ పే నెంబరు 6281712090 చేయగలరని తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### - 17 సంవత్సరాల తర్వాత ఒక చోట చేరిన నాటి విద్యార్థులు

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని కాశీం మెమోరియల్ గర్ల్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం 2006-2007 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఒక చోట చేరి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సుధారాణి ఎలా ఉన్నావు..? ఎన్నాళ్లైంది నిన్ను చూసి.. నాగ సుజాత నువ్వు ఎలా ఉన్నావు అంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో తాము చదువుకున్న పాఠశాల దగ్గరకు చేరి ఒకరినొకరు పరిచయం చేసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. తరగతిలో చేసిన పనులు అల్లరి చేష్టాలు గుర్తుకు తెచ్చుకున్నారు. 17 సంవత్సరాల తరువాత ఒక చోట కలవడం ఎంతో ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. 10వ తరగతి తర్వాత విడిపోయిన విద్యార్థులు మరలా కలవాలని తలుపుతో కొండవీటి సుధారాణి వాట్సప్ గ్రూప్ తయారు చేశారు. అందులో చదువుకున్న విద్యార్థులను ఫోన్ నెంబర్లు సేకరించి వాట్సప్ గ్రూపు తయారు చేశారు. అందరం ఒక చోట చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆదివారం వేదిక అయింది వ్యవస్థాపకులు మస్తాన్ మాట్లాడుతూ నాటి విద్యార్థులు అందరూ ఒక చోట చేరి విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులందరిని పిలిచి సన్మానించడం సంతోషదాయకమన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నత శిఖరాలలో అధిరోహించాలని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు రాగలత బేగం శ్రీను మోహరున్నీసా, మిల్దన్ ఖాశీం, ఖాజావలి, వెంకటేశ్వర్లు, సుధాకర్, సుభాని, గురవయ్య, చిరంజీవిలును పూలమాల వేసి శాలువా కప్పి జ్ఞాపకం అందజేసి సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు.

## క్రికెట్ టీం సభ్యులకు టీ షర్టులను అందించిన వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి

**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**



కనిగిరి మండలం పునుగోడు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఎస్‌కేవై ఎక్స్ఐ టీమ్ వాళ్లకి టీ షర్ట్స్ స్పాన్సర్ కనిగిరి మండలం వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పి.ఆదాముకి లక్కిరెడ్డి కృష్ణారెడ్డి చేతుల మీదుగా టీ షర్టులు అందజేయడం జరిగింది. వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డికి టీమ్ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపి సన్మానించడం జరిగింది. అలాగే కృష్ణారెడ్డికి, ఆదాముని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మాల్యాద్రి పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆదివారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. డయాలసిస్ పేషెంట్లతో మాట్లాడారు. పేషెంట్లకు చాలా కాలంగా మందులు ఇవ్వడం లేదని బయట మార్కెట్లో డబ్బు పెట్టి మందులు కొనుగోలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ కేంద్ర నిర్వాహకులతో పాటు వైద్యులను మందుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత డయాలసిస్ కేంద్రం పురాతన భవనంలో కొనసాగుతుందని సౌకర్యాలు లేక రోగులు ఎక్కువ కావడంతో ఇిప్పలు ఎక్కువగా పడుతున్నాయని వైద్యులు తెలిపారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**టంగుటూరు, జనవరి 12, ప్రభాతవార్త**



టంగుటూరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం ఆదివారం జరిగింది. గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధన్‌రాజు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పిల్లలు ఇష్టంగా హాజరై తమకు నచ్చిన ప్రతి పుస్తకం చదివి ఆనందించడం వారి విజ్ఞానాన్ని పెంపొందించు కుంటున్నారు. కావున విద్యార్థినీ, విద్యార్థులు అందరూ గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని కోరారు.

## బదిలీల విషయమై ఎమ్మెల్యేను కలసిన హెచ్ఎంలు

**ఒంగోలు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఇఓల బదిలీల విధి విధానాలపై పర్మినెంట్ యాక్ట్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పలువురు ప్రధానోపాధ్యాయులు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావును సంప్రదించి సమస్యల గురించి ప్రస్తావించారు. బదిలీ చట్టంలో హెచ్ఎంలకు గతంలో వున్న మినిమం జీరో సర్వీస్‌ను కొనసాగించి అందరూ కౌన్సిలింగ్‌లో పాల్గొనేలా సహకరించాలని కోరారు.

## ఎన్‌డిఎ దుష్ట యత్నాలు అడ్డుకుంటాం -బిఆర్ గౌస్

**ఒంగోలు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త**



జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నేతలు రెండవ డివిజన్‌లో పర్యటించి రాజ్యాంగ పీఠికను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఆర్ గౌస్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ఎన్‌డిఎ దుష్ట యత్నాలను సమర్ధంగా తిపి ్రకొడతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెలగపూడి బుజ్జి, పార్టీ నేతలు గిడియన్, ఇమామ్, ప్రసాద్, నాగకుమార్, కరీంబాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వామివివేకానంద జీవితం ఆదర్శప్రాయం

**చీరాల, జనవరి 12, ప్రభాతవార్త**



నేటి యువతకు స్వామివివేకానంద జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు. స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ విలువలను ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి వివేకానంద అని కొనియాడారు.ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు అని, ఇప్పటికి యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19 వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపి ఘనత అయినదన్నారు. ఆయన తన గురువు జ్ఞాపకార్ధం రామకృష్ణ మఠం రామకృష్ణ మిషన్ స్థాపించారన్నారు. ఆంగ్లభాషలో స్వామి వివేకానందుని ప్రసంగానికి అమెరికా ప్రజానీకం నీరాజనాలు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వేటపాలెం, జనవరి 12, ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక బీబీహెచ్ కాలేజీలో 1998-99సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ వాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 25 సంవత్సరాల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, ఆనాడు విద్యా బుద్దులు నేర్పిన గురువులు జ్ఞాపకాలను విద్యార్థులకు గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి నమస్కరిస్తూ గురువుల పాదాలు తాకి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 150 మంది విద్యార్థులకు కాను 120 మంది విద్యార్థులు 98-99 సంవత్సరం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్ల చేస్తున్న వృత్తి కుటుంబ సభ్యుల గురించి చెప్తున్న వారి కళ్ళల్లో భావోద్వేగం ఆనందభాష్పాలు కనిపించాయి. ఈ సమావేశం జరగడానికి అహర్నిశలు కృషి చేసిన ముంగురా రాంబాబు, ప్రదీప్, కిషోర్, బలరాం, తోటి విద్యార్థినీ, విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బట్ట మోహన్‌రావు, సజ్జా చంద్రమౌళి, ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, దాసు, దక్షిణామూర్తి, పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానందకు ఘన నివాళి

**నాగులుప్పలపాడు, జనవరి 12, ప్రభాతవార్త**



వివేకానంద సేవా సమితి, ఉప్పుగుండూరు వారి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను మండలంలోని రావినూతల జడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం నిర్వహించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చార్టర్డ్ అకౌంటెంట్ కామిశెట్టి రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతీయ విలువలను ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కామిశెట్టి శంకరరావు, సెక్రటరి పావులూరి శివాజీ, సభ్యులు మాచవరపు చిరంజీవి, కే.మహేంద్రనాథ్, ఉప్పుగుండూరి వేణు, ముక్కాల హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపాలెంలో సీసీ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**



కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీ గుండ్లపాలెంలో పల్లె పండుగ సందర్భంగా ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. కూటమి ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత పల్లె పండుగ కార్యక్రమంలో అనేక పల్లెటూరు గ్రామాలకు సీసీ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీరు విద్యుత్ దీపాలు, పారిశుధ్యం ఉంటే మౌలిక వసతులు వందశాతం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బజాజ్ ఓబుల్‌రెడ్డి, ఇతర తెలుగుదేశం పార్టీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**



పొదిలి మండలం మర్రిపూడి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, షేక్ రబ్బాని, ఖాన్, షేక్ జిలాని, మున్న, తెలుగుదేశం పార్టీ మహాశక్తి నాయకులు నామ పార్వతి, దొరసాని, నారాయణమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ముందుగా వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భోగి,సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేత

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన గొట్టిపాటి- నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ పాల్గొని బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.1,15,116(గొట్టిపాటి లక్ష్మీ), రెండో బహుమతి రూ.65వేలు(నారపుశెట్టి పిచ్చయ్య), మూడో బహుమతి రూ.45వేలు(దారం సుబ్బారావు), నాల్గో బహుమతి రూ.25వేలు(మార్తుల యలమందరెడ్డి), మ్యాన్ ఆఫ్‌ద సీరిస్ వి.రామయ్య స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్‌లు ఉన్నారు.

## సేవా సంస్థలు సమాజ సేవతో పాటు రాష్ట్రాభివృద్దిలో పాలు పంచుకోవాలి: గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 12, ప్రభాతవార్త**

సేవా సంస్థలు సమాజ సేవతో పాటు రాష్ట్రాభివృద్దిలో పాలుపంచుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. శనివారం అసిస్ట్ సంస్థ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై సంస్థ డైరక్టర్ జాష్టి రంగారావు దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడారు. అసిస్ట్ సంస్థ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులతో పాటు సంస్థలో పని చేసే వారికి అభినందనలు తెలియజేశారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీ

### - విజేతలకు బహుమతులు పంపిణీ

**సంతనూతలపాడు, జనవరి 12,ప్రభాతవార్త**





సంతనూతలపాడులోని చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఒంగోలు లక్కీ షాపింగ్ మాల్ వారి సౌజన్యంతో స్థానిక వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్బులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల విజేతలకు మాజీ జెడ్పిటిసి, టిడిపి నాయకులు తన్నీరు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్బు అధ్యక్షురాలు చలువాది చంద్రావతి, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, గ్రంధి లక్ష్మీప్రసాదరావు, తదితరులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ బహుమతులు కింద 1500, 1200,1000,500 రూపాయలు విలువచేసే చీరలను ఆయా విజేత లైన1,2,3,4, స్థానాలను సాధించిన వంగపాటి శివకుమారి, వంగపాటి నాగలక్ష్మి, టి.ప్రమీల, మద్ది సునీతలు గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ 300 రూపాయలు విలువచేసే బెడ్ షీట్లు ను కన్సలేషన్ బహుమతులు కింద పంపిణీచేశారు. విజేతలు, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఒంగోలు లక్కీ షాపింగ్ మాల్ వారు చీరలను బెడ్ షీట్లను స్వచ్ఛందంగా అందించారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించిన వాసవి క్లబ్బులకు, ఇందుకు సహకరించిన ఒంగోల్ లక్కీ షాపింగ్ మాల్ వారికి మాజీ జెడ్పిటిసి, టిడిపి నేత తన్నీరు శ్రీనివాస రావు తన ప్రసంగంలో అభినందనలు తెలిపారు. సంక్రాంతి లో భాగంగా గ్రామీణ వాతావరణంలో సాంప్రదాయ ముగ్గురు పోటీల్లో మహిళలు పాల్గొనడం ఎంతో హర్షనీయమని టిడిపి నేత తన్నీరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మాస్టర్ కోదాటి కోటేశ్వరరావు, రిటైర్డ్ హెచ్ఎం పి. పి. శ్రీనివాస్, మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.వి. రమణారెడ్డి,లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో.మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు జి శరత్ బాబు, సిపిఎం జిల్లా నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు శిఘాకొల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న, వాసవి క్లబ్ అధ్యక్షులు వివి శేషారావు, సెక్రెటరీ వి.ఆంజనేయులు, కోశాధికారి పి.సుధాకర్, గౌరవ అధ్యక్షులు పాదర్తి గిరి, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్ చంద్రావతి, సెక్రెటరీ శిఘాకొల్లి జయ శ్రీ, కోశాధికారి గాదంశెట్టి శ్రీలక్ష్మీ, గౌరవ అధ్యక్షురాలు గ్రంధి సులోచన, వాసవి మహిళ క్లబ్ మాజీ అధ్యక్షురాలు ఎస్ విజయలక్ష్మి, జి శ్రీలక్ష్మీ, ఆర్యవైశ్య నాయకులు జి కృష్ణమూర్తి, వేమా సుబ్బారావు, టి.ఏడుకొండలు, తదితరులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, న్యాయ నిర్ణేతలు కే కోటేశ్వరరావు,పి పి శ్రీనివాస్,డివి రమణరెడ్డిలను వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు.

## మంచినీటి కోసం ప్రజల నిరసన

**చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం, బూదవాడ పంచాయతీ, ఎల్లయ్య నగర్ కాలనీ వాసులకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వద్ద ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఎల్లయ్య నగర్ లో మంచినీటి కోసం 20 సంవత్సరాల క్రితం వాటర్ హెడ్ ట్యాంకు నిర్మించినా, ఇప్పటికీ పైపులైన్ వేయకుండా ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. ఇక్కడ ప్రజలు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. బోర్లు పనిచేయక, మంచినీరు కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఇంటింటికి పైప్ లైన్ వేస్తామని చెప్పి మభ్యపెడుతూ ఎన్నికల అయిపోయిన తరువాత అటువైపు చూడటం లేదన్నారు. కోట్ల రూపాయలు పంచాయతీ ఆదాయం వస్తున్న అధికారులు కూడా ఎల్లయ్యనగర్‌కి మౌలిక వసతులు గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తా ఉన్నారని ఇప్పటికైనా మంచినీటి ట్యాంక్ పైపులైన్లు వేసి ప్రజల మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలం ఆదినారాయణ, నుగ్గ శ్రీను,మర్రి చెట్ల పాలెం శాఖ కార్యదర్శి, జి.ప్రభుదాసు ఇమ్మానియేలు, క్రాంతి కుమార్,రాకేష్, జిలాని దావీదు స్థానికులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని, రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు ఎంతో కన్నులు పండుగ గా జరిగాయి. చీమకుర్తి లోని ఎమ్మెన్నార్, ధరణి అపార్ట్మెంట్ల వద్ద రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘు కిరణ్ ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. చీమకుర్తి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థినులకు ఈ పోటీలను నిర్వహించారు. ఇందులో మొదటి విజేతగా కొండ్రు ప్రియాంక, రెండవ విజేతగా గోలి గోవర్ధిని, మూడవ విజేతగా షేక్ ఆఫ్రి మున్నీసా, కన్సోలేషన్ బహుమతులను గొగ్గిర్ల తేజ సాయి ఏల్చూరి సంధ్యారాణి,సుమిత్రాలు నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెరుకూరి నాగరత్నం, న్యాయ నిర్ణేతలుగా ఫోన్లో హేమలత, లోపల లక్ష్మీలు వ్యవహరించారు. రోటరీ క్లబ్ కార్యదర్శి కందుకూరి సుధాకర్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధ వెంకట సురేష్, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి వెంకట్రావు, అంబటి వీరారెడ్డి, పి. శ్రీనివాసమూర్తి, ఉప్పురి చలమయ్య, పోకూరి రామకృష్ణారెడ్డి, ఎం తిరుపతిరెడ్డి, పీఈటి వెంకట్ తదితరులు హాజరయ్యారు.

## కోడిపందాలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు - సిఐ సుబ్బారావు

**చీమకుర్తి, జనవరి 12, ప్రభాతవార్త**




సంక్రాంతి పండగ సందర్భంగా చీమకుర్తి సర్కిల్ పరిధిలోని, గ్రామాలు, పట్టణ శివార్లు ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు,వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ ఎం.సుబ్బారావు హెచ్చరించారు. గతం లో 144 సెక్షన్ ఉండగా, ప్రస్తుతం అదే చట్టం163 సెక్షన్ గా మార్చటం జరిగినదని తెలిపారు. పండుగ మూడు రోజులు 163 సెక్షన్ వుండటం వలన ఎవ్వరు అయినా అసాంఘిక కార్యకలాపాలకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో కోడిపందేలు, వేసిన వారు నిర్వహించిన వారిని, పాత కేసులలో ముద్దాయిలని కూడా పిలిపించి బైండ్ ఓవర్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా ఎవరైనా కోడి పందేలు నిర్వహించిన, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే చట్టపర మైన చర్యలు తప్పవు వారి పై చట్టపరమైన కేసులు పెట్టబడుతుంది అని చీమకుర్తి సీఐ హెచ్చరించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి నాయకులు

**కనిగిరి, జనవరి 12, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని కొత్తూరు తెలుగు యువత నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు అచ్చాల రవి, తమ్మినేని సురేంద్రరెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, పిల్లి కిరణ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, ఎస్‌వీఎస్ గోవర్ధన్‌రెడ్డి దంపతులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీవిష్ణు బ్రిక్స్ ఇండస్ట్రీ అధినేత చిలకల శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ ఆర్యవైశ్యులు కొలిపర్తి సిల్వర్ ప్యాలెస్ అధినేత కొలిపర్తి మారుతి కుమార్, కొప్పరపు హార్డ్వేర్ అండ్ పెయింట్ అధినేత కొప్పరపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ ఆర్యవైశ్యులు కోట సురేష్‌బాబు, వెంకట సుధారాణి దంపతులు కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో సుఖంగా సంతోషంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాభివృద్ధితో పాటు కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి శరవేగంగా జరగాలని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాని కోరుకున్నారు.




# అటు కార్చిచ్చు..ఇటు మంచు తుఫాను

## అమెరికాలో విభిన్న పరిస్థితితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి, లాస్‌ఏంజెల్స్‌లో 52వేల ఇళ్లకు కార్చిచ్చు ముప్పు



**లాస్‌ఏంజెల్స్, జనవరి 12:** దేశంలోని కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో కార్చిచ్చు మరింతగా విస్తరిస్తోంటే టెక్సాస్, ఓక్లహామా వంటి రాష్ట్రాల్లో మంచుతుపాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇళ్లపైనా రోడ్లపైనా మంచు కుంభవృష్టిగా కురుస్తుండటంతో మొత్తం జనజీవనం స్తంభించిపోయింది. కాగా కార్చిచ్చు పరంగా ఇప్పటివరకూ జరిగిన మరణాల సంఖ్య 16కి పెరిగింది. ఒక్క ఎటోన్‌ఫైర్‌లోనే 11 మంది చనిపోయారు. తీవ్రమైన గాలులు వీస్తుండటంతో మంటలు ఒకవైపునుంచి మరోవైపునకు వేగంగా వ్యాపిస్తున్నాయి. పాలిసేడ్స్ ఫైర్‌ను 11శాతం మాత్రమే అదుపు చేయగలిగినట్లు అధికారులు చెపుతున్నారు. ప్రస్తుతం ఇది బ్రెంట్‌వుడ్‌వైపు మళ్లిందని అంచనా. ఈ ప్రాంతంలోనే లెబ్రోన్ జేమ్స్, ఆర్నాల్డ్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ నివాసాలున్నాయి. ఇక్కడిపరిస్థితి కారణంగా ఆమె తన చిట్టచివరి విదేశీపర్యటనను రద్దుచేసుకున్నారు. మరోవైపు ఎటోన్‌ఫైర్ ఇప్పటికీ కట్టడిలోకి రాలేదు. హాలివుడ్ స్టార్లు లాస్‌ఏంజెల్స్‌లో జలాలను ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేయడంతో ఇపుడు వేల ఇళ్లను మంటల బారినుంచి కాపాడేందుకు నీటికొరత ఎదురవ్వతోంది. ఈ స్టార్లు తమకు కేటాయించిన నీటకంటే కొన్ని రెట్లు అదనంగా వాడేసుకుని తమ గార్డెన్లను పెంచుతున్నారని ఆంగ్లపత్రికల్లో విమర్శలు వెలువడ్డాయి. 2022నుంచి లాస్ ఏంజెల్స్‌లో నీటివినియోగంపై ప్రభుత్వం నిబంధనలు కఠినం చేసింది. తోటకు నీరుపెట్టాలంటే వారానికి రెండుసార్లు ఎనిమిది నిమిషాలు మాత్రమే వాడుకోవాలని సూచించింది. నటి కిమ్ కర్దాషియన్ ది ఓక్స్‌లోని తన 60 మిలియన్ డాలర్ల ఇంటిచుట్టూ తోటను పెంచేందుకు తనకు కేటాయించిన నీరుకంటే 2.32 లక్షల గ్యాలన్లను అదనంగా వాడుకున్నట్లు అధికారులు గుర్తించారు. కండలవీరుడు సిల్వస్టర్ స్టాలోన్, కెవిన్ హార్ట్ వంటివారు అదనంగా నీరు వాడుకుని జరిమానాలు చెల్లించారు. కార్చిచ్చు ప్రారంభమైన ప్రదేశానికి సమీపంలోనే కిమ్ కర్దాషియన్ ఇల్లు ఉంది. ఇపుడు ఆమె ఆ ఇంటిని ఖాళీచేసింది. హాలివుడ్ స్టార్లు గంటకు రెండు వేలు డాలర్లు చెల్లించి ప్రైవేటు ఫైర్‌ఫైటర్లను నియమించుకున్నారు. ప్రస్తుతం లాస్‌ఏంజెల్స్ నగరంలో 57వేల ఇళ్లకు కార్చిచ్చు ముప్పు పొంచి ఉంది. పసిఫిక్ పాలిసేడ్స్‌లో అన్ని హైడ్రెంట్లు పనిచేస్తున్నాయని డిపార్టుమెంట్ ఆఫ్ వాటర్ అండ్ పవర్ పేర్కొంది. కానీ 20శాతం హైడ్రెంట్లలో నీటి ప్రెషర్ చాలడంలేదని కొనిన చోట్ల ట్యాంకర్లతో నీటిని తరలిస్తున్నారని వెల్లడించింది. ఇప్పటికే సుమారు 13 వేల ఇళ్లు ఇతర కట్టడాలు బూడిదగా మారాయి. బ్రెంట్‌వుడ్ గెట్టీ సెంటర్లు వదిలి వెళ్లాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయ్యాయి. టెక్సాస్ ఓక్లహామా మరికొన్నిరాష్ట్రాలను ఇపుడు మంచుతుపాను కూడా వణికిస్తోంది. ఓవైపు కార్చిచ్చు మరోవైపు మంచుతుపానుతో అమెరికా అల్లకల్లోలం అవుతోంది. మంచుతుపానుతో విమానసేనలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది.



# తొలిరోజే విస్తృత మార్పులకు ట్రంప్ శ్రీకారం

## 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు రెడీ

**వాషింగ్టన్, జనవరి 12:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన మొదటిరోజే పెనుమార్పులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఏకంగా 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను ఆయన కార్యవర్గం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బైడెన్ జారీ చేసిన ఆదేశాల్లో చాలా వాటిని ట్రంప్ వెనక్కి తీసుకొనే అవకాశాలున్నాయి. ముఖ్యంగా సరిహద్దు భద్రతకు సంబంధించిన కీలక విధానపరమైన నిర్ణయాలు దీనిలో ఉంటాయని భావిస్తున్నారు. క్యాపిటల్ హిల్‌లో జరిగిన ఓ ప్రైవేటు సమావేశంలో ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల గురించి ట్రంప్ తన పార్టీ సెనేటర్లకు వెల్లడించినట్లు సమాచారం. సరిహద్దులపై తీసుకునే నిర్ణయాలను ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ ఇప్పటికే సెనేటర్లకు చెప్పారు. ఈ ఆర్డర్లలో అమెరికా-మెక్సికో సరిహద్దును కట్టడి చేయడం, ఫెడరల్ షెడ్యూల్ ఎఫ్‌లో ఉద్యోగుల నిబంధనలు మార్చడం, స్కూల్ జెండర్ పాలసీలు, టీకాలపై నిర్ణయం వంటివి ఉన్నాయి. ట్రంప్ సహచరులు ఇప్పటికే వీటిని తయారుచేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రమాణ స్వీకారం రోజునే వీటన్నింటిపై ఆయన ఆదేశాలు జారీ చేసేలా నిర్ణయం తీసుకోనున్నారు. శ్వేతసౌధంలో కొత్త అధ్యక్షుడు అడుగుపెట్టాక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేయడం సహజం. కానీ, ట్రంప్ కార్యవర్గం మాత్రం ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో వీటిని జారీ చేయనుంది.

# ట్రంప్ ప్రమాణ స్వీకారానికి విదేశాంగమంత్రి జైశంకర్ హాజరు



**న్యూఢిల్లీ, జనవరి 12:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ ఈనెల 20వ తేదీ అధ్యక్షుడుగాప్రమాణస్వీకారం చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్‌ప్రతినిధిగా కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ హాజరవుతున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. జైశంకర్ అమెరికా కొత్త పరిపాలనాధికారులతోపాటు వివిధ దేశాధినేతలతో చర్చల్లో పాల్గొంటారని తెలిపింది. నవంబరులోజరిగినఅమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌ను రిపబ్లికన్ పార్టీనేత డొనాల్డ్‌ట్రంప్ ఓడించి ఘనవిజయం సాధించారు. ఈనెల 20న అమెరికా 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్‌ఫ్రంట్ ప్రాంతం వేదిక అవుతుంది. ఇందుకోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణస్వీకారోత్స వానికి హాజరుకానున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో భారతీయ అమెరికన్ డోల్ బ్యాండ్ సందడిచేయనున్నది.



# నిరుద్యోగులకు ఉడాన్ కింద రూ.8500 సాయం

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఢిల్లీ ఎన్నికలు మరికొన్ని వారాల్లో జరగనుండటంతో ప్రచారాన్ని ఉధృతం చేసింది. నిరుద్యోగులకు యువ ఉడాన్ యోజన కింద రూ.8,500 ఇస్తామని ప్రకటించింది. ఇది ఉచితంగా ఇచ్చే మొత్తం కాదని వెల్లడించింది. ఆ పార్టీనేత సచిన్ పైలట్ మాట్లాడుతూ ఏదైనా కంపెనీ లేదా ఫ్యాక్టరీలో తమకు ఉన్న నైపుణ్యాలను చూపించిన యువతకు ఆర్థికసాయం చేస్తాం. వారు ఈ కంపెనీల నుంచి ఆ సొమ్మును పొందుతారు. ఇది ఇళ్లల్లో ఖాళీగా కూర్చునేవారికి ఉచితంగా సొమ్ములు ఇచ్చే పథకం కాదని, ప్రజలు శిక్షణపొందిన రంగాల్లో స్థిరపడేలా సాయంచేయడానికే ఈ పథకం తెచ్చినట్లు పైలట్ తెలిపారు. ఈనెల 6వ తేదీ పార్టీ దీదీ యోజనను ప్రారంభించింది. కాంగ్రెస్ విజయం సాధిస్తే ఈపథకం కింద మహిలలకు రూ. 2500 ఇస్తామని వెల్లడించింది. 8వ తేదీ పార్టీ జీవన్‌రక్షా యోజనను ప్రకటించింది. దీనికింద రూ.25లక్షల వరకూ ఉచితబీమా సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లను ఫిబ్రవరి 8వ తేదీ లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు.

# రాజ్యాంగాన్ని అవమానించే అహంకారమా?

## సిఎం స్టాలిన్‌పై గవర్నర్ చురకలు



**చెన్నై, జనవరి 12:** తమిళనాడులో అధికార డిఎం కె ప్రభుత్వానికి గవర్నర్ ఆర్‌ఎన్ రవికి మధ్య అభిప్రాయబేధాలు తారస్థాయికి చేరాయి. అసెంబ్లీ తొలిసమావేశం సందర్భంగా జాతీయ గీతం ఆలపించలేదన్న కారణంగా తన ప్రసంగం చదవకుండానే గవర్నర్ వెళ్లిపోయారు. ఈపరిణామం గవర్నర్; సీఎం స్టాలిన్‌కుమధ్య మరింత అంతరాలను పెంచింది.సీఎంకు అంత అహంకారం మంచిదికాదంటూ తమిళనాడు రాజ్‌భవన్ తాజాగా ప్రకటించింది. జాతీయ గీతాన్ని గౌరవించాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాతమిక విధులను నిర్వర్తించాలని చెప్పడాన్ని అసంబద్ధ చరనయగా చిన్నపిల్లలచ ఏష్టగా సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. దేశమే సర్వోన్నతం రాజ్యాంగమే అత్యున్నత విశ్వాసమనే విషయాన్ని ఆయన మరిచిపోవద్దని వాటిపట్ల అవమానాన్ని దేశప్రజలు సహించరని రాజ్‌భవన్ ప్రకటించింది. భారత్‌నున ఒకదేశంగా గుర్తించని, ఆదేశ రాజ్యాంగాన్ని గౌరవించని నేత వాటి వెనక ఉన్న ఉద్దేశ్యాలను వంచించడం సరికాదని ఇటువంటి అహంకారం మంచిదికాదని వెల్లడించింది. అన్ని శాసనసభల్లోను గవర్నర్ ప్రసం గానికి ముందు తర్వాత జాతీయ గీతాన్ని ఆలపిస్తారని ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశ్యపూర్వకంగానే నిరాకరించారని రాజ్‌భవన్ ప్రకటించింది. రాజ్యాంగం, జాతీయ గీతాన్ని అవమానించే చర్యలకు తోడుగా ఉండకూడదనే సభనుంచి గవర్నర్ వెళ్లిపోయారని వివరణ ఇచ్చింది. గవర్నర్ చర్యలు ఆయన పదవికి వన్నె తీసుకురావని సీఎం స్టాలిన్ తన సోషల్‌మీడియా ఖాతాలో స్పందించారు. రాష్ట్రాభివృద్ధిని గవర్నర్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఆ క్రమంలోనే రాజ్‌భవన్ ఈమేరకు స్పందించింది.



# కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకుంటున్నా

## భారత సంతతి ఎంపి అనితా ఇందిరా ఆనంద్

**ఒట్టావో, జనవరి 12:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. లిబరల్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలిపారు. దీంతో కెనడా ప్రధానిగా పోటీపడే మొదటి ఐదుగురిలో ప్రస్తుత రవాణా శాఖ మంత్రి, భారత సంతతి ఎంపి అనితా ఇందిరా ఆనంద్ పేరు కూడా ఉంది. కాగా తాజాగా ఆమె కీలక ప్రకటన చేశారు. కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకొంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఓక్విల్లే పార్లమెంట్ ఎంపి మరలా ఎన్నికవ్వాలని కోరుకోవట్లేదని తెలిపారు. అయితే తదుపరి ఎన్నికల వరకు ప్రస్తుతం తనకు ఉన్న బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు. పార్లమెంటు సభ్యురాలిగా లిబరల్ టీమ్‌లో తనను స్వాగతించినందుకు కీలకమైన కేబినెట్ పోర్ట్‌ఫోలియోలను అప్పగించినందుకు ట్రూడోకు, తనను ఎన్నుకున్నందుకు ఓక్‌విల్లే ప్రజలకు అనిత కృతజ్ఞతలు తెలిపారు.

'మనం దేశానికి, సమాజానికి అనేక విధాలుగా సేవ చేయవచ్చు. ప్రజా ప్రతినిధిగా కెనడాను సురక్షితంగా, బలంగా, స్వేచ్ఛగా ఉంచడానికి చేయాల్సి వన్నీ చేశారు. నేను పుట్టకముందే కెనడాకు వలస వచ్చిన నా తల్లిదండ్రులు ఈ దేశ గొప్పదనాన్ని మాకు అందించిన సహకారాన్ని చెప్తూ పెంచారు. మా లిబరల్ టీమ్ కోసం, ఓక్‌విల్లే కోసం అన్నింటికంటే కెనడా కోసం నేను ఇక్కడ ఉంటాను' అని అనిత పేర్కొన్నారు.

**ఎవరీ అనితా ఆనంద్?:** తమిళ్, పంజాబీ మూలాలున్న 57 యేళ్ల అనితా ఆనంద్ ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. 2019లో ఓక్‌విల్లే నుంచి ఎంపిగా ఎన్నికైన వెంటనే ట్రూడో కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. 2019 నుంచి 2021 వరకు ప్రజాసేవల మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగానూ వ్యవహరించారు. ఆమె రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. గత నెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్యవ్యవహారాలమంత్రిగా బాధ్యతలు అందుకున్నారు. అనిత తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబ్‌కు చెందిన వారు.

# సంపన్నుల పార్టీ బిజెపి



## ఆప్ అధినేత కేజ్రీవాల్ విమర్శ

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీల్లో ఉత్సాహం పెరుగుతోంది. పార్టీలు ఒకరిపై ఒకరు పోటీకి దిగుతూ విమర్శలు సంధించుకుంటున్నారు. ఈక్రమంలో బిజెపిపై ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ తన వాణి బాణి పెంచారు. బిజెపి అధికారంలోకి వస్తే మురికివాడలను పూర్తిగా తొలగించేస్తుందని హెచ్చరించారు. ఐదేళ్లుగా మురికివాడల్లోని ప్రజలవదనదకు బిజెపి వెళ్లలేదని కానీ ప్రస్తుతం వారిచుట్టూతిరుగోతందని, ఎన్నికల్లో వారి ఓట్లు పొందేందుకు ఆపార్టీ ప్రయత్నిస్తోందని ఒకవేళ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఢిల్లీలోని అన్ని మురికివాడలను కూల్చివేస్తుంది. అక్కడి ప్రజలపై ఆ పార్టీకి ఎలాంటి ప్రేమలేదని విలేకరుల సమావేశంలోకేజ్రీవాల్ ఆరోపణలుచేసారు. సంపన్నుల పార్టీ బిజెపి అని అలాంటి నాయకులు మురికివాడల్లోని ప్రజలగురించి ఎందుకు పట్టించుకుంటారని వారిని చులకనగా చూస్తుంటారని ఎన్నికలవేళ వారి ఓట్లతోనే బిజెపికి పని అని అన్నారు. ఆ తర్వాత వారిభూములు లాగేసుకుంటుందని కేంద్ర మంత్రి అమిత్‌షా మురికివాడల్లోని ప్రజల నుద్దేశించి మాట్లాడారని అదే సమయంలో ఆయన నన్ను ఉద్దేశిస్తూ వాడిన పదజాలం అభ్యంతరకరమని అన్నారు. ఆయనతో నాకు ఎలాంటి శతృత్వంలేదని, నేను ప్రజాప్ర యోజనాల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

# ఏ పదవికి నేను హక్కుదారు కాదు..



## కేజ్రీవాల్ వ్యాఖ్యలకు బిధూరి కౌంటర్

**న్యూఢిల్లీ, జనవరి 12:** బిజెపి తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేసిందంటూ అరవింద్ కేజ్రీవాల్ చెప్పడాన్ని ఆ పార్టీ మాజీ ఎంపి రమేశ్ బిధూరి తోసిపుచ్చారు. తనపై తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారంటూ కేజ్రీవాల్‌పై మండిపడ్డారు. ఏ పదవికి తాను హక్కుదారుని కాదని, పార్టీకి విధేయ కార్యకరనతను మాత్రమేనని చెప్పారు. 'పార్టీ నాకెంతో ఇచ్చింది. ఏ పదవిని నేను కోరడం లేదు. అరవింద్ కేజ్రీవాల్ నిరంతరం నాపై తప్పుడు ప్రచారం సాగిస్తూనే ఉన్నారు. నావైపు నుంచి ఆయన సిఎం అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం చూస్తే ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం రాబోతోందని ఆయన అంగీకరించినట్లు అర్థమవుతోంది. తన ఓటమిని కూడా ఆయన అంగీకరించారనే అనుకోవాలి. ఎందుకంటే ఢిల్లీ ప్రజలు ఆయనపై చాలా ఆగ్రహంతో ఉన్నారు. లిక్కర్ కుంభకోణం, విద్యా కుంభకోణం, హెల్త్ స్కామ్, శీషమహల్ స్కామ్, రోడ్ల దుస్థితి, కలుషిత మంచినీటి దుస్థితి నుంచి విముక్తి పొందాలని ఢిల్లీ ప్రజలు కోరుకుంటున్నారు' అని బిధూరి ఒక ప్రకటనలో తెలిపారు.

**బిజెపికి అధికారమివ్వండి:** కేజ్రీవాల్ మాయలో ఢిల్లీ ప్రజలు చిక్కుకోవద్దని బిధూరి సూచించారు. ఢిల్లీ ప్రజల కోసం అంకితమైన బిజెపికి మెజారిటీ ఇవ్వాలని కోరారు. బిజెపి అంటే తనకు ఎంత అంకితభావం ఉందో ప్రజల పట్ల కూడా అంతే అంకితభావం ఉందని, ముఖ్యమంత్రి పదవి తనకేనడం పూర్తిగా నిరాధారమని ఆయన వివరించారు. బిజెపికి విధేయ సేవకుడిగానే కొనసాగుతానని చెప్పారు. దీనికి ముందు, బిజెపి సిఎం అభ్యర్థిగా రమేశ్ బిధూరిని ఎంపిక చేసినట్లు తనకు ఆ పార్టీ వర్గాల నుంచే తెలిసిందని, ఒకటి రెండు రోజులో బిధూరి సిఎం అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ ప్రకటించనుందని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై కేంద్ర హోం మంత్రి ఆక్షేపణ తెలిపారు. మా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్తి ఎవరో ఆయన (కేజ్రీవాల్) చెప్పడం ఏమిటని ప్రశ్నించారు.



# ఢిల్లీ ఎన్నికల్లో అజిత్‌వర్గం ఎన్సీపీ పోటీ

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఈ ఎన్నికల బరిలోకి ఇపుడు మహారాష్ట్ర డిప్యూటి సీఎం అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ దిగుతోంది. 25నుంచి 30స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించుతోంది. ఇప్పటివరకూ ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెసన బిజెపిలమధ్యనే త్రిముఖపోటీ ఉంటుందని భావించారు. ఇకపై ఎన్సీపీ కూడా పోటీకి వస్తుండటంతో చతుర్ముఖపోటీ అవుతుంది. ఎలాంటి పొత్తులేకుండా ఒంటరిగా పోటీచేసేం దుకు సిద్ధం అయింది. వివిధ కమ్యూనిటీలకు చెందిన ఓటర్లున్న ప్రాంతాలపై దృష్టిపెట్టింది. కొన్ని ప్రాంతాల్లో తమ అభ్యర్థులను ఖరారు చేసింది. రాజధానిలో తమ పార్టీని బలోపేతం చేసుకునేందుకు తీవ్రస్థాయిలోప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది ఎన్సీపీ ఢిల్లీ ఎన్నికల బరిలో దిగడం ఇదేమీ తొలిసారి కాదు. 2020లోనూ ఆపార్టీ ఐదుస్థానాల్లో పోటీచేసింది కానీ ఒక్క సీటుకూడా రాబట్టలేదు. అయితే 2023లో ఎన్సీపీలోని ఎమ్మెల్యేలతో కలిసి అజిత్‌పవార్ తన బాబాయ్ శరద్‌పవార్‌పై తిరుగుబాటు చేయడంతో పార్టీలో చీలిక ఏర్పడింది. ఆసంఘటన తర్వాత ఢిల్లీ ఎన్నికల్లో ఎన్సీపీ పోటీకి దిగడం ఇదే మొదటిసారి. ఢిల్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాదించేదిశగా ఆప్ కృషిచేస్తుంటే రాజధాని గద్దె ఎక్కేందుకు కాంగ్రెస్, బిజెపిలు విశ్వప్రయత్నాల్లో తలమునకలయ్యాయి. ఇపుడు ఎన్సీపీ కూడా పోటీచేస్తుండటంతో ఢిల్లీలో పరిణామాలు శరవేగంగా

# మానవ కవచాలు వాడుతున్న హమాస్

## పాలస్తీనా అథారిటీ ధ్వజం



**వెస్ట్‌బ్యాంక్(పాలస్తీనా), జనవరి 12:** హమాస్ మానవకవచాలను వాడుతోందని పాలస్తీనా అథారిటీ సంస్థ తీవ్ర ఆరోపణలు చేసింది. వెస్ట్ బ్యాంక్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు ఎంత మాత్రం అంగీకరించబోమని తెలిపింది. అయితే హమాస్‌నేత అబ్దుల్‌రహ్మాన్ షడిడ్ ఈ ఆరోపణలు ఖండించారు. పాలస్తీనా అతారిటియే తమ సభ్యులను హత్యచేసేందుకు యత్నిస్తోందని ఆరోపిస్తూ టెలిగ్రామ్‌ఛానెల్‌లో ప్రకటించారు. తుల్కార్మ్ గవర్నరేట్ వద్ద ఏంజరిగిందో చూసారని, భద్రతా దలాలు హమాస్ వాహనంపై కాల్పులుజరిపాయని అందులోని వారిని హత్య చేసేందుకు యత్నించినట్లు ఆరోపించారు. కొన్ని రోజులవ్యవధిలోనే జరిగిన రెండో దాడి అని వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్ సభ్యులను చంపాలని పాలస్తీనా అథారిటీసూచనలు చేసిందని ఈసంఘటనలు రుజువుచేస్తున్నాయన్నారు. గత 38 రోజుల్లో జెనిన్ శరణార్థి శిబిరంలోజరిగిన ఘటనలను చూస్తే పాలస్తీనీయుల రక్తంచిందించడానికి పిఎ కుట్రపన్నుతున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. అక్కడ 19 మంది మరణానికి ఆ సంస్థకారణమని తెలిపారు. పాలస్తీనా అథారిటీని నియంత్రించే ఫతా సంస్థ స్పందిస్తూ హమాస్‌ను వెస్ట్‌బ్యాంక్‌లోకి అనుమతించబోమని ఇరాన్‌కోసం ఇక్కడి ప్రజలప్రయోజనాలు ఆస్తులను నాశనం చేసిందని, గాజా వినాశనానికి కారణమైందని, ఇజ్రాయెల్‌యుద్ధంచేయడానికి అవసరమైన కారణాలు హమాసే ఇచ్చిందని ఆ సంస్థప్రజలను కవచాలుగా వాడుకోవడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. గాజాలోని మాన వీయ సంక్షోభానికి హమాసేకారణమని, వెస్ట్ బ్యాంక్‌లో మళ్లీ హమాస్ కార్యకలాపాలు ప్రారం భించనీయమని ఇరాన్ విస్తరణ కాంక్షకోసం పాలస్తీనాలోప్రభావాన్ని పెంచుకుందని ఆరోపిం చింది. ప్రస్తుతం పాలస్తీనా అతారిటీ ఆధ్వర్యం లోని దళాలుజెనిన్ క్యాంప్‌లో హమాస్‌ను నిర్మూలించే చర్యలు చేపట్టాయని ఫతా తెలిపింది.

# పదేళ్లయినా చల్లారని పగ..యుపిలో పరువు హత్యలు

## కుమార్తె లేచిపోయిందన్న కక్షతో మనవరాలు, వృద్ధురాలు హత్య

**హాయత్‌నగర్(యుపి), జనవరి 12:** పక్కింటి యువకుడితో తమ కుమార్తె పారిపోవడాన్ని తలవంపులుగా భావించిన కుటుంబం పదేళ్లు గడిచినా ప్రతీకారేచ్ఛతో రగిలిపోయింది. అదునుచూసి మూడేళ్ల పాపను, 55 ఏళ్ల వృద్ధురాలిని దారుణంగా హత్య చేసారు. ఆ పసికందు తమ కూతురు సంతానమేనని కూడా పట్టించుకోలేదు. ఉత్తరప్రదేశ్‌లోని హాయత్‌నగర్ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గ్రామంలోని రామ్‌నాథ్, ప్రేమ్‌పాల్ ఇద్దరూ ఒకే కమ్యూనిటీ వ్యక్తులు. పదేళ్లక్రితం ప్రేమ్‌పాల్‌కూతురు ఆశాదేవి రామ్‌నాథ్‌కొడుకు విజయ్‌కుమార్‌తో పారిపోయింది. ఇద్దరూ పెళ్లిచేసుకుని చెన్నైలో కాపురం పెట్టారు. కూలి పనిచేస్తూ బతుకుతున్నారు. మూడేళ్లక్రితం ఈ జంటకు కూతురుపుట్టగా కల్పన అని నామకరణం చేసారు. భార్యాభర్తలు ఇద్దరూ పనిచేస్తుండటంతో కల్పనకు ఆరునెలలు నిండగానే తీసుకెళ్లి నాయనమ్మకు అప్పగించారు. అప్పటినుంచి కల్పన హాయత్‌నగర్‌లో తాత రామ్‌నాథ్, నాయనమ్మ గీతాదేవి వద్ద పెరుగుతోంది. అయితే కూతురు ఆశాదేవి లేచిపోయి పెళ్లిచేసుకోవడం తమకు అవమానంగా భావించిన ప్రేమ్‌పాల్ పగతో రగిలిపోయాడు. పదేళ్లు గడిచినా ఆ కుటుంబంలో పగ చల్లారలేదు.

ఈక్రమంలోనే రామ్ నాథ్‌లేని సమయంలో ఆయన భార్య గీతా దేవిని, మనవరాలు కల్పనను ప్రేమ్‌పాల్ ఆయన కొడుకు కలిసి దారుణంగా హత్యచేసారు. కల్పన తనకూ మనవరాలేననే విషయంకూడా ప్రేమ్ పాల్‌కు పట్టలేదు. ఈ హత్యలపై విజయకుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# పాక్‌తో జట్టు కట్టిన బంగ్లాదేశ్

**ఢాకా, జనవరి 12:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందడం ఆదేశంలోని హిందువులు మైనార్టీలపై దాడి నేపథ్యంలో భారత్ బంగ్లామధ్య సంబందాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్ అనుకూలంగా అనేక చర్యలు తీసుకుంటున్నది. ఆ దేశంతో వాణిజ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు వీసా ప్రక్రియను యూనస్ ప్రభుత్వం సులభతరంచేసినట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్ రాయబారులు ఉన్నతాధికారులకు వీసాలు జారీచేసే సమయంలో ఢాకా నుంచి క్లియరెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. వీటిని తొలగిస్తున్నట్లు ప్రస్తుతప్రభుత్వం ప్రకటించినట్లు పాకిస్థాన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషనర్ ఇక్బాల్ హుస్సేన్ లాహోర్ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వర్గాలకు వెల్లడించారు. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ఆసక్తి చూపిస్తోందని అన్నారు. ఇందులోభాగంగానే ఇరుదేశాలమధ్య వాణిజ్యం పెట్టుబడులను పెంచడంకోసం ఈచర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరస్పర వాణిజ్యం సహకారానికి ఉన్న అడ్డంకులను తొలగించడం ఇరుదేశాల బాధ్యత అన్నారు. 18 కోట్లజనాభా ఉన్న బంగ్లాదేశ్ పాకిస్థాన్‌కు ముఖ్యమైన వాణిజ్య మార్కెట్‌గా మారుతుందని హుస్సేన్ అన్నారు. ఈ అవకాశం పాక్ సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ప్రపంచం వ్యాప్తంగాప్రాంతీయ సహకారం పెరుగుతున్నా దక్షిణాసియా ఇప్పటికీ సవాళ్లను ఎదుర్కొంటున్నదని వీటిని అధిగమించేందుకు సమిష్టికృషి అవసరమని అన్నారు. ప్రాంతీయ వాణిజ్యం సహకారాన్ని పెంపొందించేందుకు దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం కీలకపాత్ర పోషిస్తున్నదన్నారు. షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో పూర్తిగా మార్పులు వచ్చాయి. ఈ క్రమంలోనే రెండుదేశాలమధ్య వాణిజ్య సంబందాలు బలోపేతం అవుతున్నాయి. అందులో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గతనెల పాక్‌నుంచి నేరుగా బంగ్లాకు కార్గోషిప్ సరకు రవాణా నౌకలు చేరుకున్నాయి. హసీనా ప్రభుత్వం ఉన్నపుడు పాకిస్తాన్‌నుంచి వచ్చే కార్గోను భౌతికంగా తనిఖీచేయాలనే నిబంధన ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం దానిని తొలగించింది. దాంతో కార్గో తరలింపు పాక్‌నౌకలకు సులభం కానుంది. అయితే సరకు రవాణా ముసుగులో ఈశాన్యరాష్ట్రాల్లోని వేర్పాటు వాద గ్రూపులకు ఆయుధలు ఆందే ప్రమాదం ఉందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

# కాశీవిశ్వనాధుని చెంత యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్ సతీమణి



**వారణాసి, జనవరి 12:** మహాకుంభ్‌మేళాకు విదేశీ యాత్రీకులు, ప్రముఖులు కూడా వస్తున్నారు. యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్ సతీమణి లారెన్ పావెల్ జాబ్స్ కాశీలోని విశ్వనాథ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రయాగరాజ్‌కు వెళ్లేముందు లారెన్స్ కాశీ విశ్వనాథ మందిరంలో ప్రత్యేక పూజలు చేసారు. భారతీయ సాంప్రదాయ దుస్తులు దరించిన ఆమె కాశీ దేవాలయం పవిత్ర శివునికి పూజలు చేసారు. ఆమె హిందూ సాంప్రదాయాన్నే గౌరవిస్తారు. అదే సాంప్రదాయం ఆచరిస్తున్నట్లు తెలుస్తోంది. హిందువులు తప్ప మరే ఇతర మతస్తుడు కూడా శివలింగాన్ని స్పృశించే అర్హత ఉండదని చెపుతారు. అందువల్లనే ఆమె బయటినుంచే శివలింగాన్ని చూసి ప్రత్యేకప్రార్థనలు చేసారు. స్వామికైలాసానంద్ గిరిజి మహారాజ్ ఆమెను దేవాలయానికి తోడ్కొని వచ్చారు. ఎలాంటి ఇబ్బందులు, కష్టాలు లేకుండా మహాకుంభ్ సజావుగా సాగాలని దేవదేవుడిని కోరినట్లు చెప్పారు. అమెరికానుంచే మాతోపాటు మహర్షి వ్యాసానంద్ వచ్చారు. లారెన్ తన పేరును కమలాగా మార్చుకున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రయాగరాజ్‌లోని మహాకుంభ్‌ప్రాంతానికి వెళతారని కైలాసానంద్ గిరి మహారాజ్ చెప్పారు. గంగా నదిలో పవిత్రస్నానం ఆచరించి త్రివేణిసంగమంలోకూడా స్నానంచేస్తారని ఆయన చెప్పారు.



ఆదివారం అధికారులు,అర్చకులతో సమీక్షిస్తున్న ఇఓ బాపిరెడ్డి


# గిరి ప్రదక్షిణకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు విస్తృతస్థాయి ఏర్పాట్లను ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం ఆలయ పరిపాలనా భవనంలోని తన ఛాంబర్‌లో అర్చకులు అధికారులతో సమీక్షించారు. ఆలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఆనవాయితి. ధనుర్మాసం ప్రారంభం అయినప్పటి నుంచి పట్టణంలో ప్రతి రోజూ గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణ భారీ ఎత్తున నిర్వహించాలని సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఎత్తునజనం హాజరౌతారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులను పరుగులు తీయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 15న కనుమ సందర్భంగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 14న గిరిప్రదక్షిణకు ముందు శూలం పల్లకి గిరి ప్రదక్షిణను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ నెల 14న సంక్రాంతి పర్వదినం సందర్భంగా అమ్మవారిని గొబ్బెమ్మగా బంగారు సింహవాహనంపై గ్రామోత్సవం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**మూడు రోజులు ఆర్జిత సేవలు రద్దు:** గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉత్సవర్లు ప్రదక్షిణకు వెళతారు కాబట్టి మూడు రోజుల పాటు భక్తుల ఆర్జీత సేవలు రద్దు చేసినట్లు ఆలయాధికారి టి.బాపిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 14,15 తేదుల్లో మూడు కాలాల అభిషేకాలను దేవస్థానం రద్దు చేసినట్లు వివరించారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ సమీక్షల్లో ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీ ధర్‌రెడ్డి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి ఎస్ఓ నాగభూషణం యాదవ్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్‌లు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే డీజిల్ షెడ్డులలో పెరుగుతున్న సూపర్‌వైజర్ ఖాళీలు

## పనిభారంలో డీజిల్ షెడ్ సెక్షన్ ఇంజినీర్లు



**గుంతకల్లు రైల్వే,జనవరి 12,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని డీజిల్ షెడ్‌లలో కీలకమైన సూపర్‌వైజర్ కేటగిరిలో ఖాళీల స్కోర్ ఏరోజుకారోజు పెరుగుతూనే ఉంది. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో-7,ఎలక్ట్రికల్ వింగ్‌లో మరో 4వెరసి మొత్తంగా 11సెక్షన్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని గుత్తి డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో-10, ఎలక్ట్రికల్ వింగ్‌లో-3 వెరసి మొత్తం 13సెక్షన్ ఇంజనీర్ పోస్టులు,గుంతకల్లు డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో-6,ఎలక్ట్రికల్ వింగ్‌లో-7 వెరసి మొత్తం 13సెక్షన్ ఇంజనీర్ పోస్టులు, మౌలాలి డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో 2,విజయవాడ డీజిల్ షెడ్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్ వింగ్‌లలో ఒక్కోక్కటి చొప్పున రెండు సెక్షన్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెరసి మొత్తం దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మెకానికల్ వింగ్‌లో 26,ఎలక్ట్రికల్ వింగ్‌లో మరో 15 చొప్పున మొత్తం 41సెక్షన్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే వర్గాల సమాచారం. వీటిని తక్షణమే భర్తీ చేసి సిబ్బందిపై అదనపు పనిభారాన్ని నివారించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# నేటి నుంచి పలు రైళ్ల రద్దు..

**గుంతకల్లు రైల్వే,జనవరి 12,ప్రభాతవార్త:** నిర్వహణ పరమైన కారణాల వల్ల తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07032ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం ఈ నెల(13)న రద్దు చేశారు. అలాగే చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07031ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14న,మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07122ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 13న సోమవారం,షోలాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 01437ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16న,తిరుపతి నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 01438ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17న,గుంటూరు నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07181ఎక్స్‌ప్రెస్‌ను, కొల్లం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07182 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20న రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

# తిరుచానూరులో డొమెస్టిక్ గ్యాస్ పైప్‌లైన్ సరఫరాను ప్రారంభించిన సిఎం

## లబ్దిదారుల కుటుంబతో మాట్లాడి తక్షణమే ఇల్లు మంజూరు చేసిన సిఎం చంద్రబాబు



**తిరుపతి కలెక్టరేట్, జనవరి 12 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా తిరుచానూరులో నివాసం ఉంటున్న శరవణ ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులను కలిసి వారి ఇంటికి అమర్చిన డొమెస్టిక్ పైప్ లైన్ నేచరల్ గ్యాస్ (పీఎన్‌జీ) సరఫరాను సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించి స్వయంగా చంద్రబాబు టీ పెట్టాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గ్యాస్ పైప్ లైన్ గురించి అడగగా వారు ఈ గ్యాస్ పైప్ లైన్ చాలా ఉపయోగకరంగా ఉందని ప్రతి సారి సిలిండర్లు అయిపోతే మళ్ళీ సిలిండర్ తెచ్చుకునే అంత వరకు ఇబ్బంది ఉండేదని ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేదని, 24 గంటలు గ్యాస్ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. మీటరు అమర్చుతారని ఎంత గ్యాస్ వాడితే దానికి మాత్రమే ప్రతి నెల కరెంటు బిల్లు లాగా గ్యాస్ బిల్లు కట్టుకోవడానికి చాలా సులభతరంగా ఉందని తెలిపారు. వారి వృత్తి, ఆర్థిక పరమైన విషయాలను గురించి అడుగగా తాను కార్పెంటర్ పని చేస్తున్నానని ప్రస్తుతం పనులు లేక రెండు ఆవులు ఉన్నాయని తెలిపారు. వారు తమ సొంత ఇల్లు లేదని తెలుపగా అప్పటికప్పుడే రూ.3లక్షల రూపాయలు గృహ నిర్మాణ సంస్థ ద్వారా గృహాన్ని మంజూరు చేస్తూ అదనంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయలు మంజూరు చేసి పీఎంఈజీపీ క్రింద నాలుగు ఆవులకు రెండు లక్షల రూపాయలు మంజూరు పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఏపీ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఆర్ అండ్ బి మినిస్టర్ బీసీ జనార్ధన్‌రెడ్డి, చంద్రగిరి, తిరుపతి, నగరి, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరని శ్రీని వాసులు, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జేసీ శుభం బన్సల్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి పాలనలో ప్రక్షాళన తప్పదా!?

## అధికారుల 'పెత్తనం'పై పాలకమండలి ఆగ్రహం

## సిఎం ఎదుటే ఛైర్మన్, ఇఓ వాగ్వాదం ఉదంతం మరింత సీరియస్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ళలో జరిగిపోయిన నష్టాన్ని, తప్పిదాలపై ప్రక్షాళన చేసేదిశగా ఎనిమిదినెలల ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్న సమయంలో ,దేవస్థానం పరిపాలనలో కీలకంగా వ్యవహరించే పాలకమండలితో అధికారులు విభేధించడం ఇప్పుడు ఎక్కడకు దారితీస్తుందనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది. టిటిడిలో గత నిర్ణయాలపై ప్రక్షాళనకంటే తాజా పరిణామాలతో పాలనలో అధికారుల ప్రక్షాళన చేయాల్సిన దిశగా ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఇందుకు నిదర్శన ఘటనగా ఐదురోజుల క్రిందట తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో ఆరుగురు భక్తులు మృతి చెందడం చోటుచేసుకున్న అంశం తీవ్రంగా దేశవ్యాప్తంగా కలచివేసింది. మృతుల కుటుంబాలను ఓదార్చేందుకు, క్షతగాత్రులను పరామర్శించేందుకు గత గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతికి వచ్చారు. ఆ సందర్భంలో సిఎం ముందే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ జె.శ్యామలరావు మాటామాటా పెరిగి గట్టిగా విభేధించారు. ఈ పరిణామాన్ని గమనించి ఇద్దరినీ వారించిన చంద్రబాబు దీన్ని సీరియస్‌గానే తీసుకున్నారు. ఇదే ఘటనపై ఏకంగా టిటిడి ఇఒ,అదనపు ఇఒ మధ్య అవగాహనలేదని, సమన్వయంలేకపోయిందని విరుచుకుపడ్డారు. తప్పిదం జరగడానికి ఇఒ,అదనపు ఇఒ పనితీరు ,పర్యవేక్షణ సరిగా లేదనే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత స్వయంగా సిఎం నే, సీనియర్ ఐఏఎస్ అధికారి.మంచివ్యక్తిత్వం ఉన్న శ్యామలరావును ఇఒగా నియమించారు.ఆ తరువాత అదనపు ఇఒగా సీనియర్ ఐఆర్ఎస్ అధికారి, భక్తిభావం, విశ్వాసం ఉన్న సిహెచ్. వెంకయ్యచౌదరిని తీసుకువచ్చారు. కొంతకాలానికి తనకు నమ్మకస్థుడైన, దేవునిపట్ల విశ్వాసం, భక్తిభావం ,చిత్తూరుజిల్లా వాసిగా ఎంతో అనుభవం ఉన్న బిఆర్ నాయుడును పాలకమండలి ఛైర్మన్‌గా నియమించి టిటిడిలో పాత విధానాలను మార్పుచేసి, కొత్తవిధానాల అమలుచేయాలని, సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించాలనే దిశగా అడుగులు వేయాలని స్పష్టమైన సంకేతాలిచ్చి పంపారు. ఆదిలోనే టిటిడిలో అధికారులు, పాలకమండలి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే స్థాయిలో వివాదం రాజుకుంది. దీనికి తోడుగా మండేమంటకు ఆజ్యంపోసినట్లు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో ఉచిత టోకెన్లు జారీచేసేందుకు తీసుకున్న చర్యల్లో వైకుంఠద్వారాలు తెరచుకోకముందే విషాద ఘటన జరిగిపోయింది. తదనంతరం పాలకమండలి, అధికారుల మధ్య సమన్వయంలేదని, ఆధిపత్యపోరు ఉందనేది రాజకీయ చతురత కలిగిన సిఎం చంద్రబాబుకు అర్థమైంది. దీంతో ఈ వివాదం పెద్ద తలనొప్పిగా మారకముందే ఇప్పుడు టిటిడి పరిపాలనలో పూర్తిస్థాయిలో మార్పులు చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆరుగురు మృతికి, 40మందివరకు క్షతగాత్రులవడానికి టిటిడి ఇఒ పనితీరులో లోపాలు కూడా ఒక కారణమని పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సిఎంకు విన్నవించారు. సిఎం పరామర్శ సందర్భంలోనే ఇఒపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వెలిబుచ్చారు. అయితే ఇప్పటికే ఈ ఘటనలో టిటిడి జెఇఒ గౌతమి, సివి ఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు బదిలీ అనివార్యమయ్యాయి. మరో ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటుపడింది.

**ఆయన బదలీ తప్పదా!?:** తనెంతో నమ్మికొలిచే ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచుకోకముందే తిరుపతిలో జరిగిన విషాధ ఘటనపై తీవ్ర ఆగ్రహం, అసహనం చెందిన సిఎం చంద్రబాబునాయుడు నిశితంగా పరిణామాలను గమనించారు. టిటిడి ఇఒ పనితీరు ఆగ్రహం తెప్పించింది. టిటిడి పరిపాలనలో సుప్రీమ్ అయిన పాలకమండలితో సఖ్యతగా వ్యవహరించలేకపోవడం,భక్తులకు సేవలందించడంలో సహకరించడంలేదనే అంశంపై ఇఒను తప్పించాలని ఛైర్మన్ కూడా గట్టిగా సిఎంకు విన్నవించారు. తిరుమలలో ఆ ముగ్గురు కీలకుల మధ్య సమన్వయం లేదని, ఎవరికి వారే నిర్ణయాత్మక శక్తులుగా ఎదగాలని వ్యవహరిస్తుండటంతో సమస్య మరింత జఠిలమై చెడ్డపేరు మూటగట్టుకోకముందే పరిష్కారం చూపే దిశగా ఆలోచనచేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇఒను మార్పుచేసి మరింత సఖ్యతగా ,అనుభవం ఉన్న ఐఏఎస్ అధికారిని నియమించడమే మంచిదనే నివేదికలు కూడా ప్రభుత్వానికి అందాయి. ఈ నివేదిక ఆధారంగా ఆయనను తప్పించేందుకే చూస్తున్నారనేది టిటిడి వర్గాల్లో పెద్ద చర్చ జరుగుతోంది. ఇదేగాక గతనెలలోనే ఛైర్మన్ నాయుడు అమరావతి వెళ్ళి సిఎంను కలసి ఇఒ తీరుపై ఫిర్యాదు చేయడం, ఇఒను పిలిచి కలసి పనిచేసుకోవాలని ,సమన్వయం అవసరమని తనదైన మాటగా సూచించారు. అయినా మార్పు కనిపించకపోవడంతో కొంతకాలం ఉంచినా చెడ్డ పేరు వస్తుందని, బదిలీనే శరణ్యమన్నట్లు సమాచారం.

# గోవిందుని కానుకలకే కన్నం వేస్తున్న కంత్రీగాళ్లు!

## ఆధునిక పరకామణి భవనంలోనూ సిబ్బంది చేతివాటం



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు ముడుపులను కానుకలుగా సమర్పించుకున్న నగదునే తస్కరించే కంత్రీగాళ్ళు పరకామణిభవనంలో తిష్టవేశారంటే ఆశ్చర్యం కలిగించడం లేదు. ఆపదమొక్కులవాడికి ఎంతో భక్తివిశ్వాసాలతో భక్తులు తమ కష్టార్జితాన్ని కానుకలుగా రోజుకు సరాసరి 3.50కోట్లరూపాయల నుండి 4కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తోంది. ఇందులో దేశ,విదేశీ భక్తులు తమతమ కరెన్సీని సమర్పించుకుంటారు. కోట్ల రూపాయల కానుకల లెక్కింపుకు అధునాతన టెక్నాలజీ పరకామణి భవనం ఉంది. సుమారు 25కోట్లు రూపాయలు వ్యయంతో చుట్టూ నిఘానేత్రాలతో నిరంతరం పర్యవేక్షణ సాగించేలా లెక్కింపు జరుగుతుంది. విదేశీ కానుకలకు ఎంతో విలువ. ఈ కానుకలు లెక్కించేందుకు పరకామణిలో ఔట్‌సోర్సింగ్ క్రింద సిబ్బందిని నియమించుకుంటారు. ప్రస్తుతం 105మంది వరకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉండగా వీరిలో 70మంది నాలుగేళ్ళక్రిందట అప్పటి వైసిపి ప్రభుత్వంలోని టిటిడి పెద్దలు అప్పగించిన కాంట్రాక్టర్ ద్వారానే పనిచేస్తున్నారు. ఆరునెలల క్రిందట ప్రస్తుత ప్రభుత్వం మరో కాంట్రాక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించింది. వీరిలో 35మంది కొత్తవారు ఉన్నారు. మరో 35మంది తిరుపతిలోని పరకామణిలో సేవలందిస్తున్నారు. వీరికి సహాయకులుగా పరాకమణి సేవకులు ఉంటారు. ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే వారిపై పర్యవేక్షణకు డిప్యూటీ ఇఒ అధికారి, 15మంది వరకు శాశ్వత ఉద్యోగులు ఉంటారు. పరకామణి భవనంలోపల, వెలుపల నిరతంరం నిఘానేత్రాలతో విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుంది. మరీ ఇంత పటిష్ట నిఘా సమయంలోనే పరకామణిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్య 100గ్రాముల బంగారు బిస్కెట్‌ను చోరీ చేయడం దొరికిపోవడం విశేషం. ఈ కానుకల బంగారు నగలు,నగదును లెక్కించే సిబ్బంది పలువురు గతంలో చేతివాటం చూపించి విదేశీ కరెన్సీని అందినకాడికి దండుకున్న సందర్భాలు, కేసులు ఉన్నాయి. మరీ తాజాగా పట్టుబడిన పెంచలయ్యకు ఎవరు సహకారం అందిస్తున్నారనేది ఇప్పుడు సంచలనంగా మారింది. కాగా రెండు షిఫ్టుల్లో ఉద్యోగులు సేవలందిస్తున్నా, పకడ్బందీగా నిఘానేత్రాలతో 24గంటలూ పర్యవేక్షిస్తూన్నా దొంగలు దేవుని సొమ్మునే కాజేస్తున్నారంటే వీరికి ఏ శిక్ష వేయాలనేది ఆ వడ్డీకాసులవాడే నిర్ణయించాలి. ఆలయంలోపల ఉన్న ప్రధాన హుండీ కానుకలతో నిండిపోతుంటుంది. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు.

# పాతబకాయిలు విడుదల చేసిన సిఎంకు ధన్యవాదాలు

**విజయవాడ, జనవరి 12, ప్రభాతవార్త :** సంక్రాంతి కానుకగా రు.1300 కోట్ల పాతబకాయిలు విడుదల చేసిన ఆంధ్రరపదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు మాట్లాడుతూ ఉద్యోగులకు మేలు చేసిన ముఖ్యమంత్రి ఐఆర్ ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని, రు.25వేల కోట్ల బకాయిలకు గాను రు.1300 కోట్లు మాత్రమే విడుదల చేశారని మిగిలిన మొత్తాన్ని విడుదల చేయాలని కోరారు. అలాగే రిటైరైనవారి బెనిఫిట్స్ చెల్లింపు, ఏపిజిఎల్ఐ బాండ్స్ ద్వారా రావాల్సిన నగదు చెల్లింపు, సరెండర్‌లీవ్‌లకు సంబంధించిన బకాయిల చెల్లింపు, పెండింగ్ డిఏలు చెల్లింపు లు చేయాలన్నారు. అలాగే పిఆర్‌సి కమిటీరిపోర్టు వెంటనే ప్రభుత్వానికి నివేదించేలా ఆదేశాలిచ్చి ఉద్యోగులకు మంచి ఫిట్‌మెంట్ ఇవ్వాలని సిఎంను కోరారు.



# నకిలీ సిగరెట్ల విక్రయ ముఠా పట్టివేత

## రూ.2 కోట్ల విలువ చేసే సరుకు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, జనవరి 12, ప్రభాత వార్త:** ప్రముఖ బ్రాండ్లకు చెందిన సిగరెట్లకు నకిలీలు తయారు చేసి విక్రయాలు జరుపుతున్న ముఠా సభ్యుడు ఒకరిని నెల్లూరు జిల్లా విజిలెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం నగరంలోని రామలింగాపురం సమీపంలో ఉన్న ఒక గోదాముతో పాటు నగర శివాలల్లోని ఇనమడుగు సెంటర్ వద్ద ఉన్న ఒక ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలోనూ సోదాలు నిర్వహించారు. రామలింగాపురం గోదాములో విక్రయాలు జరిపేందుకు సిద్ధంగా ఉంచిన ప్రముఖ బ్రాండ్లకు చెందిన రూ. 1,73,59,600 విలువచేసే సిగరెట్ ప్యాకెట్లను, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో రూ. 47,52,000 విలువచేసే నకిలీ సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

చెన్నై నగరానికి చెందిన కమల్ తివారి అనే వ్యక్తి గత కొంతకాలంగా ఉత్తరాది రాష్ట్రాల నుండి ఈ నకిలీ బ్రాండ్ సిగరెట్లు ఇక్కడకు తీసుకొచ్చి విక్రయాలు జరుగుతున్నాడని విజిలెన్స్ సిబ్బంది విచారణలో వెల్లడైంది. ఇక్కడ విక్రయాలు నిర్వహించేందుకు జగదీష్ అనే వ్యక్తిని మేనేజర్‌గా ఏర్పాటు చేసు కొని నెల్లూరు జిల్లాతో పాటు పక్క జిల్లాలకు కూడా ఈ నకిలీ సిగరెట్లను సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నామని, కమల్ తివారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని విచారిస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

# డాక్టర్ ప్రభావతిపై లుక్ అవుట్ నోటీసులు

## త్రిబుల్ ఆర్ కేసులో బిగిస్తున్న ఊచ్చు

**విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ ఉపసభాపతి, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి, అంతమొందిం చేందుకు యత్నించిన కేసులో కీలక నిందితురాలైన గుంటూరు జీజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిపై లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆమె విదేశాలకు పారిపోయే అవకాశం ఉండటంతో కేసు దర్యాప్తు అధికారి,ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం.డాక్టర్ ప్రభావతి అరెస్టుకు నాలుగు ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలిస్తున్నారు. అప్పట్లో వైకాపా ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి, తీవ్రంగా గాయపరిచారు. ఆయన శరీరంపై గాయాలేమీ లేవంటూ డాక్టర్ ప్రభావతి తప్పుడు ధ్రువీకరణ పత్రం జారీ చేశారన్నది అభియోగం. జీజీహెచ్‌లో అప్పట్లో రఘురామకు వైద్యపరీక్షలు చేసిన వైద్యు లు ఆయన రెండు పాదాలు కమిలిపోయి ఉన్నట్లు కేస్ షీట్‌లో పేర్కొనగా, ఆ వాస్తవాలన్నింటినీ మెడి కల్ బోర్డు కప్పిపుచ్చుతూ రఘురామ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, బయటకు కనిపించే గాయా లేవీ లేవని, కొట్టడం వల్ల ఎలాంటి గాయాలు కాలేదని మోసపూరిత నివేదిక సమర్పించింది. రఘురా మను కోర్టులో హాజరుపరచడానికి ముందు వైద్యపరీక్షల నిమిత్తం జీజీహెచ్ కార్డియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బేతం రాజేంద్రను సీఐడీ కార్యాలయానికి పిలిపించారు. ఆయనపై నాటి ఏఎస్పీ విజయ్‌పాల్‌తో పాటు సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రభావతి ఒత్తిడి తెచ్చి , మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌పైసంతకం చేయించుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంతో ఆమె పాత్ర కీలకమని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. ముందస్తు బెయిల్ కోసం ప్రభావతి దాఖలుచేసిన పిటిషన్‌ను ఈ నెల 10న ఏపీ హైకోర్టు కొట్టేసింది.దీంతో తనను ఏ క్షణమైనా అరెస్టుచేసే అవకాశముందనే ఉద్దేశంతో ఆమె అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

# నేటి నుండి దుర్గమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 12, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం కమనీయంగా శ్రీ శివకామసుందరి, నటరాజస్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్సవం నిర్వహించారు. శనివారం నుండి వేదోక్తంగా ప్రారంభమైన ఆర్ద్రోత్సవాల్లో భాగంగా ఉదయం నుండి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు కళ్యాణక్రతువును నిర్వహించారు. అనంతరం శ్రీ శివకామ సుందరి సమేత నటరాజస్వామివార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు, వేదపండితులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది

**దుర్గమ్మవారికి వెండిబిస్కెట్లు కానుక:** దుర్గమ్మవారికి విజయవాడకు చెందిన చల్లపల్లి అనీశ్వర కృష్ణ, కుటుంబసభ్యులతో కలిసి 3192గ్రాముల బరువైన వెండి బిస్కెట్లను ఇఓ కె రామచంద్రమోహన్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, వేదాశ్వీరచనాలు పలికారు.

**దుర్గమ్మ ఆలయంలో నేటినుండి సంక్రాంతి ఉత్సవాలు:** దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం నుండి 3 రోజులపాటు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. సోమవారం ఉదయం బోగిమంటలు చినరాజగోపురం వద్ద నెలవైయున్న శ్రీ లక్ష్మీ



పాల్గొన్నారు. ఈనెల 13వ తేదీ వరకు ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్ర మోహన్ వెల్లడించారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్సవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు.

దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి: దుర్గమ్మవారిని ఆదివారం కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లలిత దరి శ్ంచుకున్నారు. వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశ్వీచనాలు పలికారు.

గణపతి స్వామివారి మందిరం వద్ద నిర్వహిస్తామన్నారు. హరిదాసు సంకీర్తనలు, బసవనల (గంగిరెద్దుల) విన్యాసాలు, పలు సాంస్కృతిక కార్యరకమాలు నిర్వహిస్తామన్నారు. 7వ అంతస్తు శ్రీ మలికార్జున మహామండపం వద్ద బొమ్మల కొలువు, సాయంత్రం 5.30 గంటలకు గొబ్బెమ్మల ఏర్పాటు, బోగిపండ్లు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మ వారి ఆలయం, ఆలయప్రాంగణంలోని ఉపాలయాలన్నింటిని పూలదండలతో చూడముచ్చటగా అలంకరించారు.

# విద్యుత్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ నుంచి ఊరట..

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తుకార్లు, ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి నూరుశాతం లైఫ్‌ట్యాక్స్ మినహాయిస్తూ ఉత్తర్వు జారీచేసింది. గత ఏడాది డిసెంబరు 11న ఏపీ సస్టెయినబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 ని ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. అది కొనసాగినంత కాలం అంటే 2029 వరకు ఈ రాయితీ వర్తిస్తుందని పేర్కొంది.

ప్రస్తుతం ద్విచక్ర వాహనాలకు లైఫ్‌ట్యాక్‌స 12% ఉంది. ఈవీలకు ఈ పన్ను ఉండదు. ఉదాహరణకు ఓలా ఎస్ 1 ప్రో ధర రూ.1.35 లక్షల వరకు ఉంది. దీనికి 12% అంటే. రూ. 16200 మేర ఊరట లభిస్తుంది. కార్లకు నాలుగు శ్లాబుల్లో ఈ పన్ను వసూలు చేస్తున్నారు. రూ.5 లక్షలలోపు ధర ఉన్న కారుకు 13% రూ.5-10 లక్షల మధ్య కార్లకు 14%. రూ.10-20 లక్షల మధ్య కార్లకు 17% రూ.20 లక్షల కంటే ఎక్కువ ధర ఉండే కార్లకు 18% లైఫ్‌ట్యాక్స్ ఉంటుంది. ఈవీలకు ఈ పన్ను మినహాయిస్తారు. ఉదాహరణకు టాటా నెక్సాన్ ఈవీ కారు ధర రూ.12.5 లక్షలు ఉండగా దీనికి రూ.2.12 లక్షలు పన్ను మినహాయింపు లభిస్తుంది. బీవైడీ సీల్‌ఈవీ ధర రూ.41లక్షలు ఉండగా దీనికి రూ.7.38 లక్షలు పన్ను చెల్లించాలి.

ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఆ సొమ్ము కొనుగోలుదారుకు మిగిలినట్లే. జీవితపన్ను రాయితీ హైబ్రిడ్ విద్యుత్ నాలుగు చక్రాల వాహ నాలకు వర్తించదని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. బ్యాటరీతోపాటు,పెట్రోల డీజిల్‌తో కూడా నడిచే వాహనాలు ఈ కోవలోకి వస్తాయి.

13-1P◻g7exHMNWJQE.qxd:13-1P◻g7exHMNWJQE.qxd 01/01/01 9:42 AM Page 1



# ఐలోని మల్లన్న ఉత్సవాలకు బారులు తీరిన భక్తజనం



## నేడు భోగి పండుగ

ఐనవోలు, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా ఐనవోలు శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయం విరజల్లు తుంది.ప్రతి ఏటా మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు అత్యంత వై భవంగా ఉత్సవాలు జరుగుతాయి . ఆదివారం ధ్వజరోహణంతో ఉత్సవాలు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఐనవోలు వైపు దారి పట్టి త రలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తజనంతో సందడిగా మారింది. ఉదయం తెల్లవారు జామున భ క్తులు ఆలయానికి చేరుకొని విడిది చేశారు.వేకువ జామునే అర్చకులు స్వామి వారికి మేలుకొలుపు తర్వా త శైవాగమ పద్ధతిలో అభిషేకాలు స్వామివారి కళ్యాణం,రుద్రాభిషేకా లు నిర్వహించారు.భక్తులు పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామాగ్రి ముట్ట చెప్పారు.ఒగ్గు పూజారులు పట్నా లు వేసి పూర్వీకులను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి శివతాండవం చేస్తూ ఆల యం చుట్టూ ప్రదక్షణ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తజనంతో పోటెత్తింది.

**స్వామివారికి ప్రత్యేక పూజలు..**

స్వామివారికి ఒగ్గుపూజారుల మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అర్చకులు నూతన వస్త్రాలంకరణ, విగ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, ధ్వజరోహణం, మహ న్యాస పూర్వక, ఏకదశ రుద్రా భిషేకం, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.

**విధుల్లో ఆయా శాఖల అధికారులు..**

రెవెన్యూ,ఎక్సైజ్,వైద్య, ఆర్‌డబ్ల్యూఎస్,పోలీస్ శాఖల అధికారులు జాతరలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా వరంగల్ ఈస్ట్‌జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్, మాము నూర్ ఏసిపి తిరుపతి నేతృత్వంలో ప ర్వతగిరి సీఐ రాజగోపాల్,ఎస్సై పస్తం శ్రీనివాస్ జాతర నిర్వ హణను పర్య వేక్షించారు. మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్ మార్నేని... వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు,అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగ తం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాక ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్‌తోపాటు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యు లకు శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలందజేశారు.

## ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలకు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భోగి, మకర సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. భోగి పండగ సందర్భంగా వేసే భోగిమంటలు అందరి జీవితాల్లో భోగభాగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం.. పుణ్య కాలమని, ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణలో ప్రజాప్రభుత్వ ఏర్పాటు ఏళ్లోనే సంక్షేమ పథకాలతో ముందుకుపోతుందని గుర్తు చేశారు. ప్రతి రైతు కుటుంబం ఆనందంగా గడుపుతున్నారని.. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి, సన్నవడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా రూ.12 వేలకు పెంచడం, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ. 12 వేల ఆర్థిక సహాయం, కొత్త రేషన్‌కార్డులు, ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఈ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించొద్దు

### పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో పీఆర్టీయు టీఎస్ సమావేశం జరిగింది. సంఘం అధ్యక్షుడు వేంరెడ్డి దిలీప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ గురు కులాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న పాఠశాలల పనివేళలపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఉత్తర్వులిప్పిస్తామని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులకి బోధనేతర పనులు లేకుండా, అన్ని కాలేజీలకి కేర్‌టేకర్లను నియమించేలా యత్నిస్తున్నామన్నారు.

## పామాయిల్ విస్తరణతోనే స్వావలంబన

### ప్రభుత్వ సలహాదారు బిఎన్ రావు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: పామాయిల్ సాగు విస్తరణ ద్వారానే వంట నూనెల ఉత్పత్తిలో స్వావలంబన సాధించగలం గుతుందని పామాయిల్ సాగు నిపుణులు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ బి.ఎన్.రావు తెలిపారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ఆయిల్‌పామ్ సాగు, ప్రాసెసింగ్, ఆహార, ఆహారేతర రంగాల్లో ఉపయోగాలు అనే అంశంపై జరిగిన జాతీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎకరానికి ఏటా కనీసం లక్ష రూపాయల వరకూ నికరమైన ఆదాయం వస్తుందన్నారు. ఏ ఇతర పంటల్లో లేని విధంగా ఆయిల్‌పామ్ రైతులకు నిరంతర ఆదాయం వస్తుందని చెప్పారు. అయితే ఏడాది పొడవునా కాలువ, బోరు నీటి సదుపాయం పుష్కలంగా ఉండి, 30 ఏళ్ల పాటు నీటి సమస్య ఉండదనుకున్న రైతులే పామాయిల్ సాగు చేపట్టాలని సూచించారు. పామాయిల్ ఉత్పత్తికి సంబంధించిన శాస్త్రవేత్తలు, ప్రాసెసింగ్ శాస్త్రవేత్తలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పరిశోధనా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీసీఎంబీ విశ్రాంత ప్రిన్సిపల్ సైంటిస్ట్, అగ్రి హార్టీ కల్చర్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఏవీ రావు వాతావరణ పరిస్థితి మార్పు వెల్లడించారు. పరిశో ధనల లేమి కారణంగా పామాయిల్ సాగులో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.

## పండుగ వేళ 5 లక్షల మందికిపైగా గమ్యస్థానాలకు చేర్చిన ఆర్‌టిసి

### ఇప్పటికే గమ్యాలకు చేరుకున్న 5వేల స్పెషల్ బస్సులు

### బస్సుల సంఖ్యను పెంచాలంటున్న ప్రయాణికులు

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ ఆర్‌టీసీ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీలకు సౌకర్యార్థం స్పెషల్ బస్సులను నడుపుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా గత రెండు రోజులుగా పండుగ నేపథ్యంలో సుమారు 5 లక్షల మందికి పైగా ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు చేర్చినట్టు అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌కి స్పెషల్ బస్సులను నడుపుతున్న సంగతి తెలిసిందే. పండుగ నేపథ్యంలో 6432 స్పెషల్ బస్సులను నడపాలని టీజీఎస్ఆర్‌టీసీ నిర్ణయించింది. ఈ నెల 10 నుంచే ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇప్పటి వరకు 5వేలకిపైగా బస్సులు ప్రయాణీకులను తమ గమ్య స్థానాలకు చేర్చింది. నేడు(సోమవారం) కూడా రద్దీ కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో మరికొన్ని బస్సులను అదనంగా ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయాన్ని ప్రయాణీకులు వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. రైళ్లు ఎక్కువగా లేకపోవడంతోపాటు ప్రైవేటు వాహనదారులు విపరీతంగా రేట్లను పెంచిన నేపథ్యంలో ఎక్కువ మంది ప్రజా రవాణా అయిన ఆర్‌టీసీ వైపు మొగ్గుచూపుతున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

## పాలమూరు-డిండి ప్రతిపాదన రద్దు చేసుకోవాలి

### పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 12, ప్రభాతవార్త: ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గోదవరి కృష్ణ నదులు స్వాదీన ఉత్తర్వుల రద్దు కోసం రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. పాలమూరు డిండి ప్రతిపాదన రద్దుచేసుకోవాలని, గోదావరి కృష్ణా నదుల అనుసంధానం మానుకోవాలని, తెలంగాణకు కృష్ణానది నీటి వాటా పెంచడంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సగం శ్రీశైలం నుండి సగం జూరాల ఎగువ నుండి చేపట్టి రెండు జిల్లాల నీటి సమస్య తీర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పాలమూరు డిండి ప్రతిపాదన రద్దుచేసుకోవాల డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. అదే విధంగా .అచ్చంపేట లిపులో రుషల్ చెరువును రిజర్వాయర్‌గా చేపట్టి భూముల ముంపు నివారించాలని, నిర్వాసితులకు భూమి ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రానికి సాధించిన నీటిని రాష్ట్రంలోపల న్యాయమైన ప్రాతిపదికలతో పున పంపిణీ చేసి వినియోగంలోకి తేవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా విడుదల చేస్తున్న అన్ని నివేదికలు ప్రామాణికమైన జీవన రంగాల ప్రగతిలో తెలంగాణలో మహబూబ్‌నగర్ జిల్లా వెకనబడి వుందని చెబుతున్నాయని అన్నారు.

## రామాంతాపూర్‌లో దారుణం

### మతిస్థిమితంలేని మహిళపై అత్యాచారం

వెల్దుర్తి, జనవరి 12, ప్రభాతవార్త: మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్‌లో 44వ జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహం వెనక మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు యువకులు అత్యాచారం చేసిన సంఘటన సీసీ టీవీ ఫుటేజీలో ఆదివారం వెల్లడైంది. రామాంతాపూర్‌కు చెందిన స్వామి తన పశువులు కనబడడం లేదని ఈ నెల 10న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో రామాంతపూర్‌లో హంస దాబాలోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు చూస్తుండగా మతిస్థిమితంలేని మహిళపై జరిగిన అత్యాచార సంఘటన వెలుగు లోకి వచ్చింది. రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మతిస్థిమితంలేని మహిళపై సామూహిక అత్యాచారం సంఘటనపై విచారణ చేపట్టామని తెలిపారు. ఈ నెల 8న ఈ ఘటన జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించామన్నారు. త్వరలోనే అరెస్ట్ చేస్తామని సీఐ తెలిపారు. బాధిత మహిళను పోలీసులు భరోసా సెంటర్‌కు తరలించారు.

## విమలక్కపై కామెంట్లు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### అరుణోదయ రాష్ట్ర కార్యవర్గం

హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 12, ప్రభాతవార్త: వివిధ ప్రజా సమస్యలపై పోరాటాల్లో ముందుండి గొంతులో రక్తాలు కారుతున్నా, తెలంగాణ సాధన పోరాటాన్ని భుజాలకెత్తుకొని, బహుజన బతు కమ్మగా, ప్రజా గాయనిగా పేరును సంపాదించిన విమలక్కపై సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక స్త్రీని, అదీ ఒక సీనియర్ సిటిజెన్‌ను,అదీ ప్రజల కోసమే జీవితాంతం పాటై,ఆటై,మాటై, పోరాటమై నిలిచిన విమలక్క పై ఈ దుర్మార్గమైన కామెంట్ ను ఖండిస్తూ, ఈ దుర్మార్గున్ని సైబర్ నేరస్తుడిగా పరిగణించి శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తన పోస్టును ఉపసం హరించుకొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిచో తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిం చారు. దీనిపై సైబర్ క్రైమ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కూడా అరుణోదయ రాష్ట్ర కార్యవర్గం తీర్మానించిందని తెలియజేస్తున్నాం. ఈ సంద ర్భంగా ఎవరికైనా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి ప్రజాస్వామిక హక్కు ఉందని చెబుతూనే బూతులు, శీలహననం కామెంట్లు, దుర్భాషలు విషయాలను పక్కదారి పట్టిస్తాయని పేర్కొన్నారు. ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక(విజృం భణ), స్త్రీ విముక్తి లో భాగమైన అరుణోదయ 'వర్గీకరణకు సై అందాం మాలమాదిగల మొకట వుదాం'అంటూ ఒక సిడి రూపొందించి విడుదల చేసింది. రిజర్వేషన్ల సమర్థిస్తూ ఎస్సి సామాజిక వర్గంలో వర్గీకరణ ద్వారా అందరికీ సామాజిక న్యాయం అందాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రబోదించిన సామాజిక న్యాయానికిది ప్రామాణికమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా 'రిజర్వేషన్‌లు వర్గీకరణ ప్రజాస్వామిక హక్కులు' అనే పుస్తకం విడుదల చేసింది. న్యాయమైన, చట్టబద్ధమైన అంశాలుంటే స్వీకరించి మార్చు కుంటానని తెలియజేసింది. వంద పూలు వికసించాలి వేల భావాలు ఘర్షించాలని ఆశిం చింది. ప్రొఫెసర్ హర గోపాల్, అరుణోదయ రాష్ట్ర నాయకుడు రమేశ్ పోతుల, అధ్యక్షుడు మల్సూర్, జీవన్‌కుమార్, గంగారత్నం, రాకేశ్ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిఎం రేవంత్‌రెడ్డి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్‌లో ఉన్నాయి: ఎమ్మెల్సీ కవిత

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 12: సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్‌లో ఉన్నాయి. అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపుతున్నట్లున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్‌లో ఆదివారం ఆమె మాట్లాడుతూ..గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారు. కానీ, ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ వమ్ము చేస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయని ఆరోపించారు. మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ప్రశ్నించారు. గంగా జమునా తెహజీబ్‌లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని మండిపడ్డారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది? మైనారిటీ డిక్లరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. రూ.3000 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షాదీ ముబారక్ కింద రూ.1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొట్టారని విమర్శిం చారు. బీఆర్ఎస్ హయాంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు.

## ప్రధానోపాధ్యాయుడిపై దాడి కేసు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలి

### తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్




ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 12, ప్రభాతవార్త: తుక్కుగుడా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే శిక్షి ంచాలని ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది.

ఈ సమావేశంలో ప్రొ.హరగోపాల్, ప్రొ. లక్షీ ్మనారాయణ, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, కిష్టప్ప, న్యాయవాది విష్ణు, ప్రొ, నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు రాములు, అనిల్ కుమార్, సోమయ్య, శ్రీపాల్‌రెడ్డి, వెంకన్న,నన్నెబోయిన తిరుపతి, లింగారెడ్డి, యాదగిరి, వెంకట్ , శంకర్, అశోక్ కుమార్, కె.ఎస్ ప్రదీప్, రవి కుమార్, రామకృష్ణ , ఆజాద్, మహేష్, విజయ్,, రఘునందన్ ,మామిడి నారాయణ, లక్ష ్మణ్ సింగ్, రాజయ్య, కిషన్ రావు,దామోదర్, తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొ.లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొని ఈ తీర్మానాలను ఆమోదించారు. అదే విధంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో కళాశాలలో విశ్వవిద్యాలయాల్లో సమావేశాలు జరిపి మతోన్మాద శక్తుల జోక్యాన్ని వివరిస్తూ, ఖండిస్తూ బ్లాకు బాడ్జెస్ ధరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా మండల జిల్లా, రాష్ట్ర స్థాయిలలో మతోన్మాద శక్తుల జోక్యం ఆపడానికి ఆఫీసర్లు, టీచర్స్, పౌర సమాజ వ్యక్తులతో ప్రభుత్వమే కమిటీలు వేయాలని, మతాలకు సంబంధించిన విగ్రహాలు, గుర్తులు విద్యాసంస్థలలో ఏర్పాటు చేయకూడదని, విద్యాసంస్థలలో టీచర్స్ మధ్య గాని, విద్యార్థుల మధ్య గాని కుల వివక్ష, కుల దురహంకార భావజాలాన్ని భావ జాలానికి వ్యతిరేకంగా అందరం కలిసి పోరాడాలని సమావేశం పిలుపు నిచ్చింది.



వ్యవసాయ విద్యాలయంలో తనిఖీలు చేస్తున్న అటవీ శాఖ అధికారులు

## వ్యవసాయ వర్సిటీలో పులి ఆనవాళ్లు లేవు

### తేల్చేసిన అటవీశాఖ అధికారులు

### ఆ జంతువు ఏమిటో త్వరలో నిర్ధారిస్తాం

హైదరాబాద్ (అత్తాపూర్) జనవరి 12, ప్రభాతవార్త: రాజేంద్రనగర్ వ్యవసాయ విద్యాలయంలో సంచరిస్తున్నది పులి కాదని అటవీ శాఖ అధికారులు తేల్చే శారు. శనివారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లిన గగన్‌పహాడ్ బస్తీకి చెందిన ఓ వ్యక్తికి ప్రొ. జయశంకర్ విగ్రహం వద్ద పులి దర్శనమిచ్చిందని, ఆ చిరుత అతని ముందు నుంచి నడుచుకుంటూ పొదల్లోకి వెళ్లినట్లు చెప్పడంతో వీధిలో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, వాకర్స్‌తో కలిసి పులి వెళ్లిన ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడ అడుగుజాడలను చూసినవారు అది నిజంగానే పులి ఆనవాళ్లే అని అనడంతో అటు విద్యార్థులు, ఇటు స్థానికులను భయాందోళను గురిచేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆదివారం వ్యవసాయ విద్యాలయంలోని పులి సంచరిస్తుందన్న ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిరుత సంచరిస్తుందని చెప్పిన ప్రాంతాన్ని పరిశీలించామని అయితే అక్కడ పడిన ఆనవాళ్లు పులివీ కాదని తేల్చి చెప్పారు. ఎటువంటివి ఆనవాళ్లు లేవని, వ్యవసాయ విద్యాలయంలో సంచరిస్తున్న ఆ జంతువును గుర్తించడానికి ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని జంతువు ఎలాంటిదో నిర్ధారణకు వచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## తగ్గనున్న విద్యుత్ పంపిణీ నష్టాలు

### ఓపెన్ యాక్సిలరీ చార్జీల హేతుబద్ధీకరణ

### వినియోగదారులకు మెరుగైన సేవలు

### కొత్త నిబంధనలు తెచ్చిన విద్యుత్ మంత్రిత్వ శాఖ

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించడంతో పాటు, ఓపెన్ యాక్సలరీ చార్జీల హేతుబద్ధీకరణ, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ప్రధానంగా గ్రీన్ హైడ్రోజన్ తదితర వాటితో విద్యుత్ ఉత్పత్తి చేపట్టే వాటికి ఇంధన ఇంటెన్సిటివ్‌ను ఇవ్వడంతో పాటు, పరిశ్రమలకు వ్యాపారాన్ని సులభతరం చేస్తోంది. ఇదే సమయంలో ఇంధన పరివర్తన మరియు భద్రతను పెంచేలక్ష్యంతో విద్యుత్ మంత్రిత్వ శాఖ అవసరమైన చర్యలు చేపట్టింది. ఈ నిబంధనలు, విద్యుత్ పరివర్తన మరియు భద్రతను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా, పంపిణీ కంపెనీల నష్టాలను తగ్గించేందుకు దోహద పడతాయని మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఇప్పటికే చేపట్టిన చర్యల కారణంగా 2014లో 27 శాతం ఉన్న పంపిణీ నష్టాలను 2022-23 కాలంలో 15.41కి గణనీయంగా తగ్గించడంలో సహాయపడ్డాయి. కొత్త నిబంధనల ప్రకారం, ఇంటర్‌స్టేట్ ట్రాన్స్మిషన్ సిస్టంలో 25 ఐదు మెగావాట్ల కంటే తక్కువ లోడ్ కలిగిన వినియోగదారులు మరియు ఎనర్జీ స్టోరేజి సిస్టం పదిమెగా వాట్లను ఇప్పుడు స్థాపించుకోవడమే కాకుండా వాటిని నిర్వహించుకునే వీలును కల్పిస్తోంది. లైసెన్స్ అవసరం లేకుండా ట్రాన్స్మిషన్లు. ఇప్పటికే ఉత్పత్తిచేసే కంపెనీలు తదితర వాటికి అందుబాటులోకి తెస్తోంది. ఇది మరింత సరసమైన విద్యుత్‌తో పాటు, మెరుగైన గ్రిడ్ విశ్వసనీయత నుండి ప్రయోజనం పొందగలదని భావిస్తోంది. ఫలితంగా విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించి, వాటి సాధ్యతను పెంచుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా వినియోగదారులకు మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి దారితీస్తుందని అన్నారు. పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి, ఉద్యోగాల సృష్టిని పెంచడానికి, పునరుత్పాదక శక్తిని స్వీకరించడాన్ని వేగవంతం చేయడానికి, తద్వారా ఉద్గారాలను తగ్గించడానికి ఈ మార్పుల సామర్థ్యాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు. కొత్త నిబంధనలలోని మరో కీలక అంశం ఓపెన్ యాక్సరీ ఛార్జీల హేతుబద్ధీకరణ చేపటుతోంది. కొన్ని రాష్ట్ర నియంత్రణ కమిషన్లు విధించిన అధిక ఛార్జీలు గతంలో వినియోగదారులచే ఓపెన్ యాక్సలరీలను సమర్థవంతంగా ఉపయోగిం చడాన్ని అడ్డుకున్నాయి. అదనం గా, నియమాలు ఖర్చు ప్రతిబింబించే టారిఫ్లను తప్పనిసరి చేయడం ద్వారా విద్యుత్ రంగం ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తాయని స్పష్టం చేస్తున్నారు. ఆమోదించ బడిన వార్షిక రాబడి అవసరాలు మరియు ఆమోదించబడిన టారిఫ్ల నుండి అంచనా వేయబడిన వార్షిక రాబడి మధ్య ఏదైనా అంతరం సహజ వైపరీత్యాల వంటి అసాధారణ పరిస్థితులలో మినహా కనిష్టంగా ఉంచబడు తుందని వారు నిర్ధారిస్తారు. ప్రస్తుతం ఉన్న ఆదాయ అంతరాలను సకాలంలో పరిసమాప్తికి నిబంధనల ఫ్రేమ్‌వర్కును అందిస్తాయి.

## ప్రభుత్వం 1/2005 చట్టాన్ని రద్దు చేయాలి

### ప్రాథమిక స్థాయిలోనే తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల పోస్టులను మంజూరు చేయాలి

### ఆర్‌యుపిపి రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో వెంటనే 1/2005 చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యూపీపీ తెలం గాణ) డిమాండ్ చేసింది. ప్రాథమిక స్థాయిలోనే తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల పోస్టులను మంజూరు చేయాలని ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షులు మహ మ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి గుల్లపల్లి తిరుమల కాంతికృష్ణ డిమాండ్ చేశా రు.ఆర్‌యూపీపీ రాష్ట్ర కార్యవర్గం ఆదివారం నూతన కార్య వర్గాన్ని ఎన్నుకుంది. హైదరాబాదులో జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో సీనియర్ సభ్యులు కమటం లక్ష్మణ్‌గౌడ్, ఇలావుద్దీన్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. సమావేశంలో అబ్దుల్లా రాష్ట్ర అధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాంతి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కోశాధికారిగా నాగుల బిక్షపతి ఎన్ని కయ్యారు. ప్రభుత్వం వెంటనే 1/2005 చట్టాన్ని రద్దుచేయాలని.. మిగిలి పోయిన 670 భాషాపండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ)లుగా ప్రక టించి పదోన్నతులు కల్పించాలని తీర్మానించినట్టు తెలిపారు.

## రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ సర్కారు

### నాయకులు గ్రామాల్లోకి వస్తే ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని నిలదీయాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రేవంత్‌రెడ్డి సర్కారు రైతులను నట్టెట ముంచి సిగ్గులేకుండా సంబరాలు చేయమంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డితో పాటు రాహుల్ గాంధీ సైతం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని బహిరంగ చర్చకు సిద్ధామా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని నిలదీయాలన్నారు. మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వల్సి ఉండగా ఒక్క పంటకు కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీలో సైతం కూలీలకు నష్టం చేస్తున్నారని తెలిపారు. దేవుళ్ల మీద ప్రమాణం చేసిన సిఎం నేటికీ పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయలేదన్నారు.రేవంత్‌రెడ్డి బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయాలన్నారు.

రైతులను అడుగడుగునా దగా చేస్తూ నట్టెట ముంచుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారును రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సిఎం రేవంత్‌రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించేందుకు హింసా రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. కౌశిక్‌రెడ్డి, అల్లు అర్జున్ ఇళ్లపై బిఆర్‌ఎస్, బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ గుండాలు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం కంటే సిఎంకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయని...రాష్ట్రాన్ని రావణకష్టంగా మారుస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వా దాడుల సంస్కృతి మారకుంటే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు. రాష్ట్రపతి పాలన పెట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలన్నారు. రాష్ట్రంలో క్రైం రేటు 23 శాతం పెరిగిందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, పార్టీ నాయకులు గుండు భూపేష్, కొండం సంపత్‌రెడ్డి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 9, 10 తేదీల్లో ఎఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు

### సంఘం రాష్ట్ర కార్యాలయంలో కరపత్రాల ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్‌ఎఫ్) జాతీయ సమావేశాలు హైదరాబాద్‌లో జరగనున్నాయి. జాతీయ సమితి సమావేశాలను ఫిబ్రవరి 9, 10 తేదిల్లో హైదరాబాద్ నగరంలో నిర్వహించాలని ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కమిటీ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగే ఎఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని ఫెడరేషన్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం-2020 పేరుతో విద్యను పూర్తిగా తమ ఆధిపత్యంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ.. విద్య కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, వ్యాపారీకరణతోపాటు కాషాయికరణను ప్రోత్సహించే నిర్ణయాలు చేస్తుందని మండిపడ్డారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు.తక్షణమే జాతీయ నూతన విద్యావిధానాన్ని ఉపసహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

13-1pg10exHB.qxd:13-1pg10exHB.qxd 01/01/01 9:24 AM Page 1





## వరల్డ్ బ్యాడ్మింటన్.. సెమీస్‌లో భారత్ స్టార్ జోడీ ఓటమి

**ఢిల్లీ:** కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనుకున్న భారతబ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయి రాజ్-చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో సాత్విక్-చిరాగ్ జంట సెమీ ఫైనల్లో పరాజయం పాలైంది. కౌలాలంపూర్‌లో జరిగిన సెమీ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 10-21, 15-21తో దక్షిణా కొరియాకు చెందిన కిమ్ వన్ హో-సియో సెయంగ్ జే జోడీ చేతిలో ఓడింది. 40 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారాష్ట్రప్లేయర్ చిరాగ్‌స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయారు. గత ఏడాది ఈ టోర్నీలో ఫైనల్‌కు చేరిన భారతషట్లర్లు ఈసారి సెమీస్‌తోనే ఇంటిదారి పట్టారు.



## హాకీ ఇండియా లీగ్‌లో.. హైదరాబాద్ తూఫాన్స్ గెలుపు

**ఢిల్లీ:** హాకీఇండియా లీగ్‌లోహైదరాబాద్ తూఫాన్స్ జట్టు మూడో విజయం ఖాతాలో వేసుకుంది. రూర్కెలాలో హోరాహోరీగా సాగినపోరులో హైదరాబాద్ తూఫాన్స్ షూటౌట్లో సూర్మా హాకీ క్లబ్‌పై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1-1తో సమంగా నిలవగా, విజేతను నిర్ణయించేందుకు నిర్వహించిన షూటౌట్లో 4-3 గోల్స్ తేడాతో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తరఫున అమన్‌దీప్ లక్రా (40వ నిమిషంలో) గోల్ సాధించగా, సూర్మా హాకీ క్లబ్ తరఫున నికోలస్ డెల్లా (8వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టాడు.

ఆట ఆరంభంలోనే సూర్మా క్లబ్ గోల్ సాధించి ఆధిక్యంలోకి వెళ్లగా, మూడో క్వార్టర్లో హైదరాబాద్ జట్టు స్కోరు సమం చేసింది. దీంతో షూటౌట్ అనివార్యమైంది. తాజా సీజన్లో 5 మ్యాచ్‌లాడి 3 విజయాలు, 2 పరాజయాలు మూటగట్టుకున యూపీ రుద్రాస్ తరఫున ఫ్లోరిస్ (30వ నిమిషంలో), కాన్ రసెల్ (43వ నిముషంలో), టంగ్యూ కసిన్స్ (54వ నిముషంలో) తలా ఒక గోల్ కొట్టగా, ఢిల్లీ జట్టు తరఫున జాక్ వెటన్ (29వ నిముషంలో) ఏకైక గోల్ సాధించాడు.

## ఇంగ్లండ్‌తో టి20 సిరీస్‌కు.. టీమిండియా ఖరారు

**ఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో ఈ నెల 22 నుంచి తో జరగనున్న టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ఎంపిక చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ నాయకత్వంలో, 15మంది సభ్యులతో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టులో సెలక్టర్లు షమీకి చోటు కల్పించారు. దీంతో సీనియర్ పేసర్ మహ్మద్ షమీ జాతీయ జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. 2023 వరల్డ్ కప్‌లో గాయపడ్డ షమీ, ఆ తర్వాత టీమ్‌ఇండియాకు దూరమయ్యాడు. కొంత కాలం నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ)లో కోలుకున్నప్పటికీ పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించనందున సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ఇక ఇటీవల కాలంలో షమీ సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హరారే టోర్నీల్లో రాణించి సెలక్టర్ల దృష్టిలో పడ్డాడు. దీంతో షమీ ఎదురు చూపులకు ఎండ్ కార్డ్ పడింది. కాగా, దాదాపు 14 నెలల తర్వాత షమీ ఈ సిరీస్‌తో టీమ్‌ఇండియా తరపున బరిలోకి దిగనున్నాడు. కాగా యంగ్ ప్లేయర్ ఇషాన్ కిషన్‌కు మళ్లీ నిరాశే మిగిలింది. ఈ సిరీస్‌తో అయినా టీమ్‌ఇండియాలో రీ ఎంట్రీ ఇస్తాడని అనుకున్నా సెలక్టర్లు అతడికి మొండిచేయి చూపారు. 2023 డిసెంబర్‌లో ఇషాన్ కిషన్ టీమ్‌ఇండియా తరఫున ఆఖరి మ్యాచ్ ఆడాడు. ఇక 2025 ఐపీఎల్‌కు గాను అతడిని సన్ రైజర్స్ హైదరాబాద్ వేలంలో రూ.11.40 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే స్టార్ ప్లేయర్ రిషభ్ పంత్, శివమ్ దూబేను కూడా సెలక్టర్లు దూరం పెట్టారు. పంత్ స్థానంలో శాంసన్, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్లుగా ఎంపిక అయ్యారు. ఇక దూబేకు బదులుగా ఇటీవల బోర్డర్ గావస్కర్‌లో అదరగొట్టిన నితీశ్ కుమార్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. ఇక యువ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌కు ప్రమోషన్ లభించింది. ఈ సిరీస్‌లో అతడు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక 5 టీ20, 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించనుంది. టీ20 సిరీస్‌కు ఖరారు చేసిన భారత జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, నితీశ్ కుమార్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్) కాగా టీ20 సిరీస్ షెడ్యూల్ ప్రకారం తొలి టీ20 ఈ నెల 22 కోల్‌కతాలో, రెండో టీ20 చెన్నైలో 25న, మూడో టీ20 రాజ్‌కోట్‌లో 28న, నాలుగో టీ20 పుణెలో 31న, ఐదో టీ20 ఫిబ్రవరి 2 ముంబయిలో జరగనుంది.



## మహిళా వన్డేలో.. భారత్ అత్యధిక స్కోర్

### ఐర్లాండ్ మ్యాచ్‌లో 50 ఓవర్లలో 370 పరుగులు

**ఢిల్లీ:** భారత మహిళల క్రికెట్ జట్టు వన్డేల్లో తమ అత్యధిక స్కోర్ నమోదు చేసింది. మూడు మ్యాచ్ల సిరీస్లో భాగంగా ఐర్లాండ్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్ణీ 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 370 పరుగులు చేసింది. వన్డేల్లో టీమిండియాకు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఈ మ్యాచ్లో భారత టాపార్డర్ బ్యాటర్లు వీరవిహారం చేశారు. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగెజ్ (91 బంతుల్లో 102 పరుగులు, 12 ఫోర్లు) సూపర్ సెంచరీతో కదం తొక్కగా, తొలి ముగ్గురు బ్యాటర్లు స్మృతి మంధన (54బంతుల్లో 73 పరుగులు,10ఫోర్లు,2 సిక్సర్లు), ప్రతిక రావల్ (61 బంతుల్లో 67 పరుగులు, 8 ఫోర్లు, సిక్సర్),





హర్లీన్ డియోల్ (84 బంతుల్లో 89 పరుగులు, 12 ఫోర్లు) మెరుపు అర్ధ సెంచరీలతో రాణించారు. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా ప్రెండర్‌గాస్ట్, అర్లీన్‌కెల్లీ తలో 2వికెట్లు పడగొట్టగా, జార్జినా డెంప్సే ఓ వికెట్ దక్కించుకుంది.కాగా, ఐర్లాండ్‌తో ప్రస్తుతం జరుగుతున్న సిరీస్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238పరుగులు చేసింది. కెప్టెన్‌గాబీ లెవిన్ (92)ఆజట్టు తరఫున అత్యధికస్కోర్ చేసింది. లియా పాల్ (59) అర్ధ సెంచరీతో రాణించింది. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా 2 వికెట్లు, టిటాస్ సాధు, సయాలీ సత్గరే, దీప్తిశర్మ తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో భారత్ 34.3 ఓవర్లలో విజయతీరాలకు చేరింది. ప్రతిక రావల్ (89), తేజల్ హసబ్నిస్ (53 నాటౌట్) అర్ధ సెంచరీతో సత్తా చాటారు. స్మృతి మంధన (41) ఓ మోస్తరు స్కోర్ చేసింది. ఐర్లాండ్ బౌలర్ ఏమీ మగూర్ 3 వికెట్లు పడగొట్టింది. కాగా గతంలో భారత అత్యధిక స్కోర్ 2 వికెట్లు నష్టానికి 358 పరుగులుగా ఉంది. 2017లో ఇదే ఐర్లాండ్‌తో భారత్ 2 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది.



## ఐపిఎల్‌లో.. ఓపెనర్లుగా కోహ్లీ, ఫిల్ సాల్ట్

### రాయల్ ఛాలెంజర్స్ మాస్టర్ ప్లాన్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) సీజన్ 18 ప్రారంభానికి ఇంకా 2నెలల సమయం ఉంది. అయితే, ఈ సారి మెగా వేలం ద్వారా డుప్లెసిస్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీకి కొత్త ఓపెనింగ్ జోడీతో బరిలోకి దిగడం ఖాయం.అంతకంటే ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాన్ చేస్తోంది. ఈ ప్లాన్‌తో ఈసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఎవరు ఓపెనింగ్ చేస్తారో ఖరారైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ ఓపెనర్స్‌గా బరిలోకి దిగనున్నారు. ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారని ధృవీకరించారు. ఈ విషయాన్ని ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ కూడా ధృవీకరించాడు. దీంతో ఈసారి కోహ్లీ, సాల్ట్ జోడీ ఆర్సీబీకి ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో 113 మ్యాచ్‌లు ఓపెనర్‌గా ఆడాడు. 8 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు చేశాడు. అతను 45.81 సగటుతో మొత్తం 4352 పరుగులు చేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఓపెనర్‌గా నిలిచాడు. మరోవైపు ఫిల్ సాల్ట్‌కు ఇంగ్లండ్‌కు ఓపెనర్‌గా అనుభవం ఉంది. దీనికి తోడు గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఫిల్ సాల్ట్ 12 మ్యాచ్‌ల్లో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఈసారి 4 అర్ధసెంచరీలతో మొత్తం 435 పరుగులు చేశాడు. ఇప్పుడు కింగ్ కోహ్లీఫిల్ సాల్ట్‌ను కలిసి రంగంలోకి దింపాలని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాన్ వేసింది. కాబట్టి ఈసారి రాయల్ ఛాలెంజర్స్ ఓపెనర్ల నుంచి ఫైర్‌స్టార్మ్ ప్రదర్శనను చూస్తామని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## ఒక్క రన్‌తో దుబాయ్ క్యాపిటల్స్ గెలుపు

### గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిన ముంబయి ఇండియన్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషన్ లీగ్ టీ20-2025 ఎడిషన్ (రెండో ఎడిషన్) తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్. దుబాయ్ క్యాపిటల్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌కు పరాభవం ఎదురైంది. తప్పక గెలుస్తుందనున్న మ్యాచ్‌లో ఎంఐ ఎమిరేట్స్ పరుగు తేడాతో ఓటమిపాలైంది. విధ్వంసకర ఆటగాళ్లు నికోలస్ పూరన్, కీరన్ పోలార్డ్ జట్టులో ఉన్నా ముంబై ఇండియన్స్‌ను గెలిపించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన దుబాయ్ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 133 పరుగులు మాత్రమే చేసింది. దుబాయ్ ఆటగాళ్లలో బ్రాండన్ మెక్‌ముల్లెన్ (42 బంతుల్లో 58 రన్స్, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. రోవమన్ పావెల్ (25), దసున్ షనక (13), కెప్టెన్ సికందర్ రజా (10) రెండంకెల స్కోర్లు చేయగా, షాయ్ హోప్ 9, రొస్సింగ్టన్ 9, గుల్బదిన్ నైబ్ 2, ఫర్హాన్ ఖాన్ 2 (నాటౌట్) పరుగులు చేశారు. ముంబై పేసర్ ఫజల్‌హక్ ఫారూకీ 5 వికెట్లు తీయడంతో పాటు, పొదుపుగా బౌలింగ్ చేసి దుబాయ్ క్యాపిటల్స్‌ను ఇబ్బంది పెట్టాడు. అల్జారీ జోసఫ్, జహూర్ ఖాన్‌కు తలో వికెట్ దక్కింది. ఇక స్వల్ప లక్ష్య ఛేదనలో ఎంఐ ఎమిరేట్స్ కూడా తడబడింది. ఆ జట్టు 23 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఈ





దశలో కెప్టెన్ నికోలస్ (40 బంతుల్లో 60 రన్స్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తన జట్టును గెలిపించుకునేందుకు విఫలయత్నం చేశాడు. పూరన్‌కు అకీల్ హోసెన్ (31 బంతుల్లో 30 రన్స్, 2 ఫోర్లు) కాసేపు సహకరించాడు. ఆఖరి ఓవర్‌లో పోలార్డ్ (15 బంతుల్లో 16 రన్స్, నాటౌట్) ఎంత ప్రయత్నించినా గెలిపించుకోలేకపోయాడు. దుబాయ్ క్యాపిటల్స్ పరుగు తేడాతో గెలుపొందింది. నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికిఎంఐ ఎమిరేట్స్ 7 వికెట్ల కోల్పోయి 132 పరుగులకే పరిమితమైంది. ఎమిరేట్స్ ఇన్నింగ్స్‌లో ముహమ్మద్ వసీం, ఆండ్రీ ఫ్లెచర్, అల్జారీ జోసఫ్ డకౌట్లు కాగా, కుసాల్ పెరీరా 12, టామ్ బాంటన్ 7 పరుగులు చేశారు. ఓ దశలో ఎంఐ ఎమిరేట్స్ సునాయాసంగా విజయం సాధించేలా కనిపించింది. ఆ జట్టు 18 బంతుల్లో కేవలం 19 పరుగులు మాత్రమే సాధించాల్సి ఉండింది. చేతిలో ఐదు వికెట్లు ఉండేవి. ఈ దశలో గుల్బదిన్ నైబ్ (4-0-13-3), ఒల్లీ స్టోన్ (4-1-14-2) ముంబైకు గెలుపును దూరం చేశారు. 18వ ఓవర్ వేసిన గుల్బదిన్ నైబ్ రెండు కీలక వికెట్లు తీసి (పూరన్, అల్జారీజోసఫ్) కేవలం ఐదు పరుగులు మాత్రమే ఇచ్చాడు. అనంతరం 19వ ఓవర్ వేసిన ఒల్లీ స్టోన్ మరింత పొదుపుగా బౌలింగ్ చేసి కేవలం ఒక్క పరుగు మాత్రమే ఇచ్చాడు. చివరి ఓవర్ వచ్చే సరికి ముంబై గెలుపుకు 13 పరుగులు అవసరమయ్యాయి. ఆ ఓవర్లో 11 పరుగులు మాత్రమే వచ్చాయి.

# వాణిజ్యం

## కొత్త బడ్జెట్‌లో ఐటి పరిమితులపైనే ఉత్కంఠ

**న్యూఢిల్లీ, జనవరి 12:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్‌డీఏ ప్రభుత్వం మూడో సారి కేంద్రంలో అధికారం చేపట్టింది. అనంతరం తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఫిబ్రవరిలో రెండోసారి తీసుకురానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెడతారని సమా చారం. అయితే దీన్ని అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 2047 నాటికి వీక్షి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఇది ఉంటుందని భావి స్తున్నారు. బడ్జెట్‌లో



అందించే మినహాయిం పులపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు శుభవార్త చెబుతారని సమాచారం. కొత్త పన్ను విధానంలో మినహాయింపు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతారని భావి స్తున్నారు. పన్ను రేట్లు తగ్గించి సామాన్యులకు ఊరట లభిస్తుందని చెబుతున్నారు. పన్ను మినహాయింపు పరిమితిని రూ.50 వేలకు, పెద్దలకు రూ.లక్షకు పెంచే ప్రతిపాదన ఉంది. బీమా వ్యాప్తిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో 80డి సెక్షన్‌ను చేర్చుతారు. ఎందుకంటే ఆ సెక్షన్ కింద ఉన్న మినహాయింపులను చాన్నాళ్లుగా మార్చలేదు. ప్రస్తుతం పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో బీమాను ప్రోత్సహించేం దుకు చర్యలు తీసుకుంటారు. హౌసింగ్ రుణాలపై వడ్డీ మినహాయింపు పెరిగే అవకాశం ఉంది. సెక్షన్ 24బీ కింద ఈ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచే అవకాశం ఉంటుంది. తద్వారా ప్రజలు స్థిరాస్తులను కొను గోలు చేసే అవకాశాలు పెరుగుతాయి. దీని వల్ల రియల్ ఎస్టేట్ రంగంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ముందుకు పయనించే అవకాశం కలుగుతుంది. మధ్యతరగతి ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఉపశ మనం కలిగించడానికి పన్ను శ్లాబ్ లలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేయవచ్చు. వీటి ద్వారా వారి ఆదాయం పెరిగి, పొదుపు చేసుకునే అవకాశం కలుగుతుంది. ఆర్ అండ్ డీలో ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహించడానికి కొత్త పథకం ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. క్రిప్టో కరెన్సీ, నాన్ ఫంగబుల్ టోకెన్ల (ఎన్ఎఫ్‌టీ)పై పన్ను విధించే స్పష్టమైన మార్గదర్శకాలను బడ్జెట్‌లో చేర్చుతారు. మూలధనం ఆస్తులకు సంబంధించి హోల్డింగ్ వ్యవధిని 36నెలల నుంచి 24 నెలలకు తగ్గించే అవకాశం ఉంది. అలాగే ఐపీవో ఆఫర్స్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో అన్‌లిస్టెడ్ షేర్లహెల్డింగ్ వ్యవధిని రెండేళ్ల నుంచి ఏడాదికి తగ్గిస్తారు.

## టాప్‌గేర్‌లో ‘ఇవి’ కార్ల సేల్స్

**ముంబై, జనవరి 12:** ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) వెల్లడించిన వివరాల ప్రకారం, దేశంలో గతేడాది 40.7 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. వాటిలో ఎలక్ట్రిక్ కార్ల వాటా 2.4 శాతంగా ఉంది. వీటి వాటా 2023లో 2.1 శాతం మాత్రమే కావడం విశేషం. ఈ లెక్కల ప్రకారం గణనీయమైన పురోగతి లేనప్పటికీ ఆ మాత్రం పెరగడం విశేషమనే చెప్పవచ్చు. ఎందుకంటే గతేడాది ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో కొంత గందరగోళం ఏర్పడింది. పలు ఎలక్ట్రిక్ స్కూటర్లు కాలిపోయాయి. ఓ ప్రముఖ కంపెనీ వాహనాలతో కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కస్టమర్లు తమ బాధలను సోషల్ మీడియా వేదికగా అందరితో పంచుకున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలుచేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఆ సవాళ్లను ఈవీ మార్కెట్ అధిగమించిందనే చెప్పవచ్చు. ఒకటి, రెండు వాహనాల విషయంలో ఇబ్బందులు ఎదురైనా మిగిలిన వాహనాలు కస్టమర్ల ఆదరణ పొందాయి. తద్వారా ఈ విభాగంలో వాహనాల అమ్మకాలు బాగున్నాయి. టాటా మోటార్స్ 2024లో 61,496 యూనిట్లను ఈవీలను విక్రయించి మార్కెట్‌లో అగ్రగామిగా నిలిచింది. టాటా టియాగో హచ్, టిగోర్‌సెడాన్, పంచ్ మినీ ఎస్ యూవీ, నెక్సాన్, కర్వ్ ఎస్ యూవీలను కలిగి ఉన్న ఐసీఈ మోడళ్ల ఎలక్ట్రిక్ వెర్షన్లను విక్రయిస్తోంది. కొత్త ఏడాదిలో మరిన్ని మోడళ్లకు విడుదల చేయనుంది. జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటారు రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ కంపెనీ 2024లో దాదాపు 125 శాతం ప్రగతిని సాధించింది. 2023లో 9,526 యూనిట్లను విక్రయించగా, 2024లో వాటి సంఖ్య 21,484కు పెరిగింది. బ్యాటరీయాజ్ ఏ సర్వీస్, బ్యాటరీరెంటల్ మోడల్‌తో వచ్చిన విండర్స్ ఎస్ యూవీకి కస్టమర్ల ఆదరణ లభించింది.ప్రముఖ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుందాయ్ నుంచి 2025లో కొత్త మోడళ్లు విడుదల కానున్నట్టు సమాచారం. వాటి ద్వారా మార్కెట్‌లో తమస్థానాన్ని మెరుగుపర్చుకోవాలని ఆ కంపెనీలు భావిస్తున్నాయి. మారుతీ ఇవిటా, హ్యుందాయ్ నుంచి క్రెట్ ఎస్ యూవీ ఎలక్ట్రిక్‌కార్లు విడుదల కానున్నాయి.



## క్రెడిట్ స్కోరుపై అపోహలు వద్దు

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఆర్థిక అవసరాలు నిత్యం పెరుగుతున్నాయి. వాటిని తీర్చుకునేందుకు చాలామంది రుణాలు తీసుకుంటున్నారు. ఆర్థిక సంస్థల రుణాలపై విధించే వడ్డీరేట్లు కూడా భారీగా ఉన్నాయి. మంచి క్రెడిట్ తీసుకుంటే తక్కువ వడ్డీకి రుణాలు పొందే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంచి స్కోరును సాధించాలంటే పరీక్ష ఉన్నా అపోహలు వీడాలని సూచిస్తున్నారు. ఉద్యోగంలో చేరిన కొన్ని నెలలకు సాలరీ ఆధారంగా క్రెడిట్ కార్డు ఆఫర్ ఉందని ఫోన్లు వస్తుంటాయి. దాంతో చాలామంది క్రెడిట్‌కార్డును తీసుకుంటున్నారు. తొలి కార్డును సంపాదించడమే కొంత కష్టం. ఆ తర్వాత కార్డు బిల్లులు సకాలంలో, ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థల క్రెడిట్ స్కోరును ఆధారంగా చేసుకుని తమ క్రెడిట్ కార్డులు చెల్లిస్తేముందుకు వస్తాయి. అయితే క్రెడిట్ స్కోరును పెంచుకునే దశలో చాలా మందికి కొన్ని సందేహాలు న్నాయి. వాటిపై స్పష్టత ఉంటే స్కోరు దూసుకెళ్లేలా చేయవచ్చు.క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉండాలంటే రాబడి బావుండాలని అనుకుంటారు. కానీ, ఆదాయంతో సంబంధం ఉండదు. ఏటా రూ.6లక్షలు ఆదాయం ఉన్నవారికి మంచి క్రెడిట్ స్కోరు ఉండొచ్చు. ఏటా రూ.20లక్షల ఆదాయం ఉన్నవారి స్కోరు పిలవంగా ఉండొచ్చు. వారు గతంలో తీసుకున్న రుణాలు, వాటి చెల్లింపులు సరళి ఎలా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుంది.ఆదాయంతో సంబంధం లేకుండా సకాలంలో బిల్లులు చెల్లించడం, తక్కువ క్రెడిట్‌వినియోగం స్కోరు పెరిగేందుకు దోహదపడుతుంది. క్రెడిట్ కార్డు పరిమితి పూర్తిగా వాడలేదు కదా, స్కోరు పడిపోయిందనే సందేహం వ్యక్తం చేస్తారు. నిజానికి కార్డు మొత్తం పరిమితి మేరకు వినియోగిస్తే స్కోరుపై ప్రభావం పడుతుంది. ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు లిమిట్ రూ.1 లక్ష అనుకుందాం. అందులో మీరు దాదాపు 40 శాతం అంటే రూ.40,000 వినియోగిస్తే మేలు. పరిమితి ఉందని రూ.90,000 వరకు పరిమితి వినియోగిస్తే మొదటికే మోసం వస్తుంది. ఏకమొత్తంలో అధికంగా క్రెడిట్ కార్డు వాడితే స్కోరు తగ్గే ప్రమాదం ఉంది.




గతంలో వాడి, ప్రస్తుతం వాడకుండా ఉన్న కార్డులను క్లోజ్ చేస్తే స్కోరు పెరుగుతుందనే వాదనలున్నాయి. ఇందులో నిజం లేదు. గతంలో మీరు వాడిన కార్డులపై క్రెడిట్ హిస్టరీ జనరేట్ అవుతుంది. మీరు కార్డు క్లోజ్ చేస్తే ఆహిస్టరీ కూడా డెలిట్ అవుతుంది. సుదీర్ఘ క్రెడిట్‌హిస్టరీ ఉంటే స్కోరు పెరిగే అవకాశం ఉంటుంది. రుణాలు తీసుకునే ముందు అన్ని తరహాలో ప్రాధాన్య మివ్వాలి. సెక్యూర్డ్, అన్‌సక్యూర్డ్ రుణాల మధ్య బ్యాలెన్స్ పాటించాలి. హోమ్ లోన్స్, కారు లోన్స్‌కు సెక్యూర్డ్ లోన్స్‌గా పరిగణిస్తారు.

## పేరుకుపోతున్న నాన్-క్లెయిమ్ సొమ్ము..

### ఎల్ఐసిదే పెద్ద వాటా

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఐఆర్‌డీఏఐ 2023 -24 వార్షిక నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఈ మొత్తం రూ.22,237కోట్లుగా ఉంది. గ్లోబల్ డేటా విశ్లేషణ ప్రకా రం 2018-19 నుంచి 2022-23 వరకు ఎల్ఐసీ వాటా 90శాతానికి పైగా ఉంది. మార్చి 31, 2024 నాటికి, భారతీయ జీవిత బీమారంగం రూ.20,062 కోట్ల నాన్‌క్లెయిమ్ మొత్తా న్ని కలిగి ఉందని వెల్లడైంది. నాన్‌క్లెయిమ్ మొత్తం అంటే బీమా పాలసీ మెచ్యూర్ అయిన తర్వాత కూడా పాలసీదారు లేదా వారి కుటుంబం తీసుకోని మొత్తం అని అర్థం. ఐఆర్‌డీఏఐ బ్యాంక్ ఇన్సూరెన్స్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లవంటి ఇతర ఛానెల్‌ల కంటే ఏజెంట్ల ద్వారా విక్రయించే పాలసీలు ఎక్కువ క్లెయిమ్ చేయని మొత్తాన్ని కలిగి ఉన్నాయని 2024 విశ్లేషణలో పేర్కొన్నారు. గ్లోబల్ డేటా అనాలిసిస్ ప్రకారం 2018-19 నుంచి 2022-23 వరకు ఎల్ఐసీ మొత్తం నాన్‌క్లెయిమ్ మొత్తంలో 90శాతానికిపైగా ఉంది. ఎల్ఐసీ 64.02శాతం మార్కెట్ వాటాతో భారతీయ జీవిత బీమా రంగంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఐఆర్‌డీ ఏఐ ఫిబ్రవరి16, 2024న క్లెయిమ్ చేయని మొత్తాలపై మాస్టర్ సర్క్యులర్‌కు మార్పులు చేసింది. అన్‌క్లెయిమ్ చేయని మొత్తానికి సంబంధించిన నిర్వచనం, దానిపంపిణీకి సంబంధించిన విధానాలను స్పష్టం చేసింది.

## ఆధార్‌తో పోస్టాఫీస్ ట్రాన్సాక్షన్లు..

**ముంబై, జనవరి 12:** పోస్టల్ శాఖ తమ కస్టమర్లకు అదిరే శుభవార్త అందించింది. పేపర్‌లెస్ ట్రాన్సాక్షన్లు నిర్వహించేందుకు కొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక నో యువర్ కస్టమర్ (కెవైసి) ప్రాసెస్, పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లు తెరవడం, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా ట్రాన్సాక్షన్లు నిర్వహించేందుకు ఈకొత్త టెక్నాలజీ ఉపయోగపడుతుంది. ఈ కొత్త ఇకేవైసీ వ్యవస్థను జనవరి 6, 2025 నుంచే అమలులోకి తీసుకొచ్చామని, అయితే, దేశవ్యాప్తంగా విడతల వారీగా అందుబాటులోకి తెస్తామని పోస్టల్ శాఖ తెలిపింది. మొదటి దశలో ఇకేవైసీ అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ప్రధానంగా దృష్టి సారిస్తామని పోస్టల్ శాఖ తెలిపింది.ఇందులో కస్టమర్ల వివరాల నమోదు, వ్యక్తిగత పోస్టల్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్లు తెరవడం వంటి ఉంటాయని పేర్కొంది. అవన్నీ ఆధార్ ఆధారిత కేవైసీ ప్రాసెస్ ద్వారా పూర్తి చేయవచ్చని పేర్కొంది. ఇక రెండో దశలో ఇకేవైసీ పనితీరు ఆధారంగా ఆధార్ అథెంటికేషన్ ప్రాసెస్ ద్వారా వివిధ రకాల ట్రాన్సాక్షన్లు నిర్వహించేందుకు అవకాశం కల్పిస్తామని పేర్కొంది. ఇందులో సేవింగ్స్ అకౌంట్ తెరవడం,మూసివేయడం, రికరింగ్ డిపాజిట్లు, టైమ్ డిపాజిట్లు, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వంటి వివిధ పథకాల ట్రాన్సాక్షన్లు ఆధార్ అథెంకేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలు కల్పిస్తామని పేర్కొంది. జాయింట్, మైనర్, ఆథరైజ్డ్ టైప్ సేవింగ్స్ అకౌంట్లు తెరవడం లేదా క్లోజ్ చేయడం చేయవచ్చు. ఆయా అకౌంట్లలో ట్రాన్సాక్షన్లు నిర్వహించవచ్చు. అలాగే ఇ-బ్యాంకింగ్, ఎంబ్యాంకింగ్ వంటి సేవలు పొందడం, సేవింగ్స్ అకౌంట్లు మూసి వేయడం వంటివి పొందవచ్చు. కస్టమర్లు ఎవరైతే ఆధార్ ఇకేవైసీకు అంగీకరిస్తారో వారి ఆధార్ బయోమెట్రిక్ అథెంటికేషన్ యూఆర్ఎల్ క్రియేట్ చేయనున్నట్లు పోస్టల్ శాఖ తెలిపింది. ఈ పరిస్థితిలో యూనిక్ ఐడెంటిఫికేషన అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపోసిటరీ నుంచి కస్టమర్ల పేరు, డేట్ ఆఫ్ బర్త్, జెండర్, అడ్రస్, పిన్‌కోడ్ వంటివి సేకరించనున్నట్లు తెలిపింది. ఒక వేళ తండ్రి లేదా భర్త పేరు పొందలేక పోతే ఎడిట్ చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps